
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
17-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 46 పేజీలు: 10+4 వెల: 8.00

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు బెయిలు 5లో

తెలంగాణ సచివాలయానికి జాతీయ అవార్డు 6లో

# మోగిన నగారా




## సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన సిఇసి రాజీవ్ కుమార్

ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 దాకా ఏడు దశల్లో దేశవ్యాప్తంగా పోలింగ్

జూన్ 4న ఓట్ల లెక్కింపు

జూన్ 6 దాకా ఎన్నికల కోడ్ కొనసాగింపు

మొత్తం ఓటర్లు: 96.8 కోట్లు

పురుషులు: 49.7 కోట్లు

మహిళలు: 47.1 కోట్లు

పోలింగ్‌కు 55 లక్షల ఇవిఎంల వినియోగం

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సిఇసి రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలో లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూలు విడుదలచేసారు. 2024 సార్వత్రిక ఎన్నికలను ఏడు దశల్లో నిర్వహించనున్నారు. ఏప్రిల్ 19వ తేదీనుంచి జూన్ ఒకటవ తేదీవరకూ ఏడుదశల్లో పోలింగ్ జరుగుతుందని కేంద్రఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారత లోక్‌సభలోని 543 స్థానాలకుగాను నిరాఘాటంగా ఎన్నికలప్రక్రియజరుగుతుందని తెలిపారు. పోలింగ్ తర్వాత ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీ జరుగుతుంది. అప్పటినుంచే ఫలితాలు వెలువడతాయని సిఇసి తెలిపారు. అలాగే >>2

| దశలు | రాష్ట్రాలు | స్థానాలు | పోలింగ్ |
|---|---|---|---|
| 1 | 21 | 102 | 19 ఏప్రిల్ |
| 2 | 13 | 89 | 26 ఏప్రిల్ |
| 3 | 12 | 94 | 7 మే |
| 4 | 10 | 96 | 13 మే |
| 5 | 8 | 49 | 20 మే |
| 6 | 7 | 57 | 25 మే |
| 7 | 8 | 57 | 1 జూన్ |

## తెలంగాణలో మే 13న పోలింగ్

ఎపిలో అదేరోజు అసెంబ్లీ ఎన్నికలు

జూన్ 4న ఫలితాల ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 16:** సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కూడా కేంద్ర ఎన్నికలసంఘం శనివారంప్రకటించింది. మొత్తం ఏడుదశల్లో సార్వత్రిక న్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 19న తొలివిడతపోలింగ్ ఝురుగుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మే 13వ తేదీన ఒకే విడతలో ఎన్నికలు జరుగుతాయి. అదే తేదీఅసెంబ్లీ ఎన్నికలకు కూడా పోలింగ్ పూర్తవుతుంది. జూన్ 4వ తేదీ ఓట్లలెక్కింపుచేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నాలుగో విడతలో అంటే మే 13వ తేదీ ఏపిలోని 25, తెలంగాణలోని 17 ఎంపి స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా ఎన్నికలుజరుగుతాయి. >>2



నాగర్‌కర్నూల్‌లో శనివారం జరిగిన విజయసంకల్ప సభకు హాజరైన అశేష ప్రజానీకం

## అవినీతిపరులను ఎవరినీ వదలను



సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

కాంగ్రెస్, బిఆర్ఎస్ తోడుదొంగలు

140 కోట్ల జనాభా మోడీ కుటుంబమే

బిజెపిని గెలిపించి మరింత బలం ఇవ్వండి

తెలంగాణ 'గేట్ వే ఆఫ్ సౌత్'

నాగర్‌కర్నూలు విజయసంకల్ప సభలో ప్రధాని మోడీ

రాష్ట్రంలో దొంగలు పోయి గజ దొంగలు వచ్చారు: కిషన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త:** కాంగ్రెస్,బీఆర్ఎస్ కలిసి తెలంగాణ ప్రజల ఆశలను, అభివృద్ధి కలలను నాశనం చేశాయని, దుర్మార్గ కుటుంబ పాలనతో సామాజిక న్యాయం జరగలేదని అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు చేయడంలో రెండు ఒక్కటేనని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో శనివారం నిర్వహించిన విజయసంకల్ప సభకు మోడీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని, ఎన్నికల ఫలితాలను దేశ ప్రజలు ముందుగానే తేల్చారని, >>2

37 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

ఈనెల 14నే ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం 2లో

# 14 సీట్లు సాధిస్తాం



ఈ ఎన్నికలు మా పరిపాలనకు రెఫరెండం

100 రోజుల్లో చరిత్ర సృష్టించాం

2050 మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి16:** మార్పు కావాలి.... కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలు వద్దకు వెళ్లామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాజాపాలనకు ఈనెల 17వ తేదీ నాటికి వంద రోజులు అవుతుందని శనివారం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం 100 ఏళ్ల విధ్వంసం చేశారని సిఎం ఆరోపించారు. పరిపాలనను పదేళ్లలో బిఆర్ఎస్ అస్తవ్యస్థం చేసిందని మండిపడ్డారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులఊబీలో ముంచారని, గతపాలనవల్ల ఏర్పడ్డ చిక్కుముడులను విప్పుతూ ముందుకు వెళ్తున్నామన్నారు. ముందు ఇంకా బాధ్యతతో అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం మధ్యాహ్నం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆరు గ్యారంటీలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. గతంలో సిఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేదని, ప్రస్తుతం మేం ప్రజల్లోనే ఉన్నామని సిఎం పేర్కొన్నారు. ఇప్పటి వరకు 26 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారని వెల్లడించారు. మా 100 రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చిందన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి వైబ్రాంట్ తెలంగాణ-2050 మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని తెలిపారు. అధికారంలో చేపట్టిన 24 గంటల్లోనే >>2

కవిత అరెస్టు ఎన్నికల స్టంట్

ముఖ్యమంత్రి రేవంత్ 7లో



## ప్రవీణ్ కుమార్ 'ఏనుగు' దిగి 'కారు'లోకి!

బిఎస్‌పికి రాజీనామా

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీకి రాజీనామా చేశారు. ఇందుకు సంబంధించి తాను పార్టీ వీడుతున్నట్టు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వచ్చేలోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఎస్‌పీ, బీఆర్ఎస్ మధ్య పొత్తులు పూర్తిగా విఫలం కావడంతో ఆయన కీలకనిర్ణయం తీసుకున్నారు. బీఎస్‌పీ, బీఆర్ఎస్ పొత్తు భగ్నం చేయాలని బీజేపీ విశ్వ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు కూడా అందులో భాగమేనని తెలిపారు. బీజేపీ కుట్రలకు భయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేనని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. చివరి వరకు బహుజన వాదాన్ని తన గుండెల్లో పదిలంగా దాచుకుంటానని >>2

# కవితకు 7 రోజుల ఇడి కస్టడీ

సౌత్ గ్రూప్‌లో కవిత కీలకం

ఆమె బినామీ రామచంద్రపిళ్లై

కవిత భర్త అనిల్ కుమార్, పిఆర్ఓ రాజేష్ సహా ముగ్గురికి ఇడి తాఖీదులు

సోమవారం విచారణకు రావాలని ఆదేశం



శనివారం ఢిల్లీలో కవితను కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు వారం రోజుల పాటు ఈడీ కస్డడీ విధిస్తూ ఢిల్లీలోని రౌస్ అ వెన్యూ కోర్టు శనివారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. లిక్కర్ కేసులో కవిత సౌత్ గ్రూప్ తరపున కీలకంగా వ్యవహరించారని, ఆప్ నేతలకు 30 కోట్ల రూపాయ లను తరలించారని, ఈ క్రమంలో అరుణ్ రామచంద్ర పిళ్లై కవిత తరపున బినామీగా వ్యవహరించారని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. కోర్టు ఆదేశాల అనంతరం కవితను నేరుగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి తరలించారు. అంతకు ముందు రౌస్ అవెన్యూ కోర్టులో ఉదయం నుంచి కవిత తరపు న్యాయవాదులు, ఈడీ తరపు నా ్యయవాదుల మధ్య సుధీర్ఘంగా వాదనలు సాగాయి. మరోవైపు లిక్కర్ స్కాంకు సంబంధించి కవిత భర్త అనిల్‌కుమార్, పిఆర్ఓ రాజేష్‌తో పాటు మరో ముగ్గురు అసిస్టం ట్లకు ఈడీ అధికారులు తాజాగా తాఖీదులు జారీ >>2



# ఎవరినీ వదలను

>> 400సీట్లతో కేంద్రంలో మళ్లీ మోదీ సర్కారు వస్తుందని చెబుతున్నారని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు బీజేపీ కోరుకుంటున్నారన్నారు. ఎక్కువ మంది బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ఆటలు సాగనివ్వనన్నారు. కాంగ్రెస్ తెలంగాణను మోసం చేసిందని, గరీబీ హఠావో నినాదం ఇచ్చి ఎస్సీ, ఎస్టీ,ఓబీసీలను ఓటు బ్యాంకుగా చూశారుతప్పా వారి అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదన్నారు.

**మోదీ గ్యారంటీ..**

తెలంగాణను దక్షిణ భారత ముఖద్వారం అంటారని తెలంగాణలోనూ బీజేపీ గాలి వీస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు బీఆర్ఎస్‌పై ప్రజల్లో కోపాన్ని చూశానని, ఇప్పుడు బీజేపీవైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. మోదీ గ్యారంటీ అంటే పక్కా చేసి చూపిస్తాడని, మోసం చేయడం రాదన్నారు. పేదల ఖాతాలు తెరవడం, కనీస అవసరాలైన ఇండ్లు,నీళ్లు, కరెంట్ వ్యాక్సిన్ లాంటి ఎన్నో పథకాలు అందించామని, 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చామన్నారు. రామ మందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని వేగంగా ముందుకు నడిపించడమే మోదీ గ్యారంటీ అన్నారు. మోదీ ఓటు తీసుకుంటే సీటు కోసమే, డబ్బుల కోసమో, బ్యాంక్ బ్యాలెన్స్ కోసమో కాదని 140కోట్ల జనాభా తన కుటుంబమే అన్నారు.

23ఏండ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఏ రోజు తన వ్యక్తిగత పని చేయలేదని, రాత్రి పగలు దేశ ప్రజల సేవకే పని చేశామన్నారు. తెలంగాణలో కోటిన్నర ఉచిత బ్యాంక్ ఖాతాలు తెరిచామని, 20ల్లమందికి ఆరోగ్య బీమా కల్పించామని, 67లక్షల మందికి ముద్ర రుణాలు ఇప్పించామని, 89లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేశామని గుర్తుచేశారు. మాదిగల వర్గీకరణకు చర్యలు చేపట్టామని మోదీ స్పష్టం చేశారు.

ఈసారి తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో డబుల్ డిజిట్ ఇస్తారని తనకు నమ్మకం ఉందన్నారు. మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండ, అభ్యర్థులు కిషన్‌రెడ్డి, డీకే అరుణ, పోతుగంటి భరత్, సైదిరెడ్డిని గెలిపించి తనకు మరింత బలాన్ని చేకూర్చాలని కోరారు.

**గ్యారంటీల పేరుతో గారడీ: కిషన్‌రెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో గారడీ చేస్తున్నదని రైతు బంధు, రుణమాఫీ, మహిళలకు రూ.2500 ఎక్కడికి పోయాయో ప్రజలు ప్రశ్నిస్తున్నారని ప్రజలకు సమాధానం చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో బీరు బ్రాండ్ వ్యాపారం చేస్తూ కేంద్రాన్ని విమర్శించడానికి సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో దొంగలు పోయి గజదొంగలు వచ్చారని, కాంగ్రెస్ అక్రమాలు సాగిస్తుంటూ 15పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తెలంగాణలో మోదీ సర్కార్ మరుగుదొడ్లు, ఎరువుల సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి, పేదలకు బియ్యం, జాతీయ రహదారులు, ఇండ్ల నిర్మాణం లాంటి ఎన్నో పథకాలు మోదీ హయాంలో నడుస్తున్నాయన్నారు. 400సీట్లతో మోదీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ పార్లమెంటరీ అభ్యర్థి డీకే అరుణ, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్, నల్గొండ అభ్యర్థి సైదిరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీ రాములు, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, బీజేపీ నాయకులు పద్మజారెడ్డి, ఆచారి, బంగారు శృతి, జక్కారఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్ 'ఏనుగు' దిగి 'కారు'లోకి!

>> స్వేరోలకు ఆయన హామీ ఇచ్చారు. తనకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన స్వేరోలకు ఎక్స్ వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఎస్పీకి రాజీనామా చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒకటి, రెండు రోజుల్లో బీఆర్ఎస్‌లో చేరనున్నట్టు తెలుస్తోంది.

# 37 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

### ఈనెల 14నే ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి16:** పార్టీలో చురుగ్గా పని చేసి సేవలందించిన వారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవులకు నామినేట్ చేశారు. అందిన సమాచారం ప్రకారం 37 మంది కాంగ్రెస్ నేతలకు నామినేటెడ్ పదవులు ఇచ్చారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. పటేల్ రమేశ్‌రెడ్డి(చైర్మన్, టీజీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్), నేరెళ్ల శారద(చైర్‌పర్సన్, టిజి వుమెన్ కమిషన్),ఎం.విజయబాబు(చైర్మన్, టిజి కోఆపరేటీవ్ హౌజింగ్ ఫెడరేషన్),నూతి శ్రీకాంత్‌గౌడ్(చైర్మన్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్),ఎస్. అన్వేష్‌రెడ్డి(చైర్మన్, టీజీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), రాయల నాగేశ్వరరావు(చైర్మన్, టీజి వేర్‌హౌసింగ్ కార్పొరేషన్), బండ్రు శోభారాణి(చైర్‌పర్సన్, వుమెన్స్ కోఆపరేటీవ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్), ఎన్.ప్రీతమ్(చైర్మన్, ఎస్సీ కార్పొరేషన్), కె.శివసేనారెడ్డి(చైర్మన్, టిజి స్పోర్ట్స్ అథారిటీ),ఈరవత్రి అనిల్(చైర్మన్, టిజి మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), జగదీశ్వర్‌రావు(కొల్లాపూర్)(చైర్మన్,స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), మెట్టు సాయికుమార్(చైర్మన్, ఫిషరీస్ కోఆపరేటీవ్ సొసైటీస్ ఫెడరేషన్),కొతకు నాగు(చైర్మన్ ఎస్టీ కోఆపరేటీవ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్),జనక్ ప్రసాద్(ఐఎన్‌టియుసి)(చైర్మన్,మినిమమ్ వేజెస్ అడ్వయిజరీ బోర్డు), ఆర్.గుర్నాథ్‌రెడ్డి(కొడంగల్)(చైర్మన్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్),జ్ఞానేశ్వర్ ముదిరాజ్(చైర్మన్,డైరీ డెవలప్‌మెంట్ కోఆపరేటీవ్ ఫెడరేషన్), చల్లా నరసింహారెడ్డి(చైర్మన్, అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్), బెల్లయ్య నాయక్(చైర్మన్ గిరిజన కోఆపరేటీవ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), ఎ. ప్రకాష్‌రెడ్డి(భూపాలపల్లి) (చైర్మన్, స్టేట్ ట్రేడ్ కార్పొరేషన్), కె.నరేం దర్‌రెడ్డి(చైర్మన్, శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ),అలేఖ్య పుంజాల(చైర్‌పర్సన్, సంగీత్ నాటక అకాడమీ),ఎన్.గిరిధర్‌రెడ్డి (చైర్మన్,ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్),మన్నె సతీశ్‌కుమార్(చైర్మన్, టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్),జె.జైపాల్(చైర్మన్,మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్),ఇ.వెంకట్రామిరెడ్డి(చైర్మన్, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్),ఎం.ఎ. ఫహీమ్ (చైర్మన్ తెలంగాణ ఫుడ్స్),జంగా రాఘవరెడ్డి(చైర్మన్,కోఆపరేటీవ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్), ఎండీ రియాజ్(చైర్మన్ గ్రంధాలయ పరిషత్),ఎం. వీరయ్య (చైర్మన్ వికలాంగుల కార్పొరేషన్), నాయుడు సత్యనారా యణ(చైర్మన్ హాండీక్రాఫ్ట్స్ కార్పొరేషన్),ఎంఎ జబ్బార్(వైస్ చైర్మన్‌మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్),కాల్వ సుజాత (చైర్‌పర్సన్,వైశ్య కార్పొరేషన్) పోడెం వీరయ్య (చైర్మన్, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్),కాసుల బాలరాజు(బాన్సువాడ)(చైర్మన్ టీజి అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్), ఎం.మోహన్‌రెడ్డి(చైర్మన్ టీజి కోఆపరేటీవ్ యునియన్ లిమిటెడ్),నిర్మల జగ్గారెడ్డి(చైర్‌పర్సన్, ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొనేషన్) మల్‌రెడ్డి రామిరెడ్డి(చైర్మన్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్) తదితరులు ఉన్నారని సమాచారం. ఇప్పటికే చాలా మంది ఆశావాహులు నామినేటెడ్ పదవులకు దరఖాస్తు చేసుకున్నారు. నామినేటెడ్ పదవుల జాబితాలో ఇంకా ఎవరెవరున్నారనే ఉత్కంఠ కొనసాగుతోంది.




ఢిల్లీలో శనివారం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన సిఇసి రాజీవ్ కుమార్, ఇతర అధికారులు

# మోగిన నగారా

>> లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలకు ఏకకాలంలో ఎన్నికలు జరుగుతాయి. సిక్కిం, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతాయి. 2018 నుంచి రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్‌ను ఈజాబితాలో చేర్చలేదు. అలాగే ఏడు రాష్ట్రాల్లో 26 అసెంబ్లీ స్థానాలకు కూడా ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. బీహార్, గుజరాత్; హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడుల్లో ఈ ఎన్నికలు ఉంటాయి.

దేశంలో తొలిసారి ఓటు వేస్తున్న యువత 1.85 కోట్లమంది ఉన్నారని, 12 రాష్ట్రాల్లో పురుషులకంటే మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉందన్నారు. మొత్తం ఓటర్లు 96.8 కోట్లుకాగా పురుషులు 49.7 కోట్లు మహిళలు 47.1 కోట్లమంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 48వేలమందికాగా 85 ఏళ్లకుపైబడినవారు 82 లక్షలు, 20-29 ఏళ్లమధ్యవయసున్న ఓటర్లు 19.74 కోట్లు, 18-19 ఏళ్లమధ్య వయసున్న ఓటర్లు 1.8 కోట్లమంది ఉన్నారు. అలాగే ఎన్నికలకోసం 55 లక్షల ఈవీఎంలను వినియోగిస్తున్నామని, 10.5 లక్షలపోలింగ్‌కేంద్రాలు ఏర్పాటయ్యాయని, 1.5 కోట్లమంది పోలింగ్ అధికారులు భద్రతా సిబ్బందిని నియమించినట్లు సిఇసి రాజీవ్‌కుమార్ తెలిపారు.

అరుణాచల్‌ప్రదేశ్, గోవా, సిక్కిం మినహా అన్ని రాష్ట్రాలు ఢిల్లీ, జమ్ముకాష్మీర్ కేంద్రపాలితప్రాంతాల్లో పార్లమెంటరీ అభ్యర్థులు గరిష్టంగా 95 లక్షలు ఖర్చుచేసుకోవచ్చని ఈసీ వెల్లడించింది. ఈ మూడు రాష్ట్రాలుమినహా మిగిలిన కేంద్ర పాలిత ప్రాంతాల అభ్యర్థులకుమాత్రం 75 లక్షలపరిమితి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థులు గరిష్టంగా 40 లక్షలు, అరుణాచల్‌ప్రదేశ్; సిక్కిం రాష్ట్రాల అభ్యర్థులు రూ.28 లక్షలు ఖర్చుచేసుకోవచ్చు.

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలే....** ఎన్నికల షెడ్యూలు విడుదలయినందున నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. ఎలాంటి విద్వేష ప్రసంగాలు ఉండకూడదని, కుఏలం మతం ఆధారంగా ఓట్లు కోరకూడదని,వ్యక్తిగత విమర్శలుఉండకూడదని, ధృవీకరణలేని తప్పుదోవపట్టించేప్రకటనలు ఇవ్వకూడదని, ప్రత్యర్థులను అవమానపరిచేలా సోషల్‌మీడియా పోస్టులు ఉండకూడదని, ప్రచారంలో రాజకీయ పార్టీలు దివ్యాంగులతో మర్యాదగా ఉండాలని, ప్రచారంలో పిల్లల్ని వినియోగించకూడదన్నారు.

# 14 సీట్లు సాధిస్తాం

>> తొలి హామీ అమలు చేశామని సిఎం గుర్తు చేశారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించామని స్పష్టం చేశారు. మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్రను సృష్టించామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం టిఎస్‌పిఎస్సీని అవినీతికి అడ్డగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టిఎస్‌పిఎస్సీని ప్రక్షాళన చేపట్టామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38లక్షల జీరో విద్యుత్ బిల్లులు అందజేశామని సిఎం చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేశామని పేర్కొన్నారు. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి... ఆదాయాన్ని స్థిరీకరించామని అన్నారు. సచివాలయం వద్ద గత ప్రభుత్వ నిషేధాజ్ఞలు విధించిందన్న సిఎం ప్రస్తుతం సచివాలయం వద్ద ఆంక్షలు తొలిగించామన్నారు. సచివాలయంలోకి వచ్చే స్వేచ్ఛను అందరికీ కల్పించామని సిఎం స్పష్టం చేశారు. వంద రోజుల్లో ప్రతి నిమిషం ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేసామని పేర్కొన్నారు. ప్రతి నెలా 1వ తేదీన ఉద్యోగులకు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రగతి భవన్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ప్రజా భవన్‌గా మార్చామని, సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. మేం పాలకులం కాదు, ప్రజా సేవకులం అని ప్రజలకు తెల్చి చెప్పామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. కేంద్రంతో పక్క రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం లేదన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించుకున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికి మా మంత్రులు,ఎమ్మెల్యేలు కష్టపడి పనిచేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు మా పరిపాలనకు రెఫరెండం అని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 సీట్లు సాధిస్తుందని సర్వేలు చెబుతున్నా, 14 సీట్లు సాధిస్తామన్న విశ్వాసం తమకు ఉందని, 19వ తేదీన మిగిలిన లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ఖరారు అవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్తానని తెలిపారు. కారు షెడ్డుకు పోయిందని డ్రైవర్‌కు కాలు విరగిందని ఆయన బిఆర్ఎస్ ఓటమి తీరుపై వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్‌లో చేరుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఎస్పీ సమాజానికి సమాధానం చెప్పుకోవాలన్నారు. 100 రోజుల సంబరాలు ప్రజలు చేసుకుంటారన్నారు. ఎంఐఎం... బిఆర్ఎస్,బిజెపితో కలిస్తే ఆ పార్టీని తిడతామని, ఎంఐఎం విధానం మా పట్ల మారిందా... లేదా అనేది ఆ పార్టీ చెప్పాలన్నారు. బిఆర్ఎస్‌లో హరీశ్ గందరగోళంలో ఉన్నారని, కవిత ఇంటికి వెళ్లిన హరీశ్ కెటిఆర్ వెనుకలా నిలబడ్డారన్నారు. ఇప్పుడు ఇది.... రేపు ఏంటీ అని అన్నారు.

## తెలంగాణలో మే 13న పోలింగ్

>> ఆంధ్రప్రదేశ్‌లో నోటిఫికేషన్ వచ్చేనెల 18వ తేదీ విడుదలవుతుంది. నామినేషన్లు అదేరోజునుంచి స్వీకరిస్తారు. దాఖలుకు 25వ తేదీ చివరి తేదీగా ప్రకటించిన ఎన్నికల సంఘం 26 ఏప్రిల్ తేదీవరకూ పరిశీలనచేస్తుంది. ఇక నామినేషన్ల ఉపసంహారణకు ఏప్రిల్ 29వ తేదీగా నిర్ణయించారు. పోలింగ్ మే 13వ తేదీ జరుగుతుంటే ఓట్లలెక్కింపు జూన్ నాల్గవ తేదీ జరుగుతుంది. అదేరోజు ఫలితాలుకూడా వెల్లడి అవుతాయి. అలాగే తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలు కూడా మే 13వ తేదీనే పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 18వ తేదీనుంచి నామినేషన్లు స్వీకరించి 25వ తేదీవరకూ మాత్రమే గడువు ఇచ్చారు. పరిశీలన ఏప్రిల్ 26వ తేదీ కాగా నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 29వ తేదీ వరకూ గడువు ఉంటుంది. పోలింగ్ ఎపిలో వలే మే 13వ తేదీనే జరిగి లెక్కింపు జూన్4వ తేదీ జరుగుతుంది. అదేరోజు ఫలితాలనుప్రకటిస్తారు.



థానేలో శనివారం జరిగిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్

## కవితకు 7 రోజుల ఇడి కస్టడీ

>> చేసింది. సోమవారం నాడు ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో శుక్రవారం నాడు అరెస్టయిన కవితను ఈడీ అధి కారులు శనివారం ఉదయం భారీ భద్రత మధ్య ఈడీ కోర్టుకు తరలించారు. అనంతరం కవిత తరపు న్యాయవాదులు, ఈడీ తరపు న్యాయవాదుల మధ్య నాలుగు గంట ల పాటు వాదనలు జరిగాయి. కవిత తరపున వాదించిన న్యాయవాదులు సుప్రీం కోర్టులో విచారణ పెండింగ్‌లో వున్న తరుణంలో కవితను అరెస్టు చేయడం అన్యాయ మని, నళిని చిదంబరం కేసులో వున్న తీర్పును కవితకు కూడా వర్తింప చేయాలని వారు కోరారు. అయితే దీనిపై ఈడీ తరపు న్యాయవాదులు విబేధిస్తూ ఈ నిబంధన లు కవితకు వర్తించవని, సిఆర్‌పిసి నియమాలు అమలుకాబోవని వారు వాదించారు. లిక్కర్ స్కాం కేసులో సౌత్ గ్రూప్ తరపున కవిత కీలకంగా వ్యవహరించారని, ఇ ందుకు సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద వున్నాయని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. సౌత్ గ్రూప్‌లో కవిత తరపున బినామీగా అరుణ్ రామచంద్ర పి ళ్లై వ్యవహరించినా, అన్ని పనులు కవితనే చక్కబెట్టేవారని వారు వాదించారు. సౌత్ గ్రూప్ తరపున ఢిల్లీలో అధికారంలో వున్న ఆప్ పార్టీకి 30 కోట్ల రూపాయల ము డుపులు అందాయని, ఈ నిధులు కవిత తరపున ఆమె ముఖ్య అనుచరుడుగా వున్న అభిషేక్ బోయినపల్లి హవాలా మార్గంలో ఢిల్లీకి తీసుకు వెళ్లాడని ఈడీ తరపు న్యా యవాదులు తెలిపారు. ఎపిలోని వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆయన తనయుడు రాఘవ రెడ్డి వీటిని సమకూర్చారని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టు కు వివరించారు. ఇందుకు సంబంధించి ఇండో స్పిరిట్ పేరిట ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేశారని, ఈ కంపెనీ పనిచేసినట్లు దాఖలాలు లేవని ఈడీ తరపు న్యా యవాదులు వివరించారు. రామచంద్ర పిళ్లైని ముందు వుంచి కవిత ఈ వ్యవహారాన్ని నడిపించారని వారు కోర్టుకు తెలిపారు. ఆప్ నేతలకు సౌత్ గ్రూప్ తరపున మొ త్తం వంద కోట్ల రూపాయలకు పైగా నిధులు అందాయని వారు వెల్లడించారు. దీనికి సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద వున్నాయని, ఈ కేసులో ఇప్పటికే పలు వురు నిందితులు అప్రూవర్లుగా మారి అన్ని విషయాలను వెల్లడించారని, దీని తరువాత కవిత పాత్ర గురించి ఆరా తీస్తే అప్పటికే ఆమె సెల్‌ఫోన్లతో పాటు కీలక సాక్ష్యాలను ధ్వంసం చేశారని, అయినప్పటికీ పలుమార్లు విచారించామని, విచారణలో కవిత ఎక్కడా సరైన సమాధానాలు చెప్పలేదని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తె లిపారు. మరింత సమాచారం కోసం విచారణకు పిలిస్తే కోర్టును ఆశ్రయించి తప్పించుకు తిరగసాగారని, ఈ క్రమంలోనే ఈడీ అధికారులు వారెంట్‌తో అరెస్టు చేశారని, ఇంట్లో సోదాలు చేశారని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. సోదాల సందర్భంగా సెల్‌ఫోన్లతో పాటు కీలక పత్రాలు జప్తు చేయడం జరిగిందని ఈడీ తర పు న్యాయవాదులు తెలిపారు. కవితకు ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ ఇవ్వరాదని, ఈ కేసులో మరింత సమాచారం కోసం ఆమెను కనీసం పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టును కోరారు. కవితను కస్టడీలోకి తీసుకుని విచారిస్తే ఢిల్లీ లిక్కర్ స్కాంలో పూర్తి విషయాలు వెలుగుచూసే వీలుందని వారు వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత కవితను వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇస్తూ రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ సాయంత్రం ఐదు గంటల సమయంలో ఆదేశాలు జారీచేశారు. ఈ నెల 23వ తేదీన మధ్యాహ్నం కవితను మళ్లీ కోర్టులో హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. కాగా కస్టడీ వి చారణ సమయంలో ప్రతీరోజు కవిత తన న్యాయవాదులతో పాటు కుటుంబ సభ్యులను కలిసేందుకు కోర్టు అవకాశం ఇచ్చింది. దీంతో పాటు ఇంటి నుంచి భోజనం తె ప్పించుకునేందుకు కూడా అనుమతిచ్చింది. ఆరోగ్యసమస్యల రీత్యాకవితకువైద్యం అందించాలని కోర్టు ఆదేశించింది. కాగా దీని తరువాత కవితను ఈడీ అధికారులు భద్రత మధ్య కోర్టు నుంచి నేరుగా ఈడీ కార్యాలయానికి తరలించారు.

**నాపై తప్పుడు కేసు పెట్టారు...ఈడీ కోర్టులో నినదించిన కవిత**

ఇదిలావుండగా శనివారం ఉదయం ఈడీ అధికారులు ఈడీ కార్యాలయం నుంచి రౌస్ అవెన్యూ కోర్టుకు తరలించిన సమయంలో కోర్టులో కవిత ఈడీ అధికారులను ఉద్దేశించి తనపై తప్పుడు కేసులు పెట్టారని, అక్రమంగా అరెస్టు చేశారని నినదించారు. దీనిని తాను కోర్టులోనే ఎదుర్కొంటానని అన్నారు. ఆ సమయంలో కోర్టు హాల్ లో కవిత సోదరుడు కెటిఆర్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నేతలు వున్నారు.

**కవిత భర్త అనిల్‌కుమార్, పిఆర్‌ఓ రాజేష్ సహా ముగ్గురికి ఈడీ తాఖీదులు**

మరోవైపు ఇదే కేసులో కవిత భర్త అనిల్‌కుమార్, పిఆర్‌ఓ రాజేష్‌తో పాటు మరో ముగ్గురు అసిస్టెంట్లకు ఈడీ అధికారులు శనివారం సాయంత్రం నోటీసులు జారీ చే శారు. సోమవారం నాడు ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించారు. లిక్కర్ స్కాంలో వీరిని విచారించేందుకు నిర్ణయించిన ఈడీ అ ధికారులు ఇందులో భాగంగా నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది.

### వారం - వర్జ్యం

తేది: 17-03-2024,ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
అష్టమి రా 9:53 , మృగశిర సా 4:46
వ,రా 01:40 -3:21,
దు:సా 04:16 - 05:34,
శుభసమయం- లేదు,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

### వార్తాఫలం

**మేషం:** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**వృషభ:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**మిథునం:** విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు. రుణాలు చేస్తారు .

**కర్కాటకం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు.ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు.

**సింహం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య:** దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం సంతోషం కలిగిస్తుంది.

**తుల :** ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు.ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుండును.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.విద్యార్థులకు నూతన అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** నూతన వ్యాపారాలు చేపడతారు.సన్నిహితుల సహాయం అందుతుంది.

**మకరం :** పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కుంభం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.పోటీ పరీక్షల్లో పాల్గొంటారు.

**మీనం :** కొత్త ప్రయత్నాలు కలిసివస్తాయి.బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కెం, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:16/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 532407
2nd Prize Rs.7000/- 30016
3rd Prize Rs.3500/-
21865 22362 51338 56288 56700
60407 60996 82333 84713 87189
4th Prize Rs.200/-
3159 5082 5333 5664 5783 6868 7205
9501 9849 9947
5th Prize Rs.100/-
0686 0785 0808 2386 3317 4651 4949
6179 9110 9276
6th Prize Rs.50/-
0014 1529 2507 3911 5588 6907 8520
0029 1544 2554 4002 5596 6936 8693
0043 1625 2756 4011 5706 7122 8844
0259 1687 3007 4109 5966 7296 8864
0405 1720 3013 4496 6034 7324 8868
0423 1852 3132 4553 6075 7607 9068
0634 1881 3241 4556 6076 7713 9217
0687 1889 3360 4576 6157 7772 9278
0741 1924 3447 4942 6210 7782 9313
0777 2094 3562 5125 6376 7928 9901
1031 2123 3616 5142 6433 7961
1286 2147 3680 5161 6599 8022
1355 2195 3723 5254 6668 8151
1429 2312 3756 5351 6694 8324
1505 2335 3871 5566 6846 8446

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 627291
2nd Prize Rs.7000/- 61438
3rd Prize Rs.3500/-
00725 05794 29587 32226 33892
37827 41791 42748 62555 83419
4th Prize Rs.200/-
1163 1845 2349 4240 4776 5545 6357
7526 7782 8676
5th Prize Rs.100/-
0382 2789 3409 4079 4583 8297 8303
8936 9058 9658
6th Prize Rs.50/-
0046 1388 2710 4395 5944 7369 8645
0116 1492 2722 4462 5959 7497 8664
0132 1566 2775 4489 5994 7613 8930
0339 1588 2786 4557 6023 7641 9407
0352 1615 2844 4664 6094 7666 9495
0459 1654 2921 4784 6315 7760 9559
0484 1710 2980 4815 6429 7786 9815
0558 1724 3102 4829 6580 7930 9869
0583 1780 3190 4835 6608 8101 9938
0695 1801 3791 4879 6676 8121 9959
0738 1816 3936 5249 6760 8134
0949 2006 4157 5351 6906 8240
1016 2370 4170 5514 6986 8249
1044 2629 4259 5811 7113 8389
1325 2653 4353 5926 7264 8430

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:16/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 292316
2nd Prize Rs.7000/- 03597
3rd Prize Rs.3500/-
06252 45380 54301 67337 70996
71579 79282 83011 89719 90177
4th Prize Rs.200/-
0728 0729 0746 0940 1107 4414 4468
4622 5011 5025
5th Prize Rs.100/-
0161 1451 2119 2150 3310 3685 4644
4758 5472 9380
6th Prize Rs.50/-
0031 2022 3746 5391 6757 7828 9016
0080 2271 3767 5448 6789 7862 9038
0406 2368 3943 5460 6842 7890 9108
0436 2395 3989 5548 6913 8014 9152
0888 2429 4016 5551 6928 8220 9196
0995 2462 4127 5592 6933 8231 9288
1199 2512 4153 5628 7009 8255 9614
1389 2514 4181 5762 7177 8273 9734
1432 2682 4318 6162 7345 8341 9745
1452 2756 4637 6180 7354 8355 9921
1501 2903 4730 6407 7370 8439
1510 3107 4884 6446 7495 8485
1597 3266 4933 6527 7537 8535
1741 3334 4975 6565 7608 8690
1900 3694 5044 6673 7630 8778

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 754628
2nd Prize Rs.7000/- 69492
3rd Prize Rs.3500/-
26030 31829 31994 36383 48628
53875 57017 86418 91019 97358
4th Prize Rs.200/-
1866 2292 2903 3906 4609 4971 6112
8348 8514 8789
5th Prize Rs.100/-
0137 0637 1665 1674 2852 2986 3507
4682 7940 8752
6th Prize Rs.50/-
0031 1704 2927 4378 5831 7775 9130
0191 1759 2981 4640 5847 7936 9243
0294 1760 3028 4681 5943 8007 9394
0384 2008 3114 4722 6025 8066 9503
0601 2021 3336 5002 6069 8220 9616
0794 2227 3393 5101 6127 8226 9696
0816 2322 3500 5160 6160 8323 9761
0849 2345 3667 5196 6247 8404 9962
0876 2458 3804 5225 6468 8518 9964
1366 2474 3826 5228 6577 8717 9993
1399 2560 3921 5288 6843 8773
1527 2623 3950 5487 6939 8785
1577 2624 4026 5552 7073 8977
1637 2628 4074 5679 7512 9045
1694 2835 4138 5782 7547 9070

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:16/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 815293
2nd Prize Rs.7000/- 85365
3rd Prize Rs.3500/-
00964 27944 43089 48965 49080
50942 53343 63322 75549 83270
4th Prize Rs.200/-
0755 0768 1490 1721 2913 3778 5515
5707 7825 8172
5th Prize Rs.100/-
0028 0545 0622 2838 3302 4008 5413
7016 8525 9960
6th Prize Rs.50/-
0005 1890 3158 4367 5823 7624 8962
0134 1961 3213 4583 5838 7720 9015
0384 2059 3227 4625 5840 7729 9075
0467 2128 3325 4634 5906 7876 9264
0477 2529 3480 4758 6164 8107 9313
0598 2558 3520 4919 6269 8215 9469
0623 2638 3703 4953 6321 8293 9641
0884 2726 3729 4954 6327 8356 9759
0925 2750 3804 4976 6360 8439 9828
0983 2780 3806 5280 6475 8503 9883
1036 2872 3812 5469 6699 8526
1037 2908 3834 5505 6746 8662
1243 2912 3875 5642 7244 8687
1266 2977 4073 5648 7446 8797
1753 3109 4195 5811 7620 8806

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 929449
2nd Prize Rs.7000/- 99215
3rd Prize Rs.3500/-
12031 24772 54080 54942 58266
68518 68723 76378 90135 92563
4th Prize Rs.200/-
0141 2826 3071 5026 6432 6964 7179
7649 7651 8485
5th Prize Rs.100/-
0362 1186 1409 2433 3520 3691 3975
6887 7864 8548
6th Prize Rs.50/-
0182 1602 3752 5091 6212 7715 9240
0201 1638 3773 5094 6223 7865 9313
0213 1651 3984 5096 6242 7879 9425
0393 1941 4027 5148 6402 8449 9455
0395 1996 4047 5177 6551 8545 9482
0501 2161 4241 5287 6653 8715 9688
0757 2635 4268 5296 6673 8775 9734
0891 2654 4389 5322 6925 8933 9840
0900 2677 4504 5566 6935 9006 9917
1001 2891 4779 5599 6984 9010 9941
1114 3407 4884 5655 7284 9045
1359 3517 4887 5689 7352 9067
1478 3528 4898 5764 7576 9117
1506 3549 4981 5874 7627 9137
1540 3623 5082 5954 7654 9216

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:16/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 168100
2nd Prize Rs.7000/- 46521
3rd Prize Rs.3500/-
00001 10895 30133 30672 47525
51510 71746 74902 78097 98172
4th Prize Rs.200/-
0533 1197 1907 2681 4286 4543 4980
6265 7690 9587
5th Prize Rs.100/-
1858 4905 5125 5247 5724 5901 7314
8356 8851 9697
6th Prize Rs.50/-
0308 1861 3295 4815 6292 8169 9345
0340 1957 3302 4822 6297 8324 9429
0504 2002 3413 4882 6545 8340 9515
0549 2376 3489 4936 6970 8406 9524
0569 2505 3530 4950 7210 8428 9596
0621 2568 3703 5018 7359 8563 9620
0763 2714 4100 5168 7384 8586 9682
0991 2741 4110 5250 7661 8598 9692
1016 2858 4222 5283 7663 8641 9849
1165 2957 4290 5301 7774 8666 9865
1194 2992 4315 5550 7870 8938
1272 3100 4353 5848 7905 8961
1325 3157 4358 5875 8068 9040
1353 3169 4374 5915 8087 9085
1586 3196 4407 6005 8159 9329

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 386712
2nd Prize Rs.7000/- 43000
3rd Prize Rs.3500/-
12376 21305 30377 40005 41414
45524 53781 56477 77515 90105
4th Prize Rs.200/-
2290 2324 4208 4720 4741 5326 6737
7003 7560 8551
5th Prize Rs.100/-
0904 1403 1494 2641 2951 4898 5268
5417 7653 9535
6th Prize Rs.50/-
0078 1681 2881 4868 5773 7682 9125
0148 1692 2929 4989 5780 7757 9219
0176 1720 3044 5020 5863 7858 9606
0375 1804 3359 5055 6054 7866 9742
0562 1940 3569 5072 6158 8131 9755
0717 2089 3681 5088 6161 8167 9827
0826 2217 3772 5096 6362 8237 9874
0924 2312 4080 5122 6460 8278 9927
0948 2408 4423 5207 6574 8400 9944
1237 2492 4475 5238 6577 8545 9992
1261 2553 4528 5276 6925 8560
1360 2566 4530 5423 7352 8606
1476 2648 4615 5644 7401 8679
1660 2765 4616 5714 7493 8948
1672 2784 4642 5756 7674 9057

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:16/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 425914
2nd Prize Rs.7000/- 74402
3rd Prize Rs.3500/-
10520 30086 37004 63802 64726
67337 68266 68874 83441 87085
4th Prize Rs.200/-
0573 0724 1276 2509 3129 3631 5025
5686 8397 8627
5th Prize Rs.100/-
0212 0431 1726 2240 2299 3844 4763
5207 7149 9885
6th Prize Rs.50/-
0027 1445 2699 4237 5736 7457 8692
0435 1469 2725 4250 5762 7460 8785
0525 1479 2740 4372 5848 7552 8968
0565 1567 2773 4466 5877 7808 9181
0609 1620 2895 4501 6095 7825 9254
0767 1765 3018 4547 6171 7942 9259
0788 1900 3058 4593 6189 7958 9264
0843 1914 3315 4635 6372 8060 9545
1199 1993 3410 4882 6410 8181 9823
1209 2016 3624 4907 7175 8245 9908
1231 2202 3748 5041 7339 8305
1233 2422 3826 5047 7342 8349
1237 2425 3925 5177 7364 8562
1351 2488 3958 5198 7386 8593
1396 2586 4068 5660 7456 8609

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 534803
2nd Prize Rs.7000/- 46208
3rd Prize Rs.3500/-
01370 06147 16712 22088 30839
56259 58949 74375 75045 75124
4th Prize Rs.200/-
0323 3375 4169 4659 5647 7140 7188
7273 7549 9690
5th Prize Rs.100/-
0644 2540 2625 3064 3405 5290 6304
6799 7179 7661
6th Prize Rs.50/-
0061 1693 3211 4679 6570 8085 9328
0101 2049 3314 4749 6645 8104 9414
0166 2147 3381 4837 6779 8134 9511
0194 2242 3634 5196 6789 8351 9534
0336 2419 3649 5398 6852 8352 9827
0511 2465 3659 5440 7044 8555 9828
0700 2506 3660 5486 7062 8577 9853
0815 2708 3691 5612 7101 8650 9900
0817 2764 3791 5688 7301 8710 9913
0823 2812 3812 5941 7326 8759 9935
0941 2967 3836 6012 7462 8853
1030 3000 4054 6332 7771 8973
1275 3038 4190 6407 7781 9045
1598 3080 4436 6420 7793 9152
1685 3082 4597 6432 7843 9238

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:16/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 843855
2nd Prize Rs.7000/- 21848
3rd Prize Rs.3500/-
19638 21335 32446 43260 54477
65298 65935 76189 87812 98352
4th Prize Rs.200/-
0334 1719 2864 3957 5008 6253 6627
9131 9864 9981
5th Prize Rs.100/-
0269 0897 1184 2276 4685 4698 4721
8364 8904 8978
6th Prize Rs.50/-
0072 1451 3254 5010 6026 7571 9011
0312 1483 3348 5120 6192 7730 9061
0377 1721 3456 5130 6519 7736 9067
0417 1751 3500 5146 6688 7814 9175
0542 1874 3551 5159 6780 7921 9188
0716 1878 3723 5239 6794 8065 9343
0751 2544 3793 5359 6849 8199 9702
0769 2612 4050 5430 6985 8401 9732
0995 2625 4097 5542 7135 8513 9908
1005 2698 4182 5587 7251 8722 9959
1047 2789 4397 5621 7423 8724
1141 2805 4483 5669 7476 8913
1154 2817 4524 5958 7518 8932
1284 2963 4639 6004 7548 8936
1356 3188 4898 6014 7565 8954

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 929698
2nd Prize Rs.7000/- 75102
3rd Prize Rs.3500/-
18369 29281 31793 42267 53406
64631 75548 86290 86824 97236
4th Prize Rs.200/-
1889 1966 2863 3144 3222 4003 5036
5289 7114 9027
5th Prize Rs.100/-
0012 1188 1580 1599 3599 4783 5007
6183 7625 8507
6th Prize Rs.50/-
0026 1520 2563 4511 6297 8032 9130
0144 1536 2813 4562 6343 8046 9230
0300 1547 2964 4660 6641 8052 9297
0461 1582 3012 4664 6781 8129 9319
0654 1690 3050 4701 6812 8148 9374
0700 1781 3065 4727 6887 8370 9463
0785 1865 3260 4795 6986 8376 9487
0831 1945 3288 5237 7035 8756 9550
0907 1990 3317 5449 7065 8843 9709
1143 1996 3425 5559 7138 8943 9769
1165 2160 3437 5660 7319 8953
1196 2188 3514 5662 7387 8986
1204 2271 3581 5719 7400 8992
1483 2383 3704 5761 7879 9044
1503 2448 3806 6174 7968 9114

# నేడు ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన

## నగరంలో ఆది, సోమవారాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం రాత్రి హైదరాబాద్ రానున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి 7.40 గంటల నుంచి 8.10 గంటల వరకు బేగంపేట్ విమానాశ్రయం నుంచి రసూల్‌పుర, గ్రీన్‌లాండ్ చౌరస్తా, రాజ్‌భవన్, ఖైరతాబాద్ చౌరస్తా మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి. ఈ సమయంలో వాహా నాలను మళ్లించడం లేదా ఆపివేయడం చేస్తారు. మరుసటి రోజున అంటే సోమ వారం ఉదయం 9.50 గంటల నుంచి 10.20 గంటల వరకు రాజ్‌భవన్ నుం చి బేగంపేట్ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి. ఈ సమయంలో వాహ నాలను మళ్లించడం లేదా ఆపివేయడం చేస్తారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

# సిఎఎ అమలును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన అసదుద్దీన్ ఒవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుంచి 2014 డిసెంబర్ 31కి ముందు భారత్‌లో ప్రవేశించిన హిందూ,సిక్కు,క్రైస్తవ,జైన,పార్సీ వర్గాల ప్రజలకు భారత పౌరసత్వాన్ని అందించే పౌరసత్వ సవరణ చట్టం(సిఏఏ) అమలును నిలిపివేయాలంటూ మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సీఏఏ అమలు కొనసాగుతుండగా స్టే ఇవ్వాలంటూ ఒవైసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీఏఏ,ఎన్పీఆర్(నేషనల్ పాపులేషన్ రిజిస్టర్), ఎన్ఆర్సీ(నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్)తో కలిపి చూడాలని పేర్కొన్నారు. పాకిస్తాన్,బంగ్లాదేశ్,ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుంచి భారతకు వలస వచ్చే హిందువులు,సిక్కులకు పౌరసత్వం ఇవ్వడానికి తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ, భవిష్యత్తులో మీరు ఎన్పీఆర్, ఎన్ఆర్సీ తీసుకువస్తే 17 కోట్ల మంది ముస్లిం ఉనికి ప్రశ్నార్థకమతుందని అన్నారు. వారికి ఓ సొంతం దేశం అంటూ లేకుండా చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ ప్రజలు ఎన్నికల్లో సీఏఏ వ్యతిరేకంగా ఓటు వేసి బీజేపి ఓడిస్తారని ఒవైసి పేర్కొన్నారు. ఓ ప్రాంతం ఆధారంగా చట్టాలు చేయలేరని,దీనికి సంబంధించి సుప్రీంకోర్టు గతంలో అనేక తీర్పులు ఇచ్చిందని అన్నారు.

# ఏప్రిల్ 25 నుంచి ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## అపరాధ రుసుంతో 21 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రకటించింది. ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు నిర్వహించనున్నట్లు సొసైటీ డైరెక్టర్ పివిశ్రీహరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. థియరీ పరీక్షలను రెండు సెషన్లలో నిర్వహిం చనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలను మే 3 నుంచి 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. థియరీ పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం సెషన్‌ను 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిం చనున్నట్లు ప్రకటించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ నుంచి టెన్త్, ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపుకు తత్కాల్‌లో అవకాశం కల్పించారు. రూ. 500 అపరాధ రుసుంతో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు నెల 18 నుంచి 21 వరకు.. అలాగే రూ. 1000 అపరాధ రుసుంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు తత్కాల్ విధానంలో పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. పరీక్ష ఫీజు పెంపును అభ్యర్థులు వినియోగించుకోవాలని శ్రీహరి సూచించారు.

# విద్యుత్ ఉద్యోగులకు 2.88 శాతం డిఎ పెంపు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు డీయర్‌నెస్ అలవెన్స్ (డీఏ) పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా 2.88 శాతం చొప్పున ఈ పెంపుదల ఉంటుందని ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో ఇప్పటి వరకూ 5.896 శాతం డీఏ ఇస్తుండగా, దాన్ని 8.776 శాతానికి పెరిగినట్లయింది. ఈ పెంచిన డీఏ గత ఏడాది జూన్ నెల 1వ తేదీ నుండి అమలు కానుంది. ట్రాన్స్‌కో ఉద్యోగులకు, ఆర్టిజన్‌లకు, పెన్షనర్లకు అమలు చేయనుంది. ఈ పెంచిన డీఏను ఏప్రిల్‌లో వేతనాలతో పాటు అందించనుంది.

# ఢిల్లీలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా తెలంగాణ భవన్ నిర్మాణం

## ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్,మార్చి16,ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలు ఉట్టిపడేలా తెలంగాణ భవన్ నిర్మాణం చేసి ఢిల్లీలో మన గొప్పదనం ప్రదర్శిసామని రోడ్లభవనాలు సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ భవన్ విభజన ఏపి విభజనచట్టం 2014 నియమనిబంధనలను అనుగణంగా పూర్తి అయినదని తెలిపారు. కేంద్రహోం మంత్రిత్వశాఖ పంపిన లేఖపై ఆయన స్పందిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవడంతో నేను కేంద్రహోం మంత్రితో చర్చలు జరిపానని ఆయన గుర్తుచేశారు. మూడునెలలో పదేళ్ళు కెసిఆర్ చేయనిపనిచేశామనితెలిపారు. తెలంగాణ వాదన బలంగా వినిపించడంతో ఈ భూమి మనకు సొంతమైందని తెలిపారు. త్వరలోనే తెలంగాణ సాంప్రదాయలకు అనుగుణంగా భవనం నిర్మిస్తాం అని ఆయన తెలిపారు. ఇరు రాష్ట్రాలు ఆస్తుల విభజకు ఆప్షన్‌జి కిఇరు రాష్ట్రాలు అంగీకరించాయని ఆయన తెలిపారు.

# ప్రైవేటు హాస్టల్ నిర్వాహకుడి ఆత్మహత్య

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 16, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలో ప్రైవేటు హాస్టల్ నిర్వహిస్తున్న యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం పరిధిలోని ఎర్రంశెట్టి వారిపాలెం గ్రామానికి చెందిన ఎం.దుర్గాప్రసాద్(29) నగరానికి వలసవచ్చి గచ్చిబౌలిలోని వీధినెంబరు 3లో శ్రీదుర్గా మెన్స్ పిజీ హాస్టల్‌ను గత సంవత్సర కాలంగా నిర్వహిస్తున్నాడు.

శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో తాను నిర్వహిస్తున్న హాస్టల్ ఆవరణలోనే సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా దుర్గాప్రసాద్ గదిలో ఎటువంటి సూసైడ్ నోట్ లభించలేదని పోలీసులు తెలిపారు.

గతకొంత కాలంగా హాస్టల్ అద్దె విషయంలో భవన యజమానికి, దుర్గాప్రసాద్‌కు వివాదం జరుగుతుందని పోలీసులు తెలిపారు. దుర్గా ప్రసాద్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

## బడుగు బలహీనవర్గాలకు అండగా కాంగ్రెస్

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబాబాద్,మార్చి16,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల విసిగి వేసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బాలాజీ గార్డెన్‌లో మహబూబాబాద్ నియోజవకర్గస్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని వారికి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటిల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటిలను అమలు చేశామని మిగిలింది త్వరలోనే అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశంలో రాహుల్‌గాంధీని ప్రధాని మంత్రిగా చేయాలని అందుకు పార్టీ కార్యకర్తలందరు యుద్ద సైనికుల్లా కృషిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అర్హులందరికి అందేలా కృషిచేయాలని అధికారులకు సూచించారు. అయితే బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై పథకం ప్రకారమే ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారని ఇది చీకటి ఒప్పందంలో భాగమే అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే అధిక మెజార్టీతో పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో మతరాజకీయాలకు చోటులేదన్నారు. రాహుల్‌గాంధీ తోనే భారతదేశం అభివృద్ధిపథంలో పయనిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అందుకు ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే తెలంగాణ రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. గత ఎన్నికల్లో ఎంత ఉత్సాహంతో పనిచేశారో దానికి రెట్టింపుగా పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాంనాయక్, రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, నునావత్ రాధ, జిల్లా జనరల్ సెక్రటరీ వల్లూరి కృష్ణారెడ్డి, ఘనపురం అంజయ్య, వార్డు కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

# కంటోన్మెంట్ ఉపఎన్నికల బరిలో ఉంటా

## ఏకగ్రీవానికి పార్టీలు సహకరించాలి: నివేదిత వినతి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ కార్యకర్త అభీష్టం మేరకు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉపఎన్నికల బరిలో ఉంటానని, తమను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ఇతర పార్టీల నాయకులంతా సహకరించాలని కంటోన్మెంట్ నియోజక వర్గ ం దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి బిఆర్ఎస్ నాయకు రాలు నివేదిత విజ్ఞప్తి చేశారు. శనివారం 5వ వార్డు గృహలక్ష్మి కాలనీలోని తమ కార్యాలయంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దివంగత లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందినందుకు ఆమె జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కన్నీటి పర్యాంతమైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యేలు తండ్రి సాయన్న, సోదరి లాస్య నందిత ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా దివంగత ఎమ్మెల్యే లాస్య మృతికి గులాబి శ్రేణులు 2 నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కష్ట కాలంలో ఉన్న సాయన్న కుటుంబానికి అండగా ఉంటామని గులాబి శ్రేణులు ఆమె స్పష్టం చేశారు. లాస్య విజయానికంటే రెట్టింపుగా మెజార్టీ తీసుకువస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, నళిని కిరణ్, భాగ్యశ్రీ, శ్యామ్ కుమార్, అనితా ప్రభాకర్, లోకనాథం, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కవిత అరెస్టు సరైంది కాదు: నివేదిత**

ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారం పికెట్ చౌరస్తాలో నివేదిత అధ్వర్యంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మోడీ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం కక్షకట్టి ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. ఈ సందర్భంగా మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



మీడియా సమావేశంలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకురాలు నివేదిత తదితరులు

# బిఆర్ఎస్‌కు అరూరి రాజీనామా

## నేడు బిజెపిలో చేరిక!

**వరంగల్, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీకి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ రాజీనామా చేశారు. అందరు ఊహించినట్లే అతను బీజేపీలో చేరనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన శనివారం రాజీనామా లేఖను విడుదలజేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు లేఖ విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీలో అవకాశాలు కల్పించిన పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. తన రాజీనామా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఇన్నాళ్లు తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఆయన ఆదివారం బీజేపీలో చేరనున్నట్లు సమచారం. వరంగల్ పార్లమెంట్ నుంచి ఆయనను బరిలో నిలిపేందుకు బీజేపీ సిద్ధంగా ఉండడంతో ఆయన బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.

# రాష్ట్రంలో మూడు రోజులు వర్షాలు

## ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులకు అవకాశం

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార:** మండే ఎండలకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించేలా వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. ఈ నెల 17వ తేదీ నుండి మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దీంత దంచి కొడుతున్న ఎండలు కాస్త తగ్గుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శనివారం ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలో ఆది, సోమ, మంగళవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వివరించింది. హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని తెలియచేసింది. ఈ నెల 18 వరకూ ఉదయం వేళలో నగరంలో పొగమంచు కమ్ముకుంటుందని వెల్లడించింది. కాగా రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో అత్యధికంగా 40.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. అలాగే గద్వాలలో 40.3 డిగ్రీలు, వన పర్తిలో 40.1 డిగ్రీలు, సిరిసిల్ల, భువన ‌గిరి, రంగారెడ్డిలో 40 డిగ్రీలు, నాగర్ కర్నూల్, భూపాల పల్లిలో 39.8 డిగ్రీలు, నల్లగొండలో 39.7 డిగ్రీలు, జగి త్యాల, సూర్యాపేట్‌లో 39.4 డిగ్రీ లు, ములుగులో 39.3 డిగ్రీలు, వికారా బాద్, నిజామాబాద్, మంచి ర్యాలలో 39.2 డిగ్రీలు, సిద్దిపేట్‌లో 39.1 డిగ్రీలు, మహబూబాబాద్, కొత్త గూడెం లో 39 డిగ్రీలు, ఖమ్మం, నిర్మల్‌లో 38.9 డిగ్రీలు, మహబూబ్ నగర్‌లో 38.8 డిగ్రీలు, పెద్దపల్లి, కామారెడ్డి, సంగారెడ్డి, ఆసిఫాబాద్, నారా యణ్‌పేట్‌లో 38.7 డిగ్రీలు, మల్కా జిగిరిలో 38.6 డిగ్రీలు, కరీం నగర్‌లో 38.3 డిగ్రీలు, హైదరాబాద్, మెదక్‌లో 38.1 డిగ్రీలు, హన్మకొండలో 37.1 డిగ్రీలు, వరంగల్‌లో 36.6 డిగ్రీలు, జనగాం జిల్లాలో గరిష్టంగా 36.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# అమల్లోకి ఎన్నికల కోడ్..

# ధరణి స్పెషల్ డ్రైవ్‌కు బ్రేక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో తెలంగాణలో ధరణి స్పెషల్ డ్రైవ్‌ను నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మెమో జారీ చేసింది. ధరణి దరఖాస్తుల నిలిపివేతకు సంబంధించి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుంది. తెలంగాణ ప్రభుత్వం తొలుత ధరణి డ్రైవ్‌ని మార్చి 17 వరకు కొనసాగించాలని భావించింది. అయితే ఇప్పుడు ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయింది. ధరణి స్పెషల్ డ్రైవ్ లేనప్పటికీ, ధరణి సమస్యలకు సంబంధించిన సాధారణ కార్యక్రమాలు యాథావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం జిల్లా జిల్లా కలెక్టర్లకు తెలిపింది.

# ఖమ్మం వ్యవసాయ 'మార్కెట్'కు మహర్దశ

## మోడల్ మార్కెట్‌గా మార్చుకుందాం

## పొల్యూషన్‌లేని మార్కెట్‌గా నిర్ణయం

## రాష్ట్రంలోనే ఖమ్మంకు వంద కోట్లు

## రైతును పూజిస్తే దేశం సుభిక్షం

## వ్యవసాయ, సహకార మంత్రి తుమ్మల




**ఖమ్మం,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే ప్రపథమంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు మహార్దశ పట్టనుంది.మోడల్ మార్కెట్‌గా మార్చాలనే లక్ష్యంతో అడుగులు దిశగా ముందుకు సాగుదాం.పోల్యూషన్ లేని మార్కెట్‌గా రూపొందించాలని తన ముందున్న కర్తవ్యం.దీనికి అధికారులు సత్వరమే ప్రణాళికలు సిద్ధం చేయాలి.రైతు మనుగుడకోసం తొలి విడతగా ఖమ్మం మార్కెట్‌కు రాష్ట్ర స్థాయిలోనే రూ.100కోట్లు నిధులు రాబోతున్నాయి.ఖమ్మం మార్కెట్‌ను తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఆదర్శంగా అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంది.

మార్కెట్‌లో జీరో వ్యాపారానికి తావు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల మీద ఆధారపడి ఉంది.ఎట్టి పరిస్థితుల్లోనూ మార్కెట్‌కు చెడ్డపేరు తీసుకువస్తే సహించే ప్రసక్తే ఉండదు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్తానంలో దేవుని పూజించడం కన్నా రైతులను పూజిస్తే దేశం సుభిక్షంగా ఉంటుంది. మార్కెట్ కమిటీ పనులు త్వరితగతిన పూర్తి చేసి వ్యాపారులకు, ట్రేడర్లకు రైతులకు మధ్య ఎక్కడా కూడా తేడా రాకుండా సమన్వయ పద్దతిలో జాగ్రత్తలు తీసుకోవాలి.రైతుకు సరియైన ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ దేశంలో పంటలు పండించడంలో ప్రపంచంలోనే భారతదేశం ముందు వరుసలో ఉందని రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సుమారు 50లక్షల వ్యయంతో మార్కెట్ కమిటి కార్మికులకు శనివారం ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రణాళిక బద్దంగా ఖమ్మం మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దాలంటే ఎంత ఖర్చు అవుతుందనే ప్రక్కనే ఉన్న వ్యవసాయ శాఖ సంచాలకురాలు లక్ష్మిభాయిని అడిగిన వెంటనే రూ.100కోట్లు నిధులు అవసరమని వివరించిన దానికి స్పందించిన మంత్రి ఫైల్ సిద్ధం చేయాలని అక్కడిక్కడే ఆదేశించారు. మార్కెట్‌లో వ్యాపారులు రైతులను మోసం చేయకుండా చర్యలు తీసుకోవాలని మంచిగా పనిచేస్తామని ఉద్దేశ్యంతో ఖమ్మం మార్కెట్ కమిటి సెక్రటరీగా పాదూరు ప్రవీణ్‌రెడ్డిని నియమించడం జరిగిందని సభలో ప్రకటించారు.

అదే విధంగా మార్కెట్‌లో అర్డీ జీరో బిల్లు వ్యాపారానికి స్వస్తి పలకాలని,మోడల్ మార్కెట్ అంటే పోల్యూషన్ లేని మార్కెట్‌గా తీర్చిదిద్దడమే తన ఆశయమన్నారు. ప్రతి యేటా మార్కెట్‌లో పనిచేసే కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తామని తొలి విడతగా 2760మంది వివిధ శాఖల్లో పనిచేస్తున్న వారిని గుర్తించి రూ.50 లక్షల వ్యయంతో దుస్తులు పంపిణీకి నిధులు మంజూరు చేశామన్నారు.

# కొండపై మోస్తరుగా భక్తులు




**తిరుమల,మార్చి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులకు ముందు వారాంతం శనివారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. శనివారం ఉదయం 6గంటలకు వైకుంఠంలో 18 కంపార్టు మెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శ నానికి 10గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది.సర్వదర్శనానికి 10గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు నాలుగు గంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. స్వామివారి దర్శనానం తరం అన్నప్రసాదం కోసం భక్తులు మోస్తరుగానే కనిపించారు.

# కవిత రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

## లిక్కర్ స్కాంలో అన్ని అంశాలు తెలుసు..

## కుట్రదారు, లబ్ధిదారుగా ఉన్నారు: ఇడి



**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన బిఆర్ ఎస్ ఎంఎల్‌సి కవిత రిమాండ్ రిపోర్టులో ఈడీ అధికారులు సంచలన విషయాలను వెల్లడించారు. ఈ కేసులో కవితకు అన్ని విషయాలు తెలుసునని, అన్నీ తెలిసి కూడా ఆమె ఏమీ తెలియనట్లుగా వుంటున్నారని, ఈ కేసులో ఆమె కుట్రదారు, లబ్దిదా రుగా వున్నారని ఈడీ అధికారులు తమ రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో శుక్రవారం సాయంత్రం కవితను ఈడీ అధికారులు జుబ్లీహిల్స్‌లోని ఆమె ని వాసంలో అరెస్టు చేసి, వెంటనే ఢిల్లీకి తరలించడం తెలిసిందే. అరెస్టు సందర్భంగా జరిగిన నాటకీయ పరిణామాలతో పాటు అరెస్టుకు దారితీసిన పరిస్థితులను, లిక్కర్ స్కాంలో కవిత పాత్ర గురించి ఈడీ అధికారులు రిమాండు రిపోర్టులో అనేక విషయాలను వెల్లడించారు. లిక్కర్ స్కాంలో కవిత కీలక వ్యక్తిగా వుండడంతో పాటు కు ట్రదారు, లబ్దిదారుగా వున్నారని ఈడీ పేర్కొంది. ఈ స్కాంలో ప్రధాన సూత్రధారుల్లో కవిత ఒకరని ఈడీ పేర్కొంది. కవిత కుట్రదారుగా వుంటూనే లబ్దిదారుగా మారి భారీగా లాభాలు పొందారని ఈడీ వెల్లడించింది. అరబిందో ఫార్మా అధినే శరత్‌చంద్రా రెడ్డి, వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డిలతో కలిసి ఆప్ నేతలకు కవిత వంద కోట్ల రూపాయల లంచం ఇచ్చారని, ఇదంతా లిక్కర్ స్కాంలో భాగంగా ఢిల్లీలో మద్యం ధరలను 12 శాతం పెంచడానికి జ రిగిందని ఈడీ వెల్లడించింది. మార్జిన్ మనిని పెంచి అందులో సగం ముడుపుల రూపంలో వీరంతా చెల్లించారని ఈడీ వెల్లడించింది. కాగా ఈ కేసులో కవితకు సమన్లు జారీ అయిన తరువాత ఆమె తన నాలుగు ఫోన్లలోని డేటాను ఫార్మాట్ చేశారని ఈడీ పేర్కొంది. అనంతరం సెల్‌ఫోన్లను ధ్వంసం చేశారని ఈడీ తెలిపింది. లిక్కర్ సా ్కంలో కవిత కీలకంగా వ్యవహరించడంతో పాటు ఆప్ నేత కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో ఒప్పందం చేసుకుని దండిగా లాభాలు గడించారని ఈడీ పేర్కొంది. ఈ క్రమంలోనే ఢిల్లీ మద్యం వ్యవహారంలో అన్ని నిబంధనలు తనకు అనుకూలంగా వుండేలా కవిత చూసుకున్నారని, అరుణ్ రామచంద్ర పిళ్లై అనే వ్యక్తిని డమ్మీగా వుంచి అతని పేరిట ఇండో స్పిరిట్ అనే కంపెనీ పెట్టించి అందులో వాటాలు పొందారని ఈడీ తన రిమాండు రిపోర్టులో తెలిపింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పాత్ర వుం దనడానికి అనేక సాక్ష్యాలు వున్నాయని ఈడీ పేర్కొంది. ఇందులో ముఖ్యమైనది ఢిల్లీలో లిక్కర్ బిజినెస్ కోసం కవిత తనను సంప్రదించారని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ చెప్పినట్లు ఈ స్కాంలో నిందితుడుగా వున్న వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి వాంగ్మూలం ఇచ్చాడని ఈడీ తన రిమాండు రిపోర్టులో పేర్కొంది. కవి తతో పాటు ఆమె బృందం లిక్కర్ బిజినెస్‌లో వచ్చేందుకు ఆసక్తి చూపడంతో ముందుకు వెళ్లాలని కేజ్రీవాల్ సూచించినట్లు మాగుంట చెప్పాడని ఈడీ తెలిపింది. హై దరాబాద్‌లో కవితతో భేటీ సమయంలో ఆప్ నేతలకు వంద కోట్ల రూపాయలు ఇవ్వాలని, ముందుగా 50 కోట్లు చెల్లించాలని కవిత చెప్పినట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి చెప్పాడని ఈడీ తెలిపింది. కవిత సూచనల మేరకు మాగుంట తనయుడు మాగుంట రాఘవ రెడ్డి మొదటి చెల్లింపు కింద 25 కోట్ల రూపాయలను ఆప్ నేతలకు ఇచ్చినట్లు తేలిందని ఈడీ పేర్కొంది. ఈ డబ్బులను అభిషేక్ బోయినపల్లి చెప్పిన చిరునామాలో ఆప్ నేతలకు ఇచ్చానని మాగుంట రాఘవ రెడ్డి వాంగ్మూలం ఇచ్చాడని ఈడీ వెల్లడించింది. ఇదే విషయమై కవితను ప్రశ్నించి ఇండో స్పిరిట్ గురించి అడిగితే ఇదంతా అంబక్‌గా ఖండించారని ఈడీ తెలిపింది. కానీ మాగుంట రాఘవరెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు వాట్సాప్ చాటింగ్‌లో లిక్కర్ స్కాంలో కవితకు 33 శాతం వాటా వుందని తేలిందని ఈడీ పేర్కొంది. ఇక మొబైల్ ఫోన్‌ల విషయంలోనూ కవిత తప్పుడు సమాచారం ఇచ్చారని, ఆఖరుకు వాంగ్మూలం నమోదు సమయంలో కూడా రాజకీయ సమాధానాలు ఇవ్వడంతో పాటు అసంబద్దంగా మాట్లాడారని ఈడీ పే ర్కొంది. సాక్ష్యాలను కూడా కవిత పూర్తిగా ధ్వంసం చేశారని, కవితకు సంబంధించి ధ్వంసం అయిన పది ఫోన్లను ఫోరెన్సిక్‌కు పంపితే ఈడీ సమన్లకు ముందు ఇవి ధ ్వంసం అయినట్లు తేలిందని ఈడీ రిమాండు రిపోర్టులో వుంది. ఇదే విషయాలను నిర్ధారించుకునేందుకు శుక్రవారం నాడు ఆమె ఇంటికి వెళ్లగా మరోసారి అర్థం, పర్థం లేని వాదనలు వినిపించడంతోనే అరెస్టు చేయాల్సి వచ్చిందని ఈడీ పేర్కొంది. కవిత అరెస్టులో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని, అంతా చట్ట ప్రకారమే జరిగి ందని, అరెస్టు సమయంలో మహిళా అధికారులు కూడా వున్నారని, వారెంట్, సెర్చ్ వారెంట్‌తోనే తాము ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చామని ఈడీ అధికారులు రి మాండు రిపోర్టులో తెలిపారు.

# గ్రూప్-కు 4.03 లక్షల దరఖాస్తులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** గ్రూప్1 దరఖాస్తు గడువు శనివారంతో ముగిసింది. ఇప్పటి వరకు 4.03లక్షల దరఖాస్తులు అందినట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు వెల్లడించారు. మార్చి 23 నుంచి 27 వరకు సవరణకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్1 పోస్టుల భర్తీకి గత నెల 19న నోటిఫికేషన్ విడుదలైంది. గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21 నుంచి నిర్వహించను న్నట్లు ఇప్పటికే టిఎస్‌పిఎస్సీ ప్రకటించింది.


కాకతీయ యూనివర్సిటీ
వరంగల్-506 009
షార్ట్ ఇ-టెండరు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన సం. 461/PSePROC/KU/2024 తేది: 16.03.2024
కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఆన్సర్ స్క్రిప్టులు మరియు ఆన్-స్క్రీన్ వాల్యూయేషన్ యొక్క డిజిటలైజేషన్ కొరకు తెలంగాణ ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ఇ-టెండర్ పోస్ట్ చేయబడింది. చివరి తేది: 20.03.2024న సా.5.00గం.వరకు. వివరాల కొరకు www.tender.telangana.gov.in
సం/- రిజిస్ట్రార్
DIPR.No.11892-PP/CL/Advt/1/2023-24 Dt: 16.03.2024

వర్షాభావ పరిస్థితుల ప్రభావం తెలుగురాష్ట్రాలపై తీవ్రంగా చూపుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కరవు మేఘాలు కమ్ముకొస్తున్నాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే రిజర్వాయర్లలో నీటిమట్టాలు ఆందోళన స్థితికి చేరుకోగా, భూగర్భజలాలు సైతం ప్రమాదరకర స్థాయికిపడిపోతున్నాయి. పంటలకు సాగునీటి సమస్య తీవ్రతరం అవుతుండగా, తాగునీటికి సైతం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చుక్క నీరు లేక నేలనెర్రెల ఇచ్చి పంటలు ఎండిపోతున్నాయి. పొలాలు బీటలు వారి, మొక్కలు జీవంకోల్పోయి ఎండిపోయాయి. మూగజీవాలు సైతం నీరులేక అల్లాడుతున్నాయి. మిరప, వేరుశనగ, వరి, మొక్కజొన్నతోపాటు, అనేకపంటలు వేసిన రైతులు విత్తునాటింది మొదలు రైతులకుచుక్కలు కనిపిస్తున్నాయి. ట్యాంకర్ల ద్వారానీటిని, దూరప్రాంతాలనుండి ప్రత్యేకంగా పైపులను, ఇంజన్లను ఏర్పాటు చేసుకునేందుకు ఖర్చు తడిసి మోపెడై ఆర్థిక భారం పెరిగినా పంటలకు తడులు అందలేదు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వర్షా కాలంలోనే వివిధ ప్రాంతాల్లో కరవు పరిస్థితులు ఏర్పడిఉపాధిలేక పలువురుపనుల కోసం వలసలువెళ్లిన పరిస్థితి కూడా ఉంది. రాష్ట్రంలో కరవుమండలాలపై ప్రభుత్వం ఒక ప్రకటనకూడా చేసింది. ఉపాధి దొరక్క పోవడంతో వర్షాభావ మండలాలనుండి పలువురు దూరప్రాంతాలకు వలసవెళ్లిన సంఘట నలు అనేకంఉన్నాయి. తగినన్ని వానలులేక రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇక తెలంగాణ విషయానికివస్తే వార్షాభావ పరిస్థితులనేపథ్యంలో నీటిమట్టాలు లేక, భూగర్భజలాలు మరింత అడుగంటి దానిప్రభావం సాగుపై తీవ్రంగా చూపుతోంది. కొన్నిచోట్ల తాగునీటి సమస్యలూ తలెత్తుతున్నాయి. రిజర్వాయర్లలో నీటిమట్టాలు డెడ్ స్టోరేజీకి చేరుకునినాగార్జునసాగర్, మేడిగడ్డ తదితర ప్రాజెక్టులకింద పంట భూములు పడావులుగా మిగిలిపోతున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో కమ్ముకొస్తున్న కరవు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకోబోతుందా? తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో నీటి సమస్య ఉందని, కరవు పరిస్థితులను రైతులంతా కలిసి సమిష్టిగా ఎదుర్కొందామని చేసిన వ్యాఖ్యల వెనుక ఆంతర్యం అదేనా? అంటే అవునన్న సమాధానమే వినిపిస్తుంది. గత కొన్ని నెలలుగా తెలంగాణలో తాజా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జలాశయాల్లో రోజురోజుకూ నీటినిల్వలు తగ్గిపోతున్నాయి. ప్రధానంగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. 2023 ఫిబ్రవరిలో రాష్ట్ర సగటు నీటి మట్టం 7.34 మీటర్లు ఉండగా, ఈఏడాది అదే సమయానికి 8.70మీటర్లకు తగ్గిపోయింది. అంటే సగటు మట్టం 1.36మీటర్లలోతుకు పడిపోయింది. 30 జిల్లాల్లో నీటి మట్టం పడిపోయింది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 3.91 మీటర్ల లోతుకు మట్టం చేరుకుంది. నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, సూర్యాపేట్, నాగర్‌కర్నూలు, గద్వాల్, నారాయణపేట్, భువనగిరి జిల్లాల్లో 2.53మీటర్ల నుండి 3.91మీటర్లలోతులో నీటి మట్టం నమోదైంది. రాష్ట్రంలో ఇప్పటికే చాలా ప్రధాన నగరాల్లో తాగు నీటికష్టాలు మొదలయ్యాయి. మరోపక్క సాగు నీరు లేక పంట పొలాలు బీటలు వారుతున్నాయి. పచ్చగా అలరారే పంటలు ఎండిపోతున్నాయి. దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు తమ పంటలను కాపాడుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. గత్యంతరం లేక సాగునీటి కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. వివిధ ప్రాజెక్టుల కింద సాగునీరు అందకపోవడంతో పాటు, మండుతున్న ఎండలు, అడుగంటిన భూగర్భ జలాలకుతోడు, అక్కడక్కడా అడపాదడపా కరెంటు కోతలతో చేలుబీటలు వారుతున్నాయి. పంటలను రక్షించుకునేందుకు భగీరథ ప్రయత్నాలుచేస్తూ అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని చోట్లట్యాంకర్ల ద్వారా పొలాలను తడుపుకొంటున్నారు. రోజుకు 2 వేల రూపాయల చొప్పున ట్యాంక్ మాట్లాడుకుని పంటలకు నీటిని అందిస్తున్నారు. రాష్ట్రంలోని ఎస్సారెస్పీ కాలవ కిందశివారు ఆయకట్టు భూములకు నీరు చేరకపోవడంతో పొలాలు బీటలు వారుతున్నాయి. ప్రస్తుతం వరి చేలు చివరి దశలో ఉన్నాయి. కంకులు, గింజ పోసుకునే సమయంలో ఇప్పుడు సాగు నీరు అత్యవసరం కానుంది. హన్మకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న తదితర పంటలు నీరులేక ఎండిపోతున్నాయని రైతాంగం ఆందోళన చెందుతోంది. అలాగే వరంగల్ జిల్లాలోని రాయపర్తి తదితర మండలాల్లో సాగు నీరు లేక పంటలు ఎండిపోవడానికి రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. తిర్మలాయపల్లి శివారులో సాగునీరు లేక వరిపంటలు ఎండిపోతుం



డటంతో ట్యాకర్ల ద్వారా చేలను తడుపుకొంటున్నారు. మెదక్ జిల్లాలోని నారాయణరావుపేట్ తదితర మండలాల్లో వరి పంటకు సాగునీరు అందక పొలాలు నెర్రలు వారుతున్నాయి. వరి పంటలకు సరిపడా నీరుఅందకపోవడంతో ఆయా ప్రాంతాల్లో పంట ఎండుముఖం పడుతోంది. మల్లన్నసాగర్‌ప్రాజెక్టు ప్యాకేజీ 12 నుండి దుబ్బాక, సిద్ధిపేట్ రూరల్, నారాయణరావుపేట్ మండలాల్లోని పలు గ్రామాల చెరువులు, కుంటలు నింపాల్సి ఉంది. అయితే ఈ యాసంగిలో నీటి విడుదలలో అధికారుల జాప్యం కారణంగా రైతులకు సాగునీరు కోసం తిప్పలు తప్పడం లేదు. ఎల్లమ్మ, పెద్ద, ముత్యంపేట్, చిప్పల తదితర చెరువులతో పాటు, అన్నికుంటల్లో నీరు అడుగంటిపోయింది. బోర్ల, బావుల్లోనూ నీరు వట్టిపోయింది. దీంతో పంట చేతికి వచ్చే సమయానికి నీళ్ల లేకపోవడంతో బీటలు వారుతున్న చేలును చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సూర్యాపేట్ జిల్లా మునగాల మండలంలోని కొందరు రైతులు వరిచేనుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. ఇప్పటికే వరిపంటకు ఎకరానికి 32వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు ఇప్పుడు నీటికోసం మరో 20 వేల రూపాయలను అదనంగా ఖర్చుచేయాల్సివస్తోంది. ఇక సాగర్ ఆయకట్టు పరిధిలోని నల్లగొండ జిల్లాలో ఆగిఆగి పోస్తున్న మూడు బోర్లతో 3ఎకరాల్లో వరిని కాపాడుకోలేక తుంగపాడు వాగు నుండి 3 కిలోమీటర్ల పొడవునా పైపులను ఏర్పాటు చేసుకుని కొందరు రైతులు పొలాలకు నీటిని సరఫరా చేసుకుంటున్నారు. పట్టా పైపు కొనడానికిప 30 వేల రూపాయల చొప్పున ఒక్కో రైతు ఖర్చు చేస్తున్నారు. కాగా ఎస్సారెస్పీ 16 డీపీఎం కాల్వ ద్వారా చివరి పంట పొలాలకు నీరు సరఫరా చేయాలని కరీంనగర్ జిల్లాలోని పలువురు రైతులు రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. అలాగే హన్మకొండ జిల్లాలో రైతులు ఎస్సారెస్పీ 16 డీబీఎం 31వద్ద ఆందోళనకు దిగారు. మెదక్ జిల్లాలో రంగనాయకసాగర్ నుండి సాగు నీరు సకాలంలో వదలకపోవడంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహించిన రైతులు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో 103 మండలాల్లో కరవు సమస్య ఉన్నట్లు గతంలోనే ప్రకటించింది. 80మండలాల్లో తీవ్రమైన, మరో 23 మండలాల్లో ఓమోస్తరు కరవు ఉందంటూ గెజిట్ నోటిఫికేన్‌లో పేర్కొంది. కర్నూలు జిల్లాలో 22, నంద్యాలలో 5, అనంతపురంలో28, సత్యసాయిలో 7, అన్నమయ్యలో 2, చిత్తూరు జిల్లాలో 2 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తించింది. వాటితో పాటు, ఎన్టీఆర్ జిల్లాలో 2, కర్నూలులో 2, నంద్యాలలో 1, అన్నమయ్యలో 2, చిత్తూరులో 2, సత్యసాయి జిల్లాలో 14 మండలాలను ఒక మోస్తరు కరవు మండలాలున్నాయి. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్‌లో 72 లక్షలకు పైగా ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాల్సిఉండగా, సుమారు 25లక్షల ఎకరాల్లో సాగు ముందుకు సాగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత, కొన్ని ప్రాంతాల్లో సాగు నీటిసరఫరా సమస్య ఏర్పడుతోంది. పత్తి, పొగాకు, మిరప వంటి పంటలు ఎండిపోయాయి. కృష్ణా డెల్టాలో వరి సాగుదారులకు నీటి కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. వరి పొలాలు బీటలు వారడంతో ఏలూరు, పల్నాడు జిల్లాల్లో కూడా రైతుల్లో ఆందోళన నెలకొంది. కరవు కారణంగా సాగు లేక, ఉపాధి లభించక కూలీలు వలసవెళ్లాల్సి వస్తోంది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశెనగ వర్షాభావంతో లక్షలాది ఎకారాల్లో సాగుతగ్గింది. కాగా ఐటీ హబ్ బెంగుళూరు సిటీలో తాగు నీటి సమస్య రోజురోజుకూ దారుణంగా మారుతోంది. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో బెంగుళూరు ప్రజలు ప్రతీఒక్కనీటి బొట్టును జాగ్రత్తగా వాడుకుంటున్నారు. ట్యాంకర్ల ద్వారాసరఫరా అయ్యేనీరు ఎటూ సరిపోవడంలేదు. నెలకు ఐదుసార్లు మాత్రమే అక్కడ స్నానంచేయాల్సినదుర్భర పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ మంది ఇంట్లో వంటచేయకుండా బయటి నుండి ఆర్డర్లుపెట్టుకుని తెప్పించుకుంటున్నాయి. ఉన్న కొద్ది నీరువృధా కాకుండా, వాడిన నీటినే మళ్లీ రీ సైక్లింగ్ చేసుకుని వాడుకుంటూ దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నా రు. దాదాపు మూడునెలల నుండి బెంగ ళూరులో ఇదే పరిస్థితి. రోజూ 2,600 నుండి 2,800 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా, ప్రస్తుతం 1,200 మిలియన్ లీటర్లు కూడా సరఫరాచేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఐటీకంపెనీలు కొత్తఆఫర్లు ప్రకటిస్తున్నాయి. సిటీలో జనాభా ఖాళీ అయితేనే కాని నీటిసమస్య తీరేట్టులేదని గుర్తించినకంపెనీలు వర్క్ ఫ్రంహోంకాదు, ఎవరి ఊళ్లకువారువెళ్లిపోండని అక్కడనుండే విధులు నిర్వహించండని కండిషన్లు పెడుతున్నాయి. గత 15ఏళ్లుగా భవన నిర్మాణాలపై పెట్టిన శ్రద్ధభూగర్భజలాలపై పెట్టిఉంటే నేడుఈపరిస్థితి దాపు రించిఉండేది కాదు. ఈ నేపథ్యంలోనే బెంగుళూరులో వచ్చిన ఈపరిస్థితులు ఇక్కడకూడా రాకుండాఉండేలా చర్యలు తీసుకోవాలని ఇటీవలే తెలంగాణ హైకోర్టు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌ను హెచ్చరించింది. ఇంకుడు గుంతలు, ఆర్‌డబ్ల్యూ ఎస్ హెచ్‌పై తగిన చర్యలు తీసుకోకపోతే బెంగుళూరు మాదిరిఇక్కడ కూడా తాగు నీటికి సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితివస్తుందని హెచ్చరించింది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఇంకుడు గుంతలు లేవో గుర్తించి, వాటిని ఏర్పాటుచేయాలని, విద్యార్థులకు నీటి వినియోగంపై అవగాహన కల్పించి, నీటి అవసరాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలంగాణప్రభుత్వానికి ధర్మాసనం సూచించింది. •

రాష్ట్రం

హర్యానా

# మారిన వ్యూహం..

**ఎ.వి.వి ప్రసాద్**

అనూహ్యంగా జరిగిన నాయకత్వ మార్పు హర్యానాలో పెను సంచలనమే కలిగించింది. ఒక వంక లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండగా జరిగిన ఈ మార్పు ఎటు దారి తీస్తుందోననే సందేహం అందరిలో కలిగింది. అయితే ఆ హఠాత్పరిణామానికి సమాధానం కొన్ని గంటలలోనే దొరికినా, బిజెపి అధిష్ఠానం సరైన నిర్ణయమే తీసుకొన్నదా? అనే సందేహం కూడా అందరిలో మెదులుతోంది. గత మంగళవారం (12, మార్చి) మనోహర్ లాల్‌ఖట్టర్ ముఖ్యమంత్రి పదవికి హఠాత్తుగా రాజీనామా చేశారు. ఆయనతోపాటు 13 మంది మంత్రులు కూడా రాజీనామాలు సమర్పించారు. ఎంత హఠాత్తుగా జరిగినా, పార్టీ అధిష్ఠానం నిర్ణయంగనుక అందులో ఆశ్చర్యం కలిగించేదేమీ ఉండదు. కానీ అదే రోజు మధ్యాహ్నం కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ అనే మరో నాయకుడు ప్రమాణం చేసేశారు. ఇంతకాలం జన్ నాయక్ జనతాపార్టీ (జెజెపి)తో కలిసి అధికారంలో ఉన్న బిజెపి ఇప్పుడు స్వతంత్రుల మద్దతుతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హఠాత్తుగా జరిగిన మార్పుల ఫలితంగా కొత్త ముఖ్యమంత్రి సైనీతో గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణం చేయించారు. స్వతంత్ర ఎమ్మెల్యేలలో రంజిత్ సింగ్ చౌతాలా మంత్రి పదవి స్వీకరించారు. కొత్త ప్రభుత్వానికి ఇక ఏడునెలల పదవీ కాలమేమిగిలి ఉంది. ఇంత తక్కువ వ్యవధి ఉన్నా, నాయకత్వాన్ని ఎందుకు మార్చారనే దానిపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితం 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి 41సీట్లతో ఆధిక్యాన్ని ప్రదర్శించింది కానీ అధికారానికి అవసరమైన సీట్లు సాధించలేకపోయింది. 90మంది సభ్యులున్న అసెంబ్లీలో బిజెపికి 41, కాంగ్రెస్30, జెజెపి 10సీట్లు దక్కించుకున్నాయి. ఏడుగురు స్వతంత్రులు ఎన్నికయ్యారు. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి) నుంచి ఒకరు, హర్యానా లోఖిత్ పార్టీ నుంచి ఒకరు గెలుపొందారు. ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ బిజెపికి రాకపోవడంతో జెజెపితో చేతులు కలిపింది. బిజెపినుంచి ఖట్టర్ సిఎంకాగా, జెజెపి అధ్యక్షుడు దుష్యంత్ చౌతాలా ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఈ రెండు పార్టీల ప్రయాణం ఇంతకాలం సజావుగానేసాగినా, పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నవేళ విభేదాలు తలెత్తాయి. ఈఎన్నికల్లో రెండు లోక్‌సభ సీట్లలో పోటీ చేయాలని జెజెపి భావించింది. అయితే మొత్తం10 స్థానాలలోను తమ అభ్యర్థులనే నిలపాలని బిజెపి నిర్ణయించింది. దీనితో రెండు పార్టీల మధ్య దూరం పెరిగి విడాకుల దాకా వెళ్లింది. తమపార్టీ కూడా మొత్తం పదిస్థానాలలో పోటీ చేస్తుందని, తాము కూడా తగ్గేదేలేదని చౌతాలా ప్రకటించడంతో ఇక



నాయబ్‌సింగ్ సైనీ

విధిలేని పరిస్థితిలో జెజెపి చేతిని బిజెపి వదిలేసింది. ఆ దశలో జెజెపిలో చీలిక రాబోతున్నదనే వదంతులు కూడావ్యాపించాయి. చౌతాలా ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంతో జెజెపిలో చీలిక వస్తుందనీ, చీలిక వర్గం మద్దతుతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందనీ భావించారు. కానీ జెజెపికి పూర్తిగా కటీఫ్‌చెప్పి, స్వతంత్రుల మద్దతుతో బిజెపి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ మొత్తం ఉదంతంలో ఖట్టర్ ఎందుకు రాజీనామా చేశారన్నదే పెద్ద సందేహం. ఆయన సమర్థుడైన సీనియర్ నేతగా పేరు తెచ్చుకున్నారు గనుక ఆయనతోనే కొత్త ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చు. మద్దతు మారింది కాని అదే పార్టీ అధికారంలో కొనసాగుతున్నదిగనుక అదే ముఖ్యమంత్రిని కూడా కొనసాగించవచ్చు. కానీ బిజెపి తమ సిఎంను కూడా మార్చేసింది. అందుకే అదే ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. హర్యానాలో సైనీల జనాభా 8శాతందాకా ఉంది. ఎన్నికలలో ఎవరు గెలవాలన్నా సైనీల మద్దతు చాలా అవసరం. చాలాకాలం నుంచే సైనీలు అధికారం ఆశిస్తున్నారు. వారిమద్దతులో తేడావస్తే ఫలితాలు మారిపోవచ్చు. నాయబ్‌సింగ్ సైనీ ఖట్టర్‌ను సన్నిహితుడే అయినా, ఎప్పటినుంచో కనీసం డిప్యూటీ సిఎం అయినా కావాలని ఆశిస్తున్నారు. బిజెపికి పూర్తి మెజారిటీ రాకపోవడం, జెజెపితో పొత్తు కలపడంతో డిప్యూటీ సిఎం పదవి చౌతాలకు వెళ్లడం సైనీని కొంతమనస్తాపానికి గురిచేసిందనీ, ఆయన తనవర్గంతో బయటకువెళితే బిజెపికి చాలానష్టం వస్తుంది గనుక జెజెపితో తెగతెంపులు చేసుకొని ఖట్టర్‌ను కూడా మార్చివేసిందనీ, ఈ మార్పులలో భాగంగా సైనీకి అధికారం అప్పగించిందనీ తెలుస్తోంది. దేవీలాల్ మునిమనవడైన దుష్యంత్ చౌతాలాకు కూడా రాష్ట్రంలో గణనీయమైన పట్టుఉంది. సైనీవెళ్లి అతడితో చేరితేమొత్తం సమీకరణాలు మారిపోతాయి. చౌతాలా, సైనీలు కలిస్తే లోక్‌సభ, తర్వాత ఐదారు నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ఆ కారణంగానే, జెజెపిని బయటకు పంపి, సైనీకిపగ్గాలు అప్పగించినట్లు భావిస్తున్నారు. కొందరు పాత మంత్రులు తిరిగి పదవులు చేపట్టినా, సైనీ తన 'గ్రూపు'నకు భారీగానే పదవులు కట్టబెట్టారు. జాట్లప్రాబల్యం ఉన్నప్రాంతాల్లో చౌతాలకు కొంత పట్టు ఉన్నా, బిజెపికి సైనీల మద్దతేఎక్కువ అవసరంగా కనిపించింది. జనాభాలో 27శాతం దాకా ఉన్న జాట్లలో అధికశాతం బిజెపికే మద్దతుఇస్తున్నారు. అయితే రైతు ఉద్యమం హర్యానాలో అధికంగా ఉండడం, వారిలో జాట్ల శాతం ఎక్కువగా ఉండడంతో వారు ఖట్టర్‌పై కోపంతో ఉన్నారు గనుక ఆ కారణంగాకూడా ఆయనను సిఎం సీటునుంచి తొలగించారనీ, సైనీ పట్ల జాట్లు కూడా అనుకూలం కావడంతో ఆయనను పార్టీఅధిష్ఠానం ఎంపిక చేసిందనీ చెబుతున్నారు. ఏదిఏమైనా ఎన్నికల ముందు బిజెపి పటిష్ఠమైన వ్యూహాన్నే రూపొందించినట్లు కనిపిస్తోంది. రాజీనామా చేసిన కొన్నిగంటలలోనే ఖట్టర్‌కు బిజెపి అధిష్ఠానం లోక్‌సభ టిక్కెట్టు ఇచ్చింది. ఆయన వర్గం నుంచి అసమ్మతి లేకుండా పార్టీ అధిష్ఠానం అలా జాగ్రత్త పడింది. అయితేమారిన బిజెపి వ్యూహం ఎన్నికలలో ఎన్ని అనుకూల ఫలితాలిస్తుందో చూడాలి. సైనీల 8శాతం ఓట్లు కాంగ్రెస్ వైపు మొగ్గకుండా బిజెపి ఇలా జాగ్రత్త పడిందని కూడా భావించవచ్చు. •


దేశం

రష్యా

# పుతిన్ ప్రతిష్టకు కొత్తసవాల్!

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో తరచూ వినిపించే పేరు వ్లాదిమిర్‌పుతిన్. ఇప్పుడు ఆయన మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. అలాచెప్పడం కంటే ఐదోసారి అధ్యక్ష పీఠం ఎక్కేందుకు నామమాత్రపు ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నారనే చెప్పాలి. 11.42కోట్లమంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్న రష్యా అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ షురూ అయింది. మూడురోజులపాటు జరిగే ఈ పోలింగ్ తర్వాత విజేతల వివరాలను ఈనెల 29వ తేదీ కాని ప్రకటించారు. ఉక్రెయిన్‌పై కొనసాగిస్తున్న దండయాత్ర కారణంగాపుతిన్ ప్రతిష్ఠ మసకబారిందా? ఈసారి జరిగే ఎన్నికల్లో ఆయన విజయం ఖాయం అవుతుందా? అన్నవి ఇప్పుడు అంతర్జాతీయంగా నలుగుతున్నప్రశ్నలు. గత ఎన్నికల్లో 68శాతం పోలైన ఓట్లు ఈసారి తగ్గవచ్చున్న అభిప్రాయం వ్యక్తంఅవుతోంది. ఇప్పుడు అసలు విషయానికి వస్తే రష్యాప్రజలు పుతిన్‌పట్ల ఆదరణతో ఉన్నారా? లేక భయానికో మరిదేనికైనా జడిసి గత్యంతరం లేక పుతిన్‌కు ఓటువేయాల్సి వస్తుందని భావిస్తున్నారా అన్నదే ఇప్పుడు నలుగుతున్న చర్చఅని చెప్పాలి. ఈసారి ఎన్నికల సంస్కరణలు కూడా సరళంచేసారు. విదేశాల్లో ఉన్నా కూడా ఓటు వేయొచ్చు. ఆన్‌లైన్ ఓటింగ్ వ్యవస్థను అమలుచేస్తున్నారు. తొలి రోజునే పుతిన్ ఈ వ్యవస్థద్వారానే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి ఎన్నికల్లో గెలిచి 2030లోకూడా గెలిస్తేపుతిన్2036 వరకూఅధ్యక్షుడుగా కొనసాగే ఛాన్స్ ఉంది. అందుకు అనుగుణంగానే రాజ్యాంగ సవరణలు చేసి చట్టాన్ని కూడా తెచ్చుకున్న పుతిన్‌కు ఇప్పుడు విపక్షం అనేదే కనిపించడంలేదు. ఉన్ననేతలు కూడా జంకుతూనే పోటీలో ఉన్నారంటే పుతిన్ పాలనాశైలిని అర్థంచేసుకోవచ్చు. పుతిన్‌తోపాటు పోటీలో ఎల్డీపిఆర్‌నేత లియోనిడ్‌స్లట్‌స్కీ, న్యూపీపుల్‌పార్టీనేత వ్లాదిస్లేవ్‌దవాన్‌కోవ్, కమ్యూనిస్టు పార్టీనేత నికోలే ఖరిటోనోవ్‌లుబరిలోకి వచ్చారు. వీరంతా పుతిన్‌ను విమర్శించేవారే అయినా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని వీరువ్యతిరేకించలేదు. వ్యతిరేకించిన ఏకైక విపక్షనేత నదేహ్‌దిన్‌ను పోటీచేయకుండా ఈసీ అడ్డుకుంది. ఆయన పోటీచేసేందుకు అవసరమైన సంతకాలను సేకరించలేకపోయారని నామినేషన్ తిరస్కరించింది. అలాగే మరోఅభ్యర్థి యెకటేరియా డుంట్‌సోవాను కూడా అదేతరహాలో పక్కనపెట్టింది. విమర్శలతో జనాన్ని చైతన్య పరిచే అలెక్సీనవాల్నీ ఇప్పుడులేరు. ఇక రష్యాలో పుతిన్ పాపులారిటీ 80శాతానికిపైగా ఉందని ప్రభుత్వేతర సంస్థ ది లెవడా సెంటర్‌ప్రకటించింది. కానీ గత ఏడాది చివరినుంచి దేశంలోపెరిగిన ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరవరలు ఎగిసిన నేపథ్యంలో పుతిన్‌పాలనపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని



పుతిన్

విశ్లేషణలు కూడా వచ్చాయి. అయితే తనను వ్యతిరేకించేవారిని పుతిన్ అసలుసహించడన్నది అక్కడి ప్రజలకుతెలిసిందే. 2000వ సంవత్సరంనుంచి నేటివరకూ అధ్యక్షుడిగా ఉన్న వ్లాదిమిర్ పుతిన్ 2008లో ప్రధానిగా కూడా పనిచేసారు. ప్రతిపక్షనేత నవాల్ని మరణంతో ఈసారి పుతిన్‌పై వ్యతిరేక ఓటు ప్రభావం పెరుగుతుందని అంచనాలు లేకపోలేదు. ఓపక్క నవాల్నిమరణం, మరోపక్క ఉక్రెయిన్‌పై రెండేళ్లుగా కొనసాగుతున్న దండయాత్ర వంటివి ప్రజల్లో పుతిన్‌ప్రతిష్టను మసకబార్చాయనే చెప్పాలి. అంతేకాకుండా అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఆంక్షలు ప్రత్యేకించి అగ్రరాజ్యాలతోదౌత్యయుద్ధం కూడా పుతిన్‌కు ప్రతికూలం కావచ్చున్నది అంచనా. ఉక్రెయిన్‌పై యుద్ధం, దేశీయంగా ఎదురవుతున్న అసమ్మతి, వాణిజ్యరంగంలో సవాళ్లు, రష్యా కరెన్సీ రూబుల్ పతనం వంటివి అక్కడి ప్రజల్లో పుతిన్‌పట్ల వ్యతిరేకతను పెంచాయా అన్నది ఈ ఎన్నికల్లో తేటతెల్లం అవుతుంది. పదవీకాంక్షతో రగిలే నాయకులకు రాజ్యాంగసవరణలు ఒక లెక్కేమీకాదు అన్నట్లు పుతిన్ తన పదవికి ఎలాంటి అడ్డంకులు రాకుండా ముందే రాజ్యాంగ సవరణ చేసుకుని చట్టరూపంలో అమలుకు తెచ్చుకున్నారు. విపక్షమే లేకుండాపోయిన రష్యాలో ఇప్పుడు పుతిన్‌మరోసారి నెగ్గితే ఇక 2036వరకూ ఆయన అధ్యక్షపదవికి ఢోకా లేదు. అందుకు తగినట్లుగానే విదేశాల్లోకూడా రష్యారాయబార కార్యాలయాలు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి ఆదేశాల్లో స్థిరపడిన రష్యన్లకు ఓటు హక్కును కల్పించారు. భారత్‌లో కేరళలో ప్రస్తుతం ఇదేవిధంగా జరుగుతున్నది. కేరళలో స్థిరపడిన రష్యన్లకోసం ప్రత్యేక పోలింగ్‌కేంద్రాలు కూడా కొనసాగాయి. నయాన్నో భయాన్నో ఓటింగ్‌ను పూర్తిచేసి మరోసారి తానే అధ్యక్షుడిగా నిరూపించుకోవాలన్నది పుతిన్ అభిమతంగా ఉందని ప్రస్తుత పరిస్థితులు తేటతెల్లంచేస్తున్నాయి. అందువల్లనే నిరసనలు తారస్థాయిలో ఉన్నా, వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నా పుతిన్ మాత్రం తాను మరోసారి గెలిచి తీరుతానని, మరో12 ఏళ్లకూడా తానే అధ్యక్షుడుగా కొనసాగుతానన్న ధీమాతోఉన్నారు. చెరగని చిరునవ్వుతోనే తన ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నా విపక్షవాణిని అణిచివేయడంలో పుతిన్ అందెవేసిన చేయి అన్నపరిశీలకుల అంచనాల్లో ఎంతమాత్రం తప్పులేదు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు స్వేచ్ఛగా ప్రజాస్వామ్యబద్ధంగానే జరుగుతున్నాయా అంటే కాలమేఅందుకు సమాధానం చెప్పాలి. రష్యా స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ ప్రాంతాల్లో కూడా అధ్యక్ష ఎన్నికలు పోలింగ్ జరుగుతోంది. దీన్నిబట్టి చూస్తే పట్టినపట్టు వీడని నేతగా రష్యా నేతకున్న పేరు సార్థకం అయిందనే చెప్పవచ్చు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నాయా అంటే అధ్యక్షుడుగా పుతిన్ ఎన్నికైతే ప్రజాస్వామ్యబద్ధమే అన్నట్లుగా ఉంది ఇప్పుడు రష్యా పరిస్థితి. మరోసారి పుతిన్ ఎన్నికయితే మాత్రం తన ఉక్కుపాదాన్ని మరింత బలంగా విపక్షంపై వేస్తారన్నది నిర్వివాదాంశం. అందుకు విపక్ష నేతలు కూడా సిద్ధపడి ఉండాల్సిందే. మొత్తంగా చూస్తే పుతిన్ తనకు అనువుగా మలుచుకున్న రాజ్యాంగ సవరణలతో మరో రెండుపర్యాయాలు అధ్యక్షరేసులో కొనసాగుతారన్నది మాత్రం నిర్వివాదాంశం. •

# నాణ్యత లేని విద్య ప్రపంచ ప్రగతికి ఆటంకం

**సుంకవల్లి సత్తిరాజు**

చదువులు భావి ప్రగతికి వెలుగులు. అక్షరాలు అజ్ఞానానికి విరుగుడు. అక్షరాలు దిద్దవలసిన ప్రాయాన్ని హరించి, విద్యాలయాలకు దూరం చేసి దేశ భవిష్యత్తును అంధకార బంధురం చేసే అమాయకుల, అజ్ఞానుల మానసిక ధోరణిలో మార్పురావాలి. చదువు బతుకు బాటకు తోడు. చదువుకోలేని జీవితాలు చీకటిని స్వాగతించే అజ్ఞానపు అగాధాలు. ఈ ప్రపంచాన్ని శాసించగలిగే సామర్థ్యం కేవలం చదువుతో మాత్రమే సాధ్యం. అలాంటి చదువులను అందరికీ ప్రసాదించాలి. నిరక్షరాస్యత లేని సమాజాన్ని సృష్టించాలి. విద్యారంగం అన్ని రంగాలకు తలమానికం. విద్యారంగం సక్రమంగా ఉంటేనే మిగిలిన రంగాలు బాగుంటాయి. దేశ ప్రగతి సాధ్యపడుతుంది. విద్య వ్యాపారంగా మారిన నేపథ్యంలో విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలి. విజ్ఞానంతోపాటు వివేకాన్ని రంగరించి చదువులు నేర్పాలి. ఉపాధ్యాయులు విద్యావ్యవస్థకు వెన్నెముకలాంటివారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు కృషిచేయాలి. ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమైనది. అలాంటి ఉపాధ్యాయ వృత్తిని అంకిత భావంతో నిర్వర్తించాలి. జ్ఞానం మనిషికి అమూల్యమైన ఆభరణం. జ్ఞానమనే వృక్షానికి సంస్కారమనే చిగురు తొడిగితే, వినయమనే కొమ్మలువిస్తరించి, వివేకమనే పూలుపూస్తే వాటిఫలాలు కూడా అత్యంత మధురంగా ఉంటాయి. జ్ఞానానికి ఆధారం విద్య. విద్యకు వెలుగు క్రమశిక్షణ, చిత్తశుద్ధి, సంకల్పబలం అనే గుణాలు జ్ఞానసముపార్జనకు మూలాధారం. విద్య మానసిక పరివర్తనకు, మానసిక వికాసానికి మార్గం చూపాలి. మానసిక ఎదుగుదల వ్యక్తిత్వానికి దారి తీస్తుంది. నిర్మాణాత్మకమైన ఆలోచనల వలన బాధ్యతాయుతలమైన ప్రవర్తన అలవడుతుంది. సమాజం పట్ల అవగాహన పెరుగుతుంది. దేశభక్తి ఏర్పడుతుంది. పెద్దల పట్ల గౌరవ మర్యాదలు ప్రదర్శించడం, ఇతరుల మనోభావాలను గౌరవించడం, నిజమైన ప్రతిభకు గుర్తింపునివ్వడం, ఆత్మాభిమానంతో జీవించడం వంటి లక్షణాలను పెంపొందించడమే నిజమైన వ్యక్తిత్వ వికాసం. అలాంటి వ్యక్తిత్వ వికాసం విద్య వలన సమకూరాలి. పూర్వకాలంలో ఇలాంటి విద్య లభించేది. పూర్వకాలపు విద్యవిలువల ఆధారంగా కొనసాగింది. నాటి సమాజంలో ప్రజలంతా సక్రమ పద్ధతిలో న్యాయం, ధర్మం అనే విలువలతో జీవించేవారు. కాలక్రమంలో ఎన్నో మార్పులు సంభవించాయి. విద్యావిధానంలో అనేక మార్పులు సంతరించుకున్నాయి. విద్య కేవలం ఉపాధికి మాత్రమే పనికొచ్చే ముడి సరుకుగా మారింది. ధనార్జన మాత్రమే ధ్యేయంగా అనేక విద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఏదో రకంగా చదివేసి, బట్టీపట్టేసి, పట్టా సాధించి చిన్నాచితక ఉద్యోగం సంపాదించేసి, అదే జీవిత పరమార్థంగా భావించడం దురదృష్టకరం. స్వదేశంలో జీతాలు చాలక విదేశాలకు పయనమై, అక్కడే ఉన్నత విద్య పేరుతలో పట్టాలు సాధించి, డాలర్ల కోసం పడరాని పాట్లు పడుతున్న వారిని చూస్తున్నాం. అందుకే మనదేశంలోనే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలి. కష్టానికి తగిన వేతనం ఇక్కడే లభించాలి. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ఇది సాధ్యం. ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లోని విద్యా విధానంలోని నాణ్యతా ప్రమాణాలను మన విద్యారంగంలోనెలకొల్పాలి. చదివిన చదువుకు, చేస్తున్న ఉద్యోగాలకు పొంతనలేని పరిస్థితులు నివారించాలి. కష్టపడి చదివిన వారికి కాపీలుకొట్టి డిగ్రీలు సంపాదించిన వారికి వ్యత్యాసం లేకుండాపోతున్న రోజులివి. కళాశాలలకు వెళ్లకుండానే డిగ్రీలుసాధిస్తున్న రోజులివి. ప్రతిభకు, సమర్థతకు విలువలేని ఒక విచిత్రమైన పరిస్థితుల్లో విద్యావిధానం కునారిల్లుతున్నది. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిని నిలువరించకపోతే ప్రమాదకరం. ప్రతిభ లేకుండానే ఒకటి రెండు నెలలు కంప్యూటర్ కోర్సులునేర్చుకుని, నేర్చుకోకపోయినా సర్టిఫికెట్లు సంపాదించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో, అరకొర జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్న వారి జీవితాలను స్పృశించాలి. ప్రతిభఉన్నా లేకపోయినా అంద



రిదీ ఒకటే దారి. ప్రతిభ గల వారిని కుల, మతాలకతీతంగా ప్రోత్సహించాలి. ప్రతిభకు పట్టాభిషేకం జరగాలి. పదవ తరగతి నుండి ప్రతిభనుప్రామాణికంగా తీసుకోవాలి. సత్ప్రవర్తనను కూడా ఉద్యోగాలకు అర్హతగా భావించాలి. విద్యార్థి నడవడికను అంచనా వేయాలి. చదువుతోపాటు పదవ తరగతి నుండి తర్వాతి స్థాయిల్లో ప్రతిభతోపాటు ప్రవర్తన ఆధారంగా కూడా ఉద్యోగ నియామకాలు జరగాలి. ఇలా జరిగినప్పుడే చిన్నతనం నుండి వినయం, వివేకం, సంస్కారం వంటి గుణాలు అలవడతాయి. ఆధునిక ప్రపంచంలో ఇంకా నిరక్షరాస్యత తాండవించడం దురదృష్టకరం. 'యునెస్కో 'వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ పలు దేశాల్లో చాలామంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యత శాతం పెంచడానికి యునెస్కో ప్రయత్నిస్తున్నది. కొవిడ్ మహమ్మారి వలన ఉత్పన్నమైన పరిస్థితులవలన విద్యారంగం సుమారు రెండు సంవత్సరాలు అతలాకుతలమైపోయింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో విద్యారంగాన్ని డిజిటలైజ్ చేసి 'ఇ-లెర్నింగ్‌ను ప్రోత్సహించాలనే ఆలోచన కలిగింది. కొవిడ్ నేర్పిన పాఠాల వలన విద్యారంగంలో పెను మార్పులకు ఒక ముందడుగు పడిందనే చెప్పాలి. పేదలే అధికంగా ఉన్న ప్రపంచంలో ఐరాస లిటరసీ ఇన్ డిజిటల్ వరల్డ్ ఆకాంక్ష ఏమేరకు సహకరిస్తుందో వేచిచూడాలి. ఏదిఏమైనప్పటికీ అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి లింగ, వయోబేధం లేకుండా ప్రతీ ఒక్కరూ అక్షరబాట పట్టాలి. కొన్ని దశాబ్దాల క్రితం వరకు అక్షరాస్యత చాలా మందికి అందని ద్రాక్షలా అగుపించేది. ప్రభుత్వ విద్యాలయాలుఅందుబాటులో ఉన్నా చాలా మంది చదువు పట్ల శ్రద్ధ చూపేవారు కాదు. వ్యవసాయం, చేతివృత్తుల్లో స్థిరపడి కుటుంబాలకు ఆదాయం సమకూర్చే నాటికాలం నాటిపరిస్థితులు నేటికాలంలో లేవు. వర్తమానంలో వ్యవసాయంపట్ల శ్రద్ధచూపే పరిస్థితులు లేవు. అందరూ ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు. దీనికారణంగా అందరికీ ఉద్యోగాలు దొరకడంలేదు. వ్యవసాయం చేయడం, కూలి పనులు చేయడం నామోషీగా మారింది. పల్లెల్లో పనిచేయడానికి ఇష్టపడని యువత అనేక పనులను పట్టణాల్లో చేయడానికి మక్కువ చూపుతున్నారు. 'ఉద్యోగం' అనే పదం అత్యంత ఇష్టదాయకంగా మారింది. అరకొర ఆదాయమైనా ఇష్టపడుతున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఉండడానికి ఇష్టపడడం లేదు. సాఫ్ట్‌వేర్ రంగం యువత ఊహలకు ఊతమిస్తున్నది. చదువులకు, చేసే కొలువలకు సంబంధం లేదు. ప్రతిభకు కొలమానంఏమిటో అర్థం కావడం లేదు. ఇబ్బడిముబ్బడిగా సాఫ్ట్‌వేర్ కంపెనీలు అవతరిస్తున్నాయి. అవి ఎంతకాలం మనుగడ సాగిస్తాయో తెలియక అమాయక యువత తికమకపడుతున్నది. గత కొంతకాలం వరకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఎంతో గౌరవం ఉండేది. ఈ రంగంపట్ల మక్కువ చూపిన జనం నెమ్మదిగా తమ ధోరణి మార్చుకోకతప్పదు. ఏ వృత్తిలో ఉన్నా అందులో గౌరవంగా మనగలగడం నేర్చుకోవాలి. నాణ్యమైన చదువులు నేర్చుకోవాలి. చదువుకు తగ్గ కొలువులు సంపాదించాలి. గ్రామీణ జీవనంపట్ల మక్కువ చూపాలి. కాలుష్యానికి మూల కారణమవుతున్న నగరాల్లో జనసాంద్రత తగ్గించాలి. నగరాలకు వలసలుతగ్గాలి. పల్లెల్లో ఆర్థికవ్యవస్థలను రూపొందించి నగరాలపై ఒత్తిడి తగ్గించాలి. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య, ఆరోగ్యసదుపాయాలు పెరగాలి. పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పల్లె ప్రాంత విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యలభించాలి. ప్రస్తుతం మనదేశంలో కూడా ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరికీ విద్యావకాశాలు లభిస్తున్నాయి. అయినప్పటికీ కొంత మంది నిర్లక్ష్యం, నిర్లిప్తత కారణంగా విద్యకు దూరంగా ఉంటున్న బాలలను గుర్తించి, పాఠశాలలకు పంపించాలి. కొన్ని దేశాల్లో స్త్రీలకు చదువుకునే స్వేచ్ఛ లేదు. మరికొన్ని దేశాల్లో కుటుంబాల ఆర్థికస్తోమత సరిగాలేక, చదువుకునే అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. బాలకార్మికులుగా, వీధిబాలల్లా మిగిలిపోతున్నారు. ఒకవైపు ఇలాంటిపరిస్థితులు తాండవిస్తుంటే మరొకవైపు నాణ్యతలేని విద్యలవలన ఉద్యోగవకాశాలు సన్నగిల్లుతున్నాయి. ప్రతిభ ఉద్యోగ భద్రతకు మూలం. భవిష్యత్తులో అన్ని రంగాలు ప్రైవేటీకరణవైపు మళ్లేసూచనలు కనిపిస్తాయి. సమీప భవిష్యత్తులో ప్రతిభదే అగ్రస్థానం. ఇప్పటినుంచే మనం ఇందుకు సంసిద్ధులం కావాలి. నాణ్యతలేని చదువుల వలన ప్రపంచ ప్రగతి సాధ్యం కాదు. విద్య ప్రాధాన్యతను పెంచే విధంగా సంస్కరణలు రావాలి. •

# సిఎఎ వల్ల ప్రయోజనాలనేకం

సిఎఎ అనేది పొరుగుదేశాల నుంచి హింసించబడుతున్న హిందువుల కోసం ఉద్దేశించబడింది. భారతీయ ముస్లింలు దాని గురించి భయపడాల్సిన అవసరం లేదు. సిఎఎ అనేది పొరుగు దేశాలలో మతపరమైన వివక్షను ఎదుర్కొంటున్న హిందువులకు సురక్షితమైన స్వర్గధామాన్ని అందించడానికి భారత ప్రభుత్వం తీసుకున్న ఒక అవసరమైన చర్య. వారి మాతృభూమిలో ఆశ్రయం పొందేందుకు వారికి అవకాశం కల్పించడం దీని లక్ష్యం. మరోవైపు, భారతీయ ముస్లింలు సిఎఎకి భయపడాల్సిన అవసరంలేదు. ఎందుకంటే ఇది భారతదేశంలోని ఏదైనా నిర్దిష్ట మతం లేదా సమాజాన్ని లక్ష్యంగా చేసుకోదు. వారి మత విశ్వాసాల ఆధారంగా హింసను ఎదుర్కొన్న వారికి పౌరసత్వం ఇవ్వడం, వారు గౌరవంగా, భద్రతతో జీవించగలరని నిర్ధారించడం చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాలలో హిందువులు ఎదుర్కొంటున్న మతపరమైన వివక్ష వారి భారతదేశ వలసకు ముఖ్యమైన కారణం.

సిఎఎ ఈ వాస్తవాన్ని అంగీకరిస్తుంది, వారి హిందూ విశ్వాసం కార ణంగా హింసను అనుభవించిన వారికి పౌరసత్వానికి మార్గాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అలా చేయడంద్వారా, ఈ వ్యక్తుల హక్కులు, శ్రేయస్సును రక్షించాల్సిన అవసరాన్ని ఇది గుర్తిస్తుంది. వారు స్వదేశంగా పిలవగలిగే భారతదేశంలో ఓదార్పు, భద్రతను కనుగొనడానికి వీలు కల్పిస్తుంది. ఉదాహరణకు, పాకిస్థాన్‌లో హిందువుల పట్ల మతపరమైన వివక్షత వలన బలవంతపు మతమార్పి డులు, హింసించడం, విద్య, ఉపాధి అవకాశాలను పరిమితం చేయడం వంటి అనేక రకాలైన హింసకు దారితీసింది. అటువంటి కష్టాలను ఎదుర్కొన్న హిందూవ్యక్తులకు భారతదేశంలో ఆశ్రయం, పౌరసత్వం పొందేందుకు సిఎఎ అవకాశం కల్పిస్తుంది. ఇక్కడ వారు వివక్ష లేదా హింసకు భయపడ కుండా తమ విశ్వాసాన్ని స్వేచ్ఛగా ఆచరించవచ్చు. ఇది వారి సాంస్కృతిక, మతపరమైన గుర్తింపును కాపాడడమే కాకుండా

## ముస్లింలకు భయాలు అనవసరం

అట్టడుగు వర్గాల హక్కులు, శ్రేయస్సును పరిరక్షించడంలో భారతదేశం యొక్క నిబద్ధతను బలపరుస్తుంది. ఏదిఏమైనప్పటికీ, పౌరసత్వ సవరణ చట్టం ముందు అమలులో ఉన్న హక్కులను అతిక్రమించదని గమనించడం ముఖ్యం. అంతేకాకుండా సిఎఎ ఏ విధంగాను భారతీయ పౌరుల చట్టపరమైన, ప్రజాస్వామ్య లేదా లౌకిక హక్కులను అణగదొక్కడానికి ప్రయత్నించదని నొక్కి చెప్పడం చాలా ముఖ్యం. పౌరసత్వ సవరణ చట్టం ద్వారా ఏ దేశం నుండి అయినా విదేశీ పౌరులు భారతీయ పౌరసత్వాన్ని పొందేందుకు సంబంధించిన ప్రస్తుత ఫ్రేమ్‌వర్క్‌లో ఎటువంటి మార్పు ఉండదు, దాని అసలు రూపంలోనే కొనసాగుతుంది.

ప్రపంచ రాజకీయ భౌగోళిక శాస్త్రం, పొరుగు దేశాల జనాభా కూర్పు, ఈ చుట్టుపక్కల వర్గీకృత దేశాలలోని వర్గీకృత వర్గాలకు చెందిన వ్యక్తుల పరిస్థితి లేదా ఉనికి, దైవపరిపాలనా పాలనల పనితీరు వంటి సమగ్ర కారకాలను పరిగణలోకి తీసుకుంటే, పైన పేర్కొన్న కమ్యూనిటీల కోసం ఆశ్రయం పొందేందుకు భారతదేశం మాత్రమే సహేతుకమైన, సహజంగా ఆచరణీయమైన గమ్య స్థానంగా ఉద్భవించింది అని స్పష్టంగా కనిపిస్తుంది. సిఎఎ వేధింపులకు గురైనవారిని చేర్చడం, ఆశ్రయం కల్పించడంపై ఎక్కువ దృష్టి పెడుతుంది. ముస్లింలతో సహా ఇప్పటికే ఉన్న కమ్యూనిటీల హక్కులను రక్షించే చట్టాలు, నిబంధనలను భర్తీ చేయదు. రాజ్యాంగం ముస్లింలను ప్రత్యేక పౌరులుగా పరిగణిస్తున్నంత కాలం వారి ప్రాథమిక హక్కులను ఏ కొత్త చట్టం ఉల్లంఘించదు.

**-అల్తాఫ్ మీర్, పిహెచ్‌డి, జామియా మిలియా ఇస్లామియా**



# దేశ ప్రజలకు ప్రధాని మోడీ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ శనివారం లేఖ రాశారు. అందులో ప్రధానంగా విక్షిత్ భారత్ గురించి ఆయన ప్రస్తావించారు. భారతదేశ భవిష్యతును 'విక్షిత్ భారత్' (అభివృద్ధిచెందిన భారతదేశం)గా పునర్ని ర్మించడంలో పౌరులు చురుగ్గా పాల్గొనాలని మోడీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజా స్వామ్యం గొప్పతనాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రగతిశీల దేశం కోసం పౌరుల మద్దతు ఎంత ముఖ్యమో ఆయన గుర్తు చేశారు.

'ప్రభుత్వ విధానపర నిర్ణయాల్లో పౌరులు తమ ఆలోచనలు, సూచనలు పంచుకోవాలి. అభివృద్ధి చెందిన భారత్ సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రజలు ముందుకురావాలి. గడిచిన 10 యేళ్లలో బిజెపి సర్కార్ ఎన్నో అభివృద్ధి పథకాలను చేపట్టింది. ఎన్నో మైలురాళ్లను చేరుకుంది. నిరుపేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. తద్వారా ఆయా వర్గాల ప్రజల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. దేశ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ముచేయను. సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుతూ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాం. జిఎస్టీ అమలు, ట్రిపుల్ తలాక్ వ్యతిరేక చట్టాలు, ఆర్టికల్ 270 రద్దు, నారీ శక్తి బంధన్ వంటి అనేక చట్టాలు తీసుకొచ్చాం. తద్వారా మహిళల సాధికారితకు పెద్దపీట వేశాం. ఉగ్రవాదం. నక్సలిజాన్ని తగ్గించగలిగాం' అని మోడీఆ లేఖలో పేర్కొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు బెయిల్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శనివారం నాడు బెయిల్ ఇచ్చింది. ఎనిమిదిసార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకపోవడంతో ఇడి అధికారులు కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీంతో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేసి శనివారం నాడు కోర్టులో విచారణకు హాజరు కావాలని కోరింది. కోర్టు ఆదేశాల మేరకు కేజ్రీవాల్ శనివారం ఉదయం 11 గంటల సమయంలో రౌస్ అవెన్యూ కోర్టులో హాజరయ్యారు. అనంతరం ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కేజ్రీవాల్‌కు 15 వేల రూపాయల బెయిల్ బాండ్, లక్ష రూపాయల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. అనంతరం కేజ్రీవాల్ న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి వెళ్లిపోయారు. కాగా కేజ్రీవాల్‌పై ఇడి తరపు న్యాయవాదులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ కేసులో నిందితులుగా వున్న ఆప్ నేతలతో కేజ్రీవాల్ ఇప్పటికీ టచ్‌లోనే వున్నారని, ఢిల్లీ మద్యం పాలసీలో జరిగిన కుంభకోణం విషయం అంతా ఆయనకు తెలిసే జరిగిందని వారు వాదించారు.



# 'పిఎం సూర్యఘర్' నెలలోనే కోటి దాటిన రిజిస్ట్రేషన్లు

**న్యూఢిల్లీ, మార్చి 16:** సౌరవిద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి, పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి కేంద్రం ఇటీవల శ్రీకారంచుట్టింది. దీని ద్వారా కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్ అందచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కోసం నమోదు చేసుకున్న కుటుంబాల సంఖ్య ఇప్పటికే కోటి దాటిందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. ఒక నెలలోనే ఈ స్థాయి స్పందన లభించిందని, ఇదొక అద్భుతమైన వార్త అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. సూర్యఘర్ పథకానికి దేశవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు వెల్లువెత్తుతున్నాయి. అస్సాం, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్‌లలో 5 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి అని ప్రధాని మోడీ చెప్పారు. ఈ పథకం విద్యుత్ ఉత్పత్తితో పాటు కరెంట్ బిల్లులు గణనీయంగా తగ్గుముఖం పట్టేందుకు దోహదపడుతుంది. ఇటువంటి పర్యావరణహిత చర్యలు భూగ్రహంపై జీవన పరిస్థితులు మరింత మెరుగయ్యేందుకు తోడ్పడతాయి అని తెలిపారు. ఇంతవరకు నమోదు చేసుకోనివారు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# కెనడాలో భారత సంతతి కుటుంబం అనుమానాస్పద మృతి

**ఒటావా, మార్చి 16:** కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌లో భారతసంతతికి చెందిన దంపతులు, వారి కుమార్తె అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. ఈ నెల 7న బ్రాంప్టన్ లోని వారి నివాసంలో మంటలు చెలరేగి సజీవ దహనమయ్యారు.

దీంతో గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు పోలీసులు పరీక్షలు జరిపారు. మృతులను భారత సంతతికి చెందిన రాజీవ్ వరికూ (51), అతని భార్య శిల్ప కొత్త (47) వారి కుమార్తె మహెక్ వరికూ (16)గా నిర్ధారించారు. ఈ ఘటనపై అగ్నిమాపకదళం అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఏ దశలో ఎక్కడెక్కడ పోలింగ్!



## మొదటి రెండు విడతల్లో 34 రాష్ట్రాలు

**న్యూఢిల్లీ, మార్చి 16:** మొదటి విడత లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 21 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 19వ తేదీ జరిగే పోలింగ్ తర్వాత ఫలితాలు మాత్రం జూన్ నాల్గవ తేదీనే విడుదలవుతాయి. ఎన్నికల్లో కండబలం, సొమ్ముల ప్రభావం, తప్పుడుప్రచారం,ఎన్నికల నైతిక నియమావళి ఉల్లంఘన వంటి వాటిపై కఠిన చర్యలుంటాయి. మొట్టమొదటిసారిగా 85 ఏళ్లకుపైబడిన వారికి 45శాతం వైకల్యం ఉన్నవారు ఇంటినుంచే ఓటుహక్కు వినియోగించుకోవచ్చు. 2019 ఎన్నికల్లో బిజెపికి 303 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీకేవలం 52 స్థానాలతోనే సరిపెట్టుకుంది. మొత్తం ఏడుదశల్లోను పోలింగ్ జరిగే రాష్ట్రాలు మూడున్నాయి. అవి ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలని ఎన్నికల సంఘం ప్రకటించింది. రెండో విడతలో 13 రాష్ట్రాల్లోని 89 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ఏప్రిల్ 26వ తేదీ జరుగుతుంది. ఫలితాలు మాత్రం ఒకేరోజు అంటే జూన్ నాల్గవ తేదీ వెల్లడవుతాయి. గత ఎన్నికల్లో ఈరాష్ట్రాల్లో 67శాతానికిపైగా పోలింగ్ జరిగింది. సుమారు 61.5 కోట్లమంది దేశవ్యాప్తంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు.

**నాలుగో విడతలో 96 నియోజకవర్గాలకు పోలింగ్**

లోక్‌సభకు జరిగే ఏడుదశల పోలింగ్‌లో నాలుగోదశకు పది రాష్ట్రాల్లోని 96 నియోజకవర్గాలను కేటాయించారు. యధావిధిగా ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీయే జరుగుతుంది. ఏడుదశల పోలింగ్ జూన్ ఒకటవ తేదీతో ముగుస్తుంది. మే 13వ తేదీ జరిగే నాలుగోదశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్‌లోని కొన్ని ప్రాంతాలు, జార్ఖండ్, మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలుంటాయి. జమ్ముకాశ్మీర్‌లో ఉన్న ఐదు స్థానాల్లో ఒకస్థానానికి నాలుగోదశలో పోలింగ్ జరుగుతుంది. నాలుగో దశకు గజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీ విడుదలవుతుంది. నామినేషన్ల స్వీకరణ 25వ తేదీనుంచి ప్రారంభం అవుతుంది. పరిశీలన ఏప్రిల్ 26వ తేదీ, ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ ఉంటుంది. మే 13వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీ జరుగుతుండగా మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ ఆరవతేదీ ముగుస్తుంది. ఇదేదశలో ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకేదశలో పోలింగ్ ముగుస్తుంది. ఒడిశాకు మాత్రం మొదటి విడతపోలింగ్ 13వ తేదీ జరుగుతుంది.

**ఐదారు దశల్లో మొత్తం 17 రాష్ట్రాల్లో పోలింగ్**

దేశంలో ఏడు విడతలుగా జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఐదో దశకు ఎనిమిది రాష్ట్రాలపరిధిలోని 49 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. కొన్ని కేంద్రపాలిత ప్రాంతాల్లోకూడా పోలింగ్ జరుగుతుంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, జర్ఖాండ్, కేంద్రపాలితప్రాంతం లడక్‌లో ఈ పోలింగ్ ఝరుగుతుంది.మే 3వ తేదీ నామినేషన్లకు చివరితేదీగా ఉంటుంది. ఇక ఆరో విడతలోజరిగే ఎన్నికల్లో ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల నియోజకవర్గాలుంటాయి. మే 25వ తేదీ జరిగే ఆరో విడతలో ఢిల్లీలోని ఏడుస్థానాలు, హర్యానాలోని పది స్థానాలు పోలింగ్‌కు వెళతాయి. ఈరెండు రాష్ట్రాలతోపాటు మొత్తం ఏడురాష్ట్రాలు మే 25వ తేదీపోలింగ్‌కు వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బెంగాల్, బీహార్‌రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఆరోదశలో బీహార్‌లో 40 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లో 14, బెంగాల్‌లో ఎనిమిది స్థానాలు పోలింగ్‌కువస్తున్నాయి. ఒడిశాలో ఆరు, జార్ఖండ్‌లో నాలుగు సీట్లకు కూడా ఈ దశలోనే పోలింగ్ జరుగుతుంది. ఈరాష్ట్రాలకు మే 13నుంచి జరిగే పోలింగ్ నాలుగుదశల్లోను కొనసాగుతుంది. గత ఎన్నికల్లో ఢిల్లీ, హర్యానాల్లో బిజెపి క్లీన్‌స్వీప్‌చేసింది. ఇండియా కూటమి పార్టీలు కాంగ్రెస్, ఆప్ పార్టీలు ఈ ఎన్నికల్లో సీట్ల వాటాలు కేటాయింపుచేసుకుని సమిష్టిగా పోరాడుతున్నాయి. ఢిల్లీలో ఆప్ నాలుగు, హర్యానాలో ఒకటి, కాంగ్రెస్ ఇతర స్థానాలకు పోటీలో ఉన్నాయి. నామినేషన్లకు చివరి తేదీ మే ఆరుకాగా మే 9వ తేదీ ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అన్ని స్థానాలకు లెక్కింపు జూన్4వ తేదీనే ఉంటుంది. సార్వత్రిక ఎన్నికలకు ఏడోదశలో మొత్తం 57 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ ఒకటవ తేదీ చివరిదశ పోలింగ్ జరుగుతుంటే నాల్గవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని 59 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. యధావిధిగా జూన్ ఒకటవ తేదీనే ఓట్లలెక్కింపుజరుగుతంది. ఈ మూడు రాష్ట్రాల్లోని లోక్‌సభ నియోజకవర్గాలు అన్ని దశల్లోను పోలింగ్‌కు వస్తున్నాయి.

# ఏడుదశల్లోనూ ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు




## ఏడు రాష్ట్రాల్లో 26 స్థానాలకు బైపోల్

**న్యూఢిల్లీ, మార్చి 16:** సార్వత్రిక ఎన్నికలతోపాటే దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో ఖాళీ అయిన 26 అసెంబ్లీ స్థానాలకు కూడా ఎన్నికల సంఘం ఉప ఎన్నికలు నిర్వహిస్తోంది. తెలంగాణలోని కంటోన్మెంట్ స్థానానికి మే 13వ తేదీ ఎన్నిక జరుగుతుంది. మొత్తం ఏడుదశల్లోను ఈ రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. బీహార్‌లోని ఎస్సీ అగియాన్, గుజరాత్‌లోని విజాపూర్; ఖంభాట్, వాఘోడియా, మనవదర్, పోర్బందర్‌స్థానాలు, హర్యానాలోని కర్నాల్, జార్ఖండ్‌లోని గండే, మహారాష్ట్రలోని అకోలా వెస్ట్, త్రిపురలో రామ్‌నగర్,ఉత్తరప్రదేశ్‌లోని దాద్రౌల్, లక్నో ఈస్ట్, జైన్సారి, ఎస్టీస్థానం దుధి, పశ్చిమబెంగాల్‌లోని భగవాన్‌గోలా, బారానగర్, తెలంగాణలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్, హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల, లాహౌల్, స్పిటి ఎస్టీస్థానాలు, సుజన్‌పూర్, బర్సార్, గాగ్రెత్, కుట్లేహార్, రాజస్థాన్‌లోని బాగిడోనా ఎస్టీస్థానం, కర్ణాటకలోని ఎస్టీ షోరాపూర్; తమిలనాడులోని విలవన్‌కోడ్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి.

ఇక లోక్‌సభతోపాటే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఆరుణాచల్‌ప్రదేశ్,సిక్కింగ్‌లకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఒడిశాలో నాలుగుదశల్లోను, అరుణాచల్, సిక్కింలలో ఒకేదశలోపోలింగ్ నిర్వహిస్తున్నారు. ఒడిశాలో మొత్తం 147 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇక్కడ మే 13, 20, 25,జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరుగుతాయి. 60 స్థానాలున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏప్రిల్ 19న ఒకేదశలో జరుగుతుంది. బిజెపి నేషనల్ పీపుల్స్ పార్టీ, స్వతంత్రుడితో కూడిన ఎన్డీయే కూటమి పాలనసాగుతోంది. సిక్కింలో మొత్తం 32అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈరాష్ట్రంలోనూ ఏప్రిల్ 19న ఒకేదశలో ఎన్నికలు జరుగుతాయి. బిజెపి, సిక్కింక్రాంతికారి మోర్చాలతో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీస్థానాలు, 25 లోక్‌సభ స్థానాలకు ఒకదశలో అంటే మే 13వ తేదీ ఎన్నికలు జరుగుతున్నాయి.

# కేట్ మిడిల్టన్ అదృశ్యం వేళ..

## బ్రిటన్ యువరాజు విలియం సంబంధంపై మళ్లీ కథనాలు



**లండన్, మార్చి 16:** బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. తాజా కథనాల్లో వినిపిస్తోన్న పేరు సారా రోజ్ హాంద్బరీ. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో ఆమె జన్మించారు. దాంతో ఆమెకు విలియం, కేట్‌తో సాన్నిహిత్యం ఉంది. చేరువలోనే వారి నివాసాలు కూడా ఉంటాయని మీడియా కథనాలు వెల్లడించాయి. విలియం, సారా మధ్య అఫైర్ ఉందని తొలిసారి 2019లో వదంతులొచ్చాయి.

తాజాగా ఒక టాక్‌షోలో కమెడియన్ స్టీఫెన్ కోల్బర్ట్ చేసిన జోక్‌తో వారి బంధం మరోసారి చర్చకు దారితీసింది. 'కేట్' అదృశ్యంతో ఈ రాజ్యం అల్లకల్లోలమవుతోంది. కొందరు నెట్‌జన్లు ఇందుకు విలియం అఫైర్ కారణమని భావిస్తున్నారు.

ఆ మహిళ ఎవరో మీ అందరికీ తెలుసను కుంటున్నాను' అంటూ గతంలో వచ్చిన వార్తలను స్టీఫెన్ కోల్బర్ట్ ప్రస్తావించారు. అనారోగ్యం వల్ల కేట్ శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో వెల్లడించింది. ఈ తర్వాత నుంచి ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో అనేక వదంతులు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే బ్రిటన్‌లో మాతీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెన్సింగ్టన్ ప్యాలెస్ ఓ ఫొటో విడుదల చేసింది. అది గందరగోళానికి దారితీసిన సంగతి తెలిసిందే.

# జమ్ము-కాశ్మీర్‌కు లోక్‌సభ మాత్రమే

## అసెంబ్లీ ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా జరుపుతాం: సిఇసి



**శ్రీనగర్, మార్చి 16:** దేశంలోని ఇతర రాష్ట్రాలకు భిన్నంగా జమ్ముకాశ్మీర్‌లోపరిస్థితులు ఉన్నందున లోక్‌సభ, అసెంబ్లీకి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించబోమని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రపతిపాలనలో జమ్ముకాశ్మీర్‌లో ఆరేళ్లుగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించలేదు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈ ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని సిఇసి రాజీవ్‌కుమార్‌చెప్పారు. ప్రస్తుతం జమ్ముకాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు ఐదుదశల్లో జరుగుతాయన్నారు. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే ఏడు, మే 13, మే 20 తేదీల్లో ఐదు విడతల పోలింగ్ జరుగుతుందన్నారు. అసెంబ్లీతో కూడిన కేంద్రపాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో ఐదు లోక్‌సభ స్థానాలు, లడఖ్‌లో ఒక ఎంపి స్థానం ఉన్నాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు విడతలుగాజరగనున్నాయి. ఏప్రిల్ 19న ప్రారంభం అయి జూన్ ఒకటవ తేదీతో ముగుస్తాయి. కాగా జమ్ముకాశ్మీర్‌లోని ఐదు స్థానాలను ఐదు విడతలపోలింగ్‌లో చేర్చి సమస్యాత్మకం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎన్నికల కమిషనర్ వివరించారు.

# చెప్పిందే చెప్పే చెత్త రికార్డు మీది

## పాక్‌ను ఎండగట్టిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 16:** అంతర్జాతీయ వేదికగా దాయాదిదేశం పాకిస్థాన్ తీరును భారత్ ఎండ గట్టింది. చెప్పిందే చెప్పే చెత్త రికార్డు ఆ దేశం సొంతమని విసుగు ప్రదర్శించింది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో అయోధ్య రామాలయం, సిఎఎ గురించి ఆ దేశ రాయబారి లేవనెత్తిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. యూఎన్‌జిఎలో జరిగిన ప్లీనరీ సమావేశంలో పాకిస్తాన్ అంబాసిడర్ మునిర్ అక్రమ్ మాట్లాడుతూ అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట, ఇటీవల అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం గురించి ప్రస్తావించారు. దీనిపై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ స్పందించారు.

'నా దేశానికి సంబంధించిన విషయాలపై ఈ ప్రతినిధి బృందం సంకుచిత, తపుదోవ పట్టించే దృక్ప థాన్ని కలిగి ఉండటం దురదృష్టకరం. అలాగే ఈ జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ స్థాయి కలిగిన లోతైన అంశాల గురించి పరిగణిస్తుంటే మీ దగ్గర నుంచి భిన్నమైన వైఖరి కనిపిస్తోంది. ఎప్పుడూ చెప్పిందే చెప్పే చెత్త రికార్డు కలిగిన ఆ దేశ ప్రతినిధి బృందం ప్రపంచం పురోగమిస్తున్న తరుణంలో స్తబ్దుగా ఉండటం విచారకరం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఈ యేడాది జనరిలో అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం జరిగింది. మరోవైపు రెండు రోజుల క్రితం సిఎఎ విధివిధానాలపై కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సిఎఎ 2019ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే కొద్దిరోజుల క్రితంకూడా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో జమ్ముకాశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాదికి మనదేశం గట్టిగా బుద్ధి చెప్పింది. ఉగ్రదాడులతో పారిన రక్తంతో వారి చేతులు తడిసిపోయాయని న్యూఢిల్లీ మండి పడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు వారికి లేదని మరోసారి గట్టిగా హెచ్చరించిన సంగతి తెలిసిందే.

# ఎన్నికల బాండ్లపై ఏడుపెందుకు? లెక్కలు చూడండి..

## విపక్షాలకు అమిత్‌షా కౌంటర్

**న్యూఢిల్లీ, మార్చి 16:** రాజకీయాల్లో నల్లధన ప్రభావాన్ని అరికట్టేందుకే ఎన్నికల బాండ్ల పథకాన్ని తీసుకొచ్చామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. దీనిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము పూర్తిగా గౌరవిస్తామన్నారు. అయితే దీన్ని రద్దుచేయడానికి బదులుగా మెరుగుపరిచే అవకాశమిస్తే బాగుండేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇండియాటుడే నిర్వహించిన కాంక్లేవ్‌లో మాట్లాడుతూ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల బాండ్ల పథకం ఓ కుంభకోణం అంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు హోంమంత్రి గట్టిగా బదులిచ్చారు. ఈ పథకంలో మా పార్టీ లబ్ధి పొందిందని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. మొత్తం రూ.20వేల కోట్ల ఎన్నికల బాండ్లలో బిజెపికి దాదాపు రూ.6 వేల కోట్లు వచ్చాయి. మరి మిగతా నిధులన్నీ ఎక్కడికి వెళ్లాయి? టిఎంసికి రూ.1600 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.1400కోట్లు, ఇలా మిగతా పార్టీలకు కూడా అందాయి. పార్లమెంట్‌లో 303 మంది ఎంపీలున్న మా పార్టీకి రూ.6 వేల కోట్లు వస్తే 242మంది ఎంపీలున్న విపక్షాలకు రూ.14వేల కోట్లు దక్కాయి. మరి ఈ ఏడుపు ఎందుకు? బాండ్లపై ఒకసారి లెక్కలన్నీ తేలితే ప్రతిపక్షాలు ప్రజలకు ముఖం చూపించలేవు అని అమిత్ షా మండిపడ్డారు. ఎన్నికల బాండ్ల రద్దుతో రాజకీయాల్లోకి మళ్లీ నల్లధన ప్రవాహం మొదలయ్యే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బాండ్లతో నగదు నేరుగా దాతల ఖాతాల్లో నుంచి పార్టీల బ్యాంకు ఖాతాలకు చేరింది. ఇందులో ఎలాంటి రహస్య సమాచారం లేదు. కాంగ్రెస్ తమ విరాళాలను నగదు రూపంలో తీసుకోవాలని అనుకుంటోంది. ఎందుకంటే ఎవరైనా వారికి రూ.1100 ఇస్తే అందులో నుంచి రూ.100 పార్టీకి జమచేసి మిగతా రూ.1000ని నాయకులు జేబుల్లో వేసుకుంటారు.

గత కొన్నేళ్లుగా ఆ పార్టీలో ఇదే జరుగుతోందిఅని షా దుయ్యబట్టారు. ఈ సంద ర్భంగా జమిలి ఎన్నికల అంశాన్ని ప్రస్తావిం చారు. దేశంలో పలుమార్లు వివిధ ఎన్నికలు జరగడం వల్ల పోలింగ్‌పై భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక కోడ్ అమలుతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోంది. వీటికి ఒకే దేశం, ఒకే ఎన్నికనే సరైన పరిష్కారం. ఇది అమల్లోకి వస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది అని కేంద్ర మంత్రి వెల్లడించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370కి పైగా సీట్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# సముద్రపు దొంగల ఆటకట్టించిన భారత్ నేవీ

**న్యూఢిల్లీ, మార్చి 16:** భారత నేవీ మరోసారి సముద్రపు దొంగల ఆటలు సాగనివ్వలేదు. తమ ప్రాంతం ద్వారా ప్రయాణించే నౌకలను దోచుకునేందుకు వారు చేసిన యత్నాలను అడ్డుకుంది. ఈ క్రమంలో భారత బలగాల వైపు పైరెట్లు కాల్పులు జరిపారు. దీనికి సంబంధించిన దృశ్యాలను నౌకాదళం ఎక్స్ వేదికగా షేర్ చేసింది. గత యేడాది డిసెంబర్‌లో ఒక నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. ఇతర దేశాలనౌకలను దోచుకునేందుకు దానిని ఉపయోగిస్తున్నారని భారత నేవీ గుర్తించింది. ఈ క్రమంలోనే వారున్న ఆ షిప్‌ను అడ్డగించింది. ఆత్మరక్షణ, దోపిడీకి వ్యతిరేకంగా అంతర్జాతీయ చట్టాల ప్రకారం వారిపై చర్యలు తీసుకున్నామని చెప్పింది. ఈ క్రమంలో కొందరు పైరెట్లు ఆ నౌక డెక్‌పైకి వచ్చి కాల్పులకు తెగబడ్డారు. వెంటనే లొంగిపోవాలని, ఎవరైనా పౌరులు బందీలుగా ఉంటే విడిచిపెట్టాలని తాము హెచ్చరించినట్లు పేర్కొంది.

తాము సముద్ర భద్రతకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. ఇటీవల హిందూ మహాసముద్రంలో సముద్రపు దొంగలు రెచ్చి పోయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ జెండాతో ఉన్న ఓ కార్గో నౌకను హైజాక్ చేశారు. ఈ నౌక హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా సముద్రపు దొంగలు అందులోకి చొరబడ్డారు. ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి నౌకను తమ నియంత్రణలోకి తీసుకున్నారు.

వార్త, హైదరాబాద్, ఆదివారం 17, మార్చి 2024

# బిఆర్ఎస్ పాలనలో ప్రజాసమస్యలు నిర్లక్ష్యం



సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకొని పార్టీ కండువా కప్పుతున్న మంత్రి కొండా సురేఖ

## వందరోజుల్లో హామీలన్నీ అమలుచేసిన కాంగ్రెస్

### కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎంపి పసునూరి దయాకర్‌కు కండువా కప్పి ఆహ్వానించిన కొండా సురేఖ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్షంగా వ్యవహరించారు ప్రజలకు ఏదైనా కష్టం వస్తే ఎక్కడ చెప్పుకోవాలో తెలియని పరిస్థితి తెలంగాణలో ఉండేదని రాష్ట్ర అటవీ పర్యాటకశాఖ మంత్రి కొండసురేఖ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్‌ను చేర్చుకొని కండువా కప్పి సత్కరించారు. ఈ సందర్బంగా కొండ సురేఖ మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యులకు అందుబాటులో ఉందని వందరోజుల్లో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అంశాలను పూర్తిగా అమలు పరిచామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు గాంధీభవన్‌లో పసునూరి దయాకర్‌ను చేర్చుకున్నామని ఆమెతెలిపారు. ఆయన పార్టీలోకి రావడం మంచి పరిణామన అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని ఆమె అన్నారు.

గత పాలకులు అభివృద్ధిపేరిట విధ్వంసం సృష్టించారిన ఆయన అన్నారు. ఎంపి పసునూరి దయాకర్ మాట్లాడుతూ గత 23 ఏండ్ల నుంచి ఉద్యంలో కార్యకర్తగా పనిచేశాను రెండుసార్లు ఎంపిగా గెలిచాను రానురాను ఉద్యమంలో మార్పు జరిగింది. మంత్రి కొండ సురేఖ క్రమశిక్షణగల కార్యకర్తగా పనిచేశాను అని ఆయన తెలిపారు. కెసిఆర్ ఉద్యమంలో పనిచేయని కడియం శ్రీహరి కూతరురుక టికెట్ ఇచ్చారు. వరంగల్‌లో దయాకర్‌రావు, కడియం శ్రీహరి బిఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించారని ఆయన ఆరోపించారు. ఎంపిగా నాకు ప్రోటోకాల్ కుడా ఇవ్వకుండా అవమానం చేసేవారి ఆయన ఆవేదన చెందారు. నాకు సమాచారం ఇవ్వకుండా పార్టీ మీటింగ్ పెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో 30ఏళ్ళఅనుబంధంతో ఉన్నానని ఆయన తెలిపారు. ఆయన ముఖ్యమంత్రిగా ప్రజాపాలన అందిస్తున్నారు.

రేవంత్ నాయకత్వంలో తెలం గాణ పునర్నిర్మాణం అవుతుందని ఆయనతెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షి మాట్లాడుతూ కాంగ్రెస్ సంస్థాగత అభివృద్ధికి దయాకర్ రాక దోహదం చేస్తుందని అన్నారు. తెలంగాణలో రాజకీయ పునరేకీకరణజరుగుతుందని ఆమె అభిప్రాయ పడ్డారు.

## ఇడి అరెస్టు చేస్తే ధర్నాలెందుకు?

### ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఢిల్లీ మద్యం కేసుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధం ఇక్కడ ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టడ మేంటని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు విషయంలో శనివారం ఆర్‌అండ్‌బి మంత్రి స్పందిస్తూ గతంలో చంద్రబాబు ఆరెస్టు సందర్భంగా జరిగిన ధర్నాలను,ర్యాలీను అడ్డుకున్న వ్యక్తులే ఇవ్వాల ధర్నాలకు పిలుపు ఇవ్వడం విడ్డూరం అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ జరిగిన విషయాలకు హైదరాబాద్‌లో ధర్నాలెందుకని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులు ఇవ్వాల ఢిల్లో ఇడి అధికారులు ప్రశ్నిస్తుంటే తెలంగాణలో ధర్నాలు చేయమని ఎందుకు పిలుస్తున్నారని ఆయన అన్నారు., ప్రాజెక్టులలో సంపాదించిన అక్రమసంపాదనతో కార్యకర్తలను ఫ్లైట్‌లు బుక్‌చేసి ఢిల్లీకి తీసుకొని వెళ్ళండి అక్కడ ధర్నాలు చేసుకోండి అక్కడ ఆమరణ నిరాహారదీక్షలు చేసుకోండి అని ఆయన అన్నారు. ఎవడొస్తారో రా చూసుకొందా అని తొడకొట్టి ఇప్పుడు అమాయక కార్యకర్తలనురోడ్లపైకి తేవడం బాధకరం అని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పాలనలో సంక్షేమం వెల్లివిరిసి ఇప్పుడిపుడే జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని మళ్లీ మీ కుటిల రాజకీయాలకోసం ప్రజలను ఇబ్బందిపెట్టకండి అని ఆయన అన్నారు. జగన్‌తో కుమ్మక్కై నీళ్ళు ఆయనకు ఇవ్వడంవల్ల ఈరోజు ప్రాజెక్టులన్నీ ఎండిపోయాయి అని కొమటిరెడ్డి వెంకటరెడ్డి నిందించారు.

## తెలంగాణ సచివాలయానికి జాతీయ అవార్డు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అత్యుత్తమ భద్రతా ప్రమాణాలుపాటించిన భవనంగా తెలంగాణ రాష్ట్ర సచివాలయం గుర్తింపు సాధించింది. గత ఏడాది ఎలాంటి ప్రమాదాలు జరగని, అత్యుత్తమ భద్రతా ప్రమాణాలు పాటించిన మెగా ప్రాజెక్టుగా సచివాలయానికి అవార్డు లభించింది. ఈ మేరకు దీనికి సంబంధి నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ సేఫ్టీ అవార్డు-2023కు తెలంగాణ సచివాలయాన్ని ఎంపిక చేసింది. హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందచేసింది. రోడ్లు, భవనాల శాఖ ఈఎన్సీ గణపతిరెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.

## కెటిఆర్‌పై ఫిర్యాదు చేయని ఇడి అధికారులు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో శుక్రవారం బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను అరెస్టు చేసిన సందర్బంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ వాదనలకు దిగిన విషయమై ఆగ్రహం వ్యక్తం చేసిన ఈడీ అధికారులు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పినా పోలీసులకు మాత్రం ఎలాంటి ఫిర్యాదు అందలేదు. జూబ్లీహిల్స్‌లోని కవిత ఇంట్లో శుక్రవారం సాయంత్రం ఈ ఘటన జరగడం తెలిసిందే. సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగా కవితను ఎలా అరెస్టు చేస్తా రని కెటిఆర్ ఈడీ అధికారులను ప్రశ్నించడం తెలిసిందే. దీంతో పాటు ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారని వారితో వాదనలకు దిగడం విదితమే. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఈడీ జాయింట్ డైరక్టర్ భానుప్రియ మీనా నిబధనలు మాకు చెప్పకండి, అసలు మీరు లోపలికి ఎలా వచ్చారు, ఎందుకు వచ్చారు, ఎవరు అను మతించారు. ఒక క్రిమినల్‌కు సోదరుడు మీరు...అంటు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు మీరు వెంటనే వెళ్లిపోండి, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం అని చెప్పారు. ఇదంతా మీడియాలో ప్రముఖంగా వచ్చింది. దీంతో ఈడీ అధికారులు కెటిఆర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని వార్తలు వచ్చాయి. దీనిపై శనివారం నాడు మీడియా ప్ర తినిధులు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో వాకబు చేయగా ఈడీ అధికారుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## పంట రుణాల లక్ష్యంలో వంద శాతం అధిగమించాలి

### వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** పంట రుణాల లక్ష్యాలను వంద శాతం అధిగమించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఏటా లక్ష్యాలు ఘనంగా ఉంటున్నా, వాటిని పూర్తి చేయడంలో బ్యాంకులు వైఫల్యం చెందుతు న్నాయన్నారు. హైదరాబాద్‌లో 2024-25 పంట కాలానికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌పై శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది 73,439 కోట్ల రూపాయల మేర రుణాలు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకోగా, డిసెంబరు నెలాఖరుకు 67.4 శాతం మాత్రమే 49,501 కోట్ల రూపాయలను మాత్రమే మంజూరు చేశాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. వచ్చే ఖరీఫ్ కాలానికి వంద శాతం లక్ష్యాలను చేరే విధంగా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ పంటలకు గత ఐదేళ్ల నుండి అంద చేస్తున్న పంట రుణ పరిమితులు, జిల్లాల నుండి వచ్చిన ప్రతిపాదనలను ప్రాతిపదికగా తీసుకోవాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్థక శాఖలక సంబంధించి 9, మత్స్య శాఖకు 10 రకాల కార్యకలపాలకు రుణ పరిమితులు ప్రతిపాదించడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందనరావుతో పాటు, వ్యవసాయ, సహకార, ఉద్యాన, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్

## లిక్కర్‌స్కాం కేసు.. కవిత అరెస్టుతో బిజెపికి ఎలాంటి సంబంధం లేదు

### రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి) మార్చి 16, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత అరెస్టుకు బిజెపికి ఎలాంటి సంబంధం లేదని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. యేడాదికాలంగా ఇడి ఈ కేసులో దర్యాప్తు జరుపుతోందని, ఢిల్లీప్రభుత్వంలోని పెద్దలపై ఈ కేసులో అనేక ఆరో పణలు వచ్చాయని, ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గత కొన్నేళ్ల నుంచి జైలులోనే ఉన్నారని, లిక్కం స్కాం కేసులో కవితకు సంబంధం ఉందో లేదా ఆవిడే చెప్పాలని లక్ష్మణ్ అన్నా రు. శనివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా, ఆధారాలతో కవితను అరెస్టు చేస్తే దానిని రాజకీ యానికి ముడి పెడుతున్నారన్నారు. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, తప్పు చేసిన వారు ముఖ్యమంత్రైనా, కుటుంబ సభ్యులైనా శిక్షార్హులేనని స్పష్టం చేశారు. కోర్టులో తమ వాదన చెప్పుకునే అవకాశం కవితకు ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ప్రజల ఆస్తులను దోచుకున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీ అవినీ తికి బిఆర్ఎస్ నేతలు పాల్పడ్డారని చెప్పారు. కాంగ్రెస్ కూడా అవినీతి పార్టీనే అంటూ విమర్శలు గుప్పించారు. డాక్టర్ కె.లక్ష్మణ్ వెంట కార్పొరేటర్ చారి, బిజెపి నేత టి.నవీన్ ముదిరాజ్, జివి.గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీలాంచ్ పేరిట అమాయకులకు రూ.80 కోట్ల టోకరా



సిసిఎస్‌కు చిక్కిన చీటర్ బిల్డర్లు

### సిసిఎస్‌కు చిక్కిన చీటర్ బిల్డర్లు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రీ లాంచ్ పేరిట అమాయకులకు టోక రా వేస్తున్న బిల్డర్ల పరంపర కొనసాగుతూనే వుంది. ఇప్పటికే పలు మోసకారి రియల్ ఎస్టేట్ కంపెనీల నిర్వాహకులు ఈ తరహాలో మోసం చేసి అరెస్టవగా తా జాగా మరో మోసకారి సంస్థ యజమానులు అరెస్ట య్యారు. సిసిఎస్ డిసిపి శ్వేతారెడ్డి దీనికి సంబంధించిన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు.

శివార్లలోని శామీర్‌పేట్‌లో హ్యాపీ హోమ్స్ భువన్‌తేజ్ ఇన్‌ఫ్రా పేరిట జూబ్లీహిల్స్‌కు మాన్షన్ అపార్ట్ మెంట్స్‌లో నివసించే జెర్రిపోతుల ఫణి భూషణ్ రావు (50), అతని సమీప బంధువు రాజ్‌కుమార్ (27)లు ఓ సంస్థను ఏర్పాటు చేశారు.

మూడేళ్ల క్రితం దీనిని స్థాపించి ప్రీ లాంచ్ స్కీం కింద 300 మంది అమాయకుల నుంచి 80 కోట్ల రూపాయలు వసూలు చేసి బిచాణా ఎత్తి వేశారు. దీనిపై బాధితులు సిసిఎస్‌లో ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను శనివారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## కులగణన జిఓతో రాష్ట్రంలో నవశకం

### రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నంబర్ 26తో రాష్ట్రంలో నవశకం ఆరంభమైందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. కులాల వారీగా గణను చేపట్టి, వాస్తవ వివరాలను సేకరించే దిశగా రాష్ట్రన సర్కార్ నిర్ణ యించిందన్నారు. జీవో జారీతో గతంలో ప్రభుత్వం ప్రకటించుకున్నట్టుగా నిజమైన ప్రజా పాలనకు నాంది పలికిందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల తదితర అన్ని వివరాల సేకరణకు ఉత్తర్వులను ఇచ్చిందని తెలిపారు. ప్రజల అభీష్టానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీర్చడం శుభపరిణామం అన్నారు. ఇలాంటి చారిత్రక ఘట్టంలో రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్‌గా భాగస్వామ్యం పొందడం, యోగధానం అందించడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఉత్తర్వులు జారీ చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీసిఎం భట్టి విక్రమార్కకి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకి బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరనం ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

# ప్రతి హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించండి

### రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



ఆర్‌అండ్‌బి రోడ్ల విస్తరణ, పటిష్టపరిచే పనులకు చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు

**నేలకొండపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** చెప్పిన ప్రతి మాట, ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులను పార్టీ శ్రేణులు అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చెన్నారం గ్రామంలో రూ.20కోట్ల వ్యయంతో చేపట్టనున్న చెన్నారం-రాజేశ్వరపురం, చెన్నారం-పాలారం-జక్కేపల్లి ఆర్‌అండ్‌బి రోడ్ల విస్తరణ, పటిష్టపరిచే పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసారు. అనంతరం, పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. అలాగే, చెరువుమాధారం గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న నాలుగు అంతర్గత సిసిరోడ్డుల పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ఆయన ప్రారంభించారు. పైనంపలి ల్లో ఒక వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాక, చెరువుమాధారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్స వాలను పురస్కరించుకుని అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాలలో జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 100 రోజులలో ఐదు గ్యారెంటీలను అమలు చేసామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసాక మరొక హామీని కూడా నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, చెన్నారం పిఏసిఎస్ అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు, చెరువుమాధారం ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, చెన్నార ం ఎంపిటిసి మెంబర్ బట్టపోతుల నాగమణి, మండల కాంగ్రెస్ నాయకులు శాఖ మూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, వజ్జ శ్రీనివాసరావు, వంగవీటి నాగేశ్వరరావు, కొడాలి గోవిందరావు, మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, చింతనిప్పు సైదులు, యెనికె జానకిరామయ్య, మంకెన వెంకటేశ్వరరావు, మస్తాన్, మామిడి వెంకన్న, కనమర్లపూడి రాము, జెర్రిపోతుల అంజనీ, బచ్చలకూర నాగరాజు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, ఆరెకట్ల గురవయ్య, కట్టెకోల సుధాకర్, బట్టపోతుల కిరణ్, కళ్ళెం కృష్ణారెడ్డి తుమ్మ ధనమూర్తి, శ్రీను, సుభాన్‌మియా, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టీపిసికి సౌర్ ఎనర్జీ అవార్డ్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం జాతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కార్పొరేషన్ (ఎన్టీపీసీ)కు సౌర్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో జరిగిన సోలార్ ట్రైల్ బ్లేజర్స్ కాన్ఫరెన్స్‌లో సౌర్ ఎనర్జీన గ్రూప్ ఎడిటర్ ప్రసన్నసింగ్ అవార్డును రామ గుండం ఎన్టీపీసీ ప్రాజెక్టు సీజీఎం కేదర్ రంజన్ పాండే కు అందర చేశారు. ప్రాజెక్టు రిజర్వాయర్‌లో ఏర్పాటు చేసిన 100 మెగావాట్ల ప్రాజెక్టు వాణిజ్య పరంగా విజయవంతం అయిన సందర్భంగా అవార్డు రావడం పట్ల ఎన్టీపీసీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గవర్నర్ సెక్రటరీగా బుర్రా వెంకటేశం

### అదనపు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కార్

### సురేంద్ర మోహన్‌ను జిఎడిలో రిపోర్ట్ చేయాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ఇద్దరు ఐఏఎస్‌లను బదలీ చేశారు. రాష్ట్ర గవర్నర్ సెక్రటరీగా కొనసాగుతున్న సురేంద్ర మోహన్‌ను బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ సెక్రటరీగా సీనియర్ ఐఎఎస్ అధికారి అయిన విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు గవర్నర్ సెక్రటరీ కొనసాగిన సురేంద్ర మోహన్‌ను జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్(జీఏడీ)లో రిపోర్టు చేయాలని ఉత్తర్వులో ఆదేశించారు.

## 17 లోక్‌సభ స్థానాలకు ఒంటరిగానే పోటీ

### బిఎస్‌పి సెంట్రల్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో 17 లోక్‌సభ స్థానాలకు పోటీ చేయనున్నట్టు బహుజన సమాజ్ పార్టీ ప్రకటించింది. మే 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్‌పీ ఒంటరిగానే 17 లోక్‌సభ స్థానాలకు పోటీ చేస్తుందని బీఎస్‌పీ సెంట్రల్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ తెలిపారు. బీఎస్‌పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఎక్స్ వేదికగా శనివారం ప్రకటించిన నేపథ్యంలో .. పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిల్ల దయానంద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనితా రెడ్డితో కలిసి మంద ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు ఎవరితోనూ పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేయనున్నట్టు ప్రకటించారు.

## నెహ్రూ జూ పార్కులో 125 యేళ్ల తాబేలు మృతి



జూపార్కులో మృతి చెందిన 125 సంవత్సరాల మగ తాబేలు

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుకు చెందిన మగ తాబేలు శనివారం మృతి చెందింది.గత వారం రోజుల నుంచి తాబేలు కొద్దిగా మాత్రమే ఆహారం తీసుకుంటున్నది.జూపార్కుకు చెందిన ఈ మగ తాబేలు 125 సంవత్సరాలు జీవించింది.వృద్ధాప్య కారణంగా తాబేలు మృతి చెందిందని జూపార్కు అధికారులు వెల్లడించారు.నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఆవరణలో ఉండే జూపార్కు (బాగ్ఇఆమ్)ను 1963లో హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న జూపార్కుకు తరలించారు.1963 నుంచి తాబేలు నెహ్రూ జూలాజికల్ పార్కులో ఉంది. కాగా 1963 కంటే ముందు నిజాం ప్రభుత్వం కాలంలో నగరంలోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఆవరణలోని బాగ్ ఇ ఆమ్ పేరుతో జూపార్కు ఉండేది.నిజాం కాలంలో దాదాపు 1899 సంవత్సరం నుంచి బాగ్ఇఆమ్‌లో తాబేలు ఉన్నటు సమాచారం.జూ పార్కులో ప్రస్తుతం 95 సంవత్సరాలు వయస్సుగల తాబేలు,25 సంవత్సరాలు వయస్సు గల మగ,20 సంవత్సరాలు వయస్సు గల ఆడ తాబేలు ఉన్నాయి.శనివారం మృతి చెందిన మగ తాబేలుకు జూపార్కుకు చెందిన వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎంఎ హకీం బృందం ఆధ్వర్యంలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.వృద్ధాప్య కారణంగా మృతి చెందిన తాబేలును జూపార్కులో ఖననం చేశారు.

## కులగణనతోనే అన్నివర్గాలకు సామాజిక న్యాయం

### ప్రొఫెసర్ మురళీమనోహర్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** కులగణనతోనే అన్నివర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ ప్రతినిధి ప్రొఫెసర్ మురళీమనోహర్ తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాతెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్రకుల గణన వల్ల సామాజిక ,విద్యాపర, సాంస్కృతి, ఉద్యోగ,సంపద రాజకీయం ,వృత్తిపరమైన సమాచారం లభిస్తుందన్నారు.

ఈ సమాచారం ఆధారంగానే సంక్షేమం, అభివృద్ధి సంబంధిత కార్యక్రమాల రూపకల్పన, వెనకబడిన వర్గాల గుర్తింపు ,రిజర్వేషన్లు నిజమైన లబ్దిదారులకు అందుతాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి జీవోను తీసుకువచ్చిందఎని దానిని వెంటనే అమల్లోకి తీసుకురావాలన్నారు.

బిసిలకు సంబంధించి బిసి కమిషన్ సహాయాన్ని తీసుకోవాలని నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేయాలన్నారు. ఈసమావేశంలో దేవళ్ల సమ్మయ్య, ప్రొఫెసర్ తిరుమలి, ప్రొఫెసర్ పి.నరేంద్రబాబు, డాక్టర్ పృథ్వీరాజ్, వినోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రూప్-1 దరఖాస్తు గడువు

### సుమారు 3 లక్షల దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు శనివారంతో ముగిసింది. వాస్తవతంగా దరఖాస్తు గడువు ఈ నెల 14 వరకే ఉండగా . దానిని కాస్త ఈ నెల 16(శనివారం) పెంచుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయం తీసుకుంది. దీంతో గురువారంతో ముగియాల్సిన దరఖాస్తు గడువును కాస్త శనివారంతో ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల వరకు దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది. గతంలో 503 గ్రూప్-1 పోస్టులకు దరఖాస్తులు స్వీకరించినప్పుడు 3.80 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో సుమారు 2.90 లక్షల మంది ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. గతంలో 560 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 4/2022ను రద్దు చేసి.. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం కొత్తగా నోటిఫికేషన్ నంబర్ 2/2024ను జారీ చేసిన సంగతి తెలిసిందే. కొత్తగా 563 గ్రూప్-1 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసి.. కొత్త నోటిఫికేషన్‌కి సంబందించి దరఖాస్తులను ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. దరఖాస్తులను మార్చి 14 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని ప్రకటించారు. అయితే అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు రావడంతో దరఖాస్తు గడువును మరో రెండు రోజులు అంటే 16వ తేది వరకు స్వీకరించనున్నట్టు కమిషన్ గురువారం జారీ చేసిన ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రిలిమినరీ పరీక్షను ఆబ్జెక్టివ్ టైప్‌లో జూన్ 9న నిర్వహించాలని.. అలాగే మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21 నుంచి నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## రాష్ట్రంలో పారదర్శకంగా కాంగ్రెస్ పాలన

### అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త :** రాష్ట్రంలో పారద ర్శకంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్ర భుత్వ ధ్యేయమని ఎమ్మె ల్సీ జీవన్‌రెడ్డి పేర్కొ న్నారు. జగిత్యాల మున్సి పల్ కార్యాల యంలోని వివిధ విభాగాల అధికారులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌ను ఆయన అభినందించారు. అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డువిస్తరణలో చెల్లించాల్సిన పరిహారం చెల్లించకపోవడంతో విస్తరణ పనులు మూలన పడ్డాయన్నారు. విస్తరణకు అవసరమైతే రూ.100 కోట్లయినా కేటాయిస్తామన్నారు. నర్సింగాపూర్ బైపాస్ రోడ్డును కూడా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ పాలనను గాడిలో పెట్టాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌పై ఉందన్నారు.



శనివారం ఇడుపులపాయలో వైఎస్సార్సీపీ అభ్యర్థుల జాబితా ప్రకటనలో సీఎం జగన్, ధర్మాన తదితరులు

## ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు

# 50 శాతం సీట్లు

### మళ్లీ అధికారం మాదే..

### సామాజిక న్యాయం మాతోనే సాధ్యం

### అభ్యర్థుల ప్రకటన సందర్భంగా ఎపి సిఎం జగన్

**కడప, మార్చి 16, ప్రభాతవార్త బ్యూరో :** సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం మాతోనే సాధ్యమని, మాటలతో కాకుండా చేతల్లో చూపించామని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఇడుపులపాయలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ఆయన విడుదల చేశారు. రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు, ఎంపీ నందిగామ సురేష్‌లు అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో 50శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి వర్గాలకే కేటాయించామన్నారు. పదవులలో కూడా 50శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం అమలుచేశామని, రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని ఘట్టం అని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యంగా మహిళలకు 24సీట్లు ఇచ్చామని, అయినప్పటికీ తనకు సంతృప్తి లేదని, వచ్చే ఎన్నికలలో మహిళలకు మరిన్నిసీట్లు ఇస్తామని హామీఇచ్చారు. మొత్తం 81మంది ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చామని, ఇది ఎవరికీ సాధ్యం కాదని, ఇంత ధైర్యం ఎవరికీ ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈసారి టికెట్ రాని వారికి మళ్లీ అధికారం వచ్చాక పార్టీ పదవుల్లో సముచిత స్థానం ఇస్తామని భరోసా ఇచ్చారు.

**వైఎస్సార్సీ అభ్యర్థుల జాబితా వెల్లడి :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను శనివారం మధ్యాహ్నం ఇడుపులపాయలో వెల్లడించారు. ఇక్కడి దివంగత నేత వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పించి, జాబితా ఉంచి, ప్రత్యేక ప్రార్ధనల అనంతరం అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ అభ్యర్థుల జాబితాను ఎంపీ నందిగామ సురేష్ వెల్లడించారు. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు, 24 ఎంపీ స్థానా లకు అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. అనకాపల్లి ఎంపీ స్థానానికి అభ్యర్థిని పెండింగ్‌లో ఉంచారు.

**వైఎస్సార్సీ ఎమ్మెల్యే అభ్యర్థులు :**

| నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| ఇచ్ఛాపురం | సిరియా విజయ |
| పలాస | సీదిరి అప్పలరాజు |
| టెక్కలి | దువ్వాడ శ్రీనివాస్ |
| పాతపట్నం | రెడ్డి శాంతి |
| శ్రీకాకుళం | ధర్మాన ప్రసాదరావు |
| ఆముదాలవలస | తమ్మినేని సీతారాం |
| ఎచెర్ల | గొర్లె కిరణ్‌కుమార్ |
| నరసన్నపేట | ధర్మాన కృష్ణదాస్ |
| రాజాం | తలే రాజేష్ |
| పాలకొండ | విశ్వాసరాయి కళావతి |
| కురుపాం | పుష్ప శ్రీవాణి పాముల |
| పార్వతీపురం | అనజంగి జోగారావు |
| సాలూరు | పీడిక రాజన్నదొర |
| బొబ్బిలి | శంబంగివెంకటచిన అప్పలనాయుడు |
| చీపురుపల్లి | బొత్స సత్యనారాయణ |
| గజపతి నగరం | బొత్స అప్పలనరసయ్య |
| నెల్లిమర్ల | బడ్డుకొండ అప్పలనాయుడు |
| విజయనగరం | వీరభద్రస్వామి కోలగట్ల |
| శృంగవరపుకోట | కడుబండి శ్రీనివాసరావు |
| భీమిలి | ముత్తంశెట్టి శ్రీనివాసరావు |
| విశాఖపట్నం తూ. | ఎం.వి.వి.సత్యనారాయణ |
| విశాఖపట్నం ద. | వాసుపల్లె గణేష్‌కుమార్ |
| విశాఖపట్నం ఉ. | కె.కె.రాజు |
| విశాఖపట్నం ప. | అదారి ఆనంద్ |
| గాజువాక | గుడివాడ అమర్‌నాథ్ |
| చోడవరం | కరణం ధర్మశ్రీ |
| మాడుగుల | బూడి ముత్యాలనాయుడు |
| అరకులోయ | రేగం మత్స్యలింగం |
| పాడేరు | మత్స్యరాస విశ్వేశ్వరరాజు |
| అనకాపల్లి | మలసాల భరత్‌కుమార్ |
| పెందుర్తి | అన్నంరెడ్డి అదీప్‌రాజ్ |
| యలమంచలి | ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు |
| పాయకరావుపేట | కంబాల జోగులు |
| నర్సీపట్నం | పెట్ల ఉమాశంకర గణేష |
| తుని | దాడిశెట్టి రాజా |
| ప్రత్తిపాడు(కాకినాడ) | వరుపుల సుబ్బారావు |
| పిఠాపురం | వంగా గీత |
| కాకినాడ రూరల్ | కురసాల కన్నబాబు |
| పెద్దాపురం | దవులూరి దొరబాబు |
| అనపర్తి | సత్తి సూర్యనారాయణరెడ్డి |
| కాకినాడ సిటీ | ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి |
| రామచంద్రాపురం | పిల్లి సూర్యప్రకాష్ |
| ముమ్మిడివరం | పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ |
| అమలాపురం | పినిపె విశ్వరూప్ |
| రాజోలు | గొల్లపల్లి సూర్యారావు |
| గన్నవరం(కోనసీమ) | విప్పర్తి వేణుగోపాల్ |
| కొత్తపేట | చిర్ల జగ్గిరెడ్డి |
| మండపేట | వి.జోగేశ్వరరావు |
| రాజానగరం | జక్కంపూడి రాజ |
| రాజమండ్రి సిటీ | మార్గాని భరత్ |
| రాజమండ్రి రూరల్ | చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ |
| జగ్గంపేట | తోట నరసింహం |
| రంపచోడవరం | నాగులపల్లి ధనలక్ష్మి |
| కొవ్వూరు | తలారి వెంకట్రావు |
| నిడదవోలు | జి.శ్రీనివాస్‌నాయుడు |
| ఆచంట | చెరుకువాడ శ్రీరంగనాథరాజు |
| పాలకొల్లు | గుడాల శ్రీహరి గోపాలరావు |
| నరసాపురం | ముదునూరి ప్రసాదరాజు |
| భీమవరం | గ్రంథి శ్రీనివాస్ |
| ఉండ | పివిఎల్ నరసింహరాజు |
| తణుకు | కారుమూరివెంకట నాగేశ్వరరావు |
| తాడేపల్లిగూడెం | కొట్టు సత్యనారాయణ |
| ఉంగుటూరు | పుప్పాల శ్రీనివాసరావు |
| దెందులూరు | అయ్యప్పచౌదరి కొఠారి |
| ఏలూరు | ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ |
| గోపాలపురం | తలారి వెంకట్రావు |
| పోలవరం | తెల్లం బాలరాజు |
| చింతలపూడి | ఉన్నమట్ల ఎలిజా |
| తిరువూరు | కొక్కిలిగడ్డ రక్షణ నిధి |
| నూజివీడు | మేకా వెంకట ప్రతాప్ అప్పారావు |
| గన్నవరం | వల్లభనేని వంశీ |
| గుడివాడ | కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు |
| కైకలూరు | దూలం నాగేశ్వరరావు |
| పెడన | ఉప్పల రాము |
| మచిలీపట్నం | పేర్ని కృష్ణమూర్తి |
| అవనిగడ్డ | రమేష్‌బాబు సింహాద్రి |
| పామర్రు | అనీల్‌కుమార్ కైలే |
| పెనమలూరు | జోగి రమేష్ |
| విజయవాడ వెస్ట్ | షేక్ అసిఫ్ |
| విజయవాడ సెం. | వెల్లంపల్లి శ్రీనివాస్ |
| విజయవాడ తూ. | దేవినేని అవినాష్ |
| మైలవరం | సర్నాల తిరుపతిరావు |
| నందిగామ | మొండితోక జగన్‌మోహన్‌రావు |
| జగ్గయ్యపేట | ఉదయభాను సామినేని |
| పెదకూరపాడు | నంబూరు శంకరరావు |
| తాడికొండ | మేకతోటి సుచరిత |
| మంగళగిరి | కాండ్రు కమల |
| పొన్నూరు | అంబటి మురళీకృష్ణ |
| వేమూరు | వరుకూటి అశోక్‌బాబు |
| రేపల్లె | ఈవూరు గణేష |
| తెనాలి | అన్నాబత్తుని శివకుమార్ |
| బాపట్ల | కోన రఘుపతి |
| ప్రత్తిపాడు | బాలసాని కిరణ్‌కుమార్ |
| గుంటూరు వెస్ట్ | విడదల రజిని |
| గుంటూరు తూ. | షేక్ నూరి ఫాతిమా |
| చిలకలూరిపేట | కావటి మనోహర్‌నాయుడు |
| నరసరావుపేట | గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి |
| సత్తెనపల్లి | అంబటి రాంబాబు |
| వినుకొండ | బొల్లా బ్రహ్మనాయుడు |
| గురజాల | కాసు మహేష్‌రెడ్డి |
| మాచర్ల | రామకృష్ణారెడ్డి పిన్నెల్లి |
| ఎర్రగొండపాలెం | తాటిపర్తి చంద్రశేఖర్ |
| దర్శి | మద్దిశెట్టి వేణుగోపాల్ |
| పర్చూరు | యడం బాలాజి |
| అద్దంకి | పాణెం హనిమిరెడ్డి |
| చీరాల | ఆమంచి కృష్ణమోహన్ |
| సంతనూతలపాడు | మేరుగు నాగార్జున |
| ఒంగోలు | బాలినేని శ్రీనివాసరెడ్డి |
| కందుకూరు | బుర్రా మధుసూధన్‌యాదవ్ |
| కొండేపి | ఆదిమూలపు సురేష్ |
| మార్కాపురం | కుందూరు నాగార్జునరెడ్డి |
| గిద్దలూరు | అన్నా రాంబాబు |
| కనిగిరి | దద్దాల నారాయణయాదవ్ |
| కావలి | రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి |
| ఆత్మకూరు | మేకపాటి విక్రమ్‌రెడ్డి |
| కోవూరు | నల్లపురెడ్డిపల్లె ప్రసన్నకుమార్‌రెడ్డి |
| నెల్లూరు సిటీ | ఎం.డి.ఖలీల్ అహ్మద్ |
| నెల్లూరు రూరల్ | అడాల ప్రభాకర్‌రెడ్డి |
| సర్వేపల్లి | కాకాణి గోవర్ధన్‌రెడ్డి |
| గూడూరు | మేరిగ మురళి |
| సూళ్లూరుపేట | కిలివేటి సంజీవయ్య |
| వెంకటగిరి | నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి |
| ఉదయగిరి | మేకపాటిరాజగోపాల్‌రెడ్డి |
| బద్వేల్ | దాసరి సుధ |
| రాజంపేట | ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి |
| కడప | ఎస్.బి.అంజాద్‌బాషా |
| రైల్వేకోడూరు | కొరముట్ల శ్రీనివాసులు |
| రాయచోటి | గడికోట శ్రీకాంత్‌రెడ్డి |
| పులివెందుల | వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి |
| కమలాపురం | పి. రవీంద్రనాథ్‌రెడ్డి |
| జమ్మలమడుగు | మూలిసుధీర్‌రెడ్డి |
| ప్రొద్దుటూరు | రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి |
| మైదుకూరు | రఘురామిరెడ్డి శెట్టిపల్లె |
| ఆళ్లగడ్డ | గంగులబ్రిజేంద్రరెడ్డి |
| శ్రీశైలం | శిల్పాచక్రపాణిరెడ్డి |
| నందికొట్కూరు | డాక్టర్ సుధీర్ దారా |
| కర్నూలు | ఎం.డి.ఇంతియాజ్ |
| పాణ్యం | కాటసాని రాంభూపాల్‌రెడ్డి |
| నంద్యాల | శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి |
| బనగానపల్లె | కాటసాని రామిరెడ్డి |
| డోన్ | బుగ్గన రాజేంద్రనాథ్ |
| పత్తికొండ | కంగాటిశ్రీదేవి |
| కోడుమూరు | డాక్టర్ సతీష్ |
| ఎమ్మిగనూరు | బుట్టా రేణుక |
| మంత్రాలయం | వై. బాలనాగిరెడ్డి |
| ఆదోని | వై. సాయిప్రతాప్‌రెడ్డి |
| ఆలూరు | బుసినే విరూపాక్షి |
| రాయదుర్గం | మెట్టు గోవిందరెడ్డి |
| ఉరవకొండ | వై. విశ్వేశ్వరరెడ్డి |
| గుంతకల్లు | వై. వెంకటరామిరెడ్డి |
| తాడిపత్రి | కె.పెద్దారెడ్డి |
| శింగనమల | వీరాంజనేయులు |
| అనంతపురం అ. | అనంత వెంకటరామిరెడ్డి |
| కల్యాణదుర్గం | తాలరి రంగయ్య |
| రాప్తాడు | తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి |
| మడకశివం | ఈర లక్కప్ప |
| హిందూపురం | టి.ఎన్.దీపిక |
| పెనుకొండ | కె.వి.ఉషశ్రీ చరణ్ |
| పుట్టపర్తి | దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి |
| ధర్మవరం | కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి |
| కదిరి | మక్బూల్ అహ్మద్ |
| తంబళ్లపల్లె | పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి |
| పీలేరు | చింతల రామచంద్రారెడ్డి |
| మదనపల్లె | నిస్సార్ అహమ్మద్ |
| పుంగనూరు | పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి |
| చంద్రగిరి | చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి |
| తిరుపతి | భూమన అభినయ్‌రెడ్డి |
| శ్రీకాళహస్తి | బియ్యపు మధుసూధన్‌రెడ్డి |
| సత్యవేడు | నూకతోటి రాజేష్ |
| నగరి | ఆర్.కె.రోజా |
| గంగాధర నెల్లూరు | ఎం.రెడ్డెప్ప |
| చిత్తూరు | ఎం. విజయానందరెడ్డి |
| పూతలపట్టు | డాక్టర్ సునీల్‌కుమార్ |
| పలమనేరు | ఎన్.వెంకటే గౌడ |
| కుప్పం | కె.ఆర్.జె.భరత్ |

**ఎంపీ అభ్యర్థులు**

| ఎంపీ స్థానం | అభ్యర్థి పేరు |
|---|---|
| శ్రీకాకుళం | పి.తిలక్ |
| విజయనగరం | బెల్లం చంద్రశేఖర్ |
| విశాఖపట్నం | డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి |
| అనకాపల్లె | - |
| అరకు | చెట్టి తనూజరాణి |
| కాకినాడ | సి.సునీల్ |
| అమలాపురం | రాపాక వరప్రసాద్‌రావు |
| రాజమండ్రి | డాక్టర్ గూడూరి శ్రీనివాసులు |
| నరసాపురం | గూడూరి ఉమా బాల |
| ఏలూరు | కురుమూరి సునీల్‌కుమార్ యాదవ్ |
| మచిలీపట్నం | డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు |
| విజయవాడ | కేశినేని శ్రీనివాస్ (నాని) |
| గుంటూరు | కిలారి వెంకట రోశయ్య |
| నరసరావుపేట | డాక్టర్ పొల్లుబోయిన అనీల్‌కుమార్ యాదవ్ |
| బాపట్ల | నందిగామ సురేష్‌బాబు |
| ఒంగోలు | చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి |
| నెల్లూరు | వి. విజయసాయిరెడ్డి |
| తిరుపతి | ఎం. గురుమూర్తి |
| చిత్తూరు | ఎన్. రెడ్డెప్ప |
| రాజంపేట | పి. వెంకట మిథున్‌రెడ్డి |
| కడప | వై.ఎస్.అవినాష్‌రెడ్డి |
| కర్నూలు | బి.వై.రామయ్య |
| నంద్యాల | పోచా బ్రహ్మనందరెడ్డి |
| హిందూపురం | జె.శాంత |
| అనంతపురం | ఎం. శంకర నారాయణ |

# కవిత అరెస్ట్ ఎన్నికల స్టంట్



**కెసిఆర్ ఎందుకు ఆమె ఇంటికి వెళ్లలేదు?**

**అరెస్ట్‌ను ఎందుకు ప్రధాని మోడీ సమర్థించడం లేదు?**

**ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటే టైమ్ చెప్పండి,**

**బిఆర్ఎస్‌లో ఐదో మనిషి కూడా మిగలడు**

**మీడియాతో మాట్లాడిన సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** కవిత... కెసిఆర్ కూతురు... కూతురు ఇంటికి ఈడీ అధికారులు వెళ్లి సోదా చేసి అరెస్ట్ చేస్తుంటే కవిత ఇంటికి తండ్రిగా రావాలి కదా? ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై కెసిఆర్ ఎందుకు స్పందించలేదు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తండ్రిగా కాకుండా పార్టీ అధ్యక్షుడుగా నైనా వెళ్లాలి కదా? అని ప్రశ్నించారు. ఎప్పుడూ మొదట ఈడీ... తర్వాత మోడీ వచ్చేవారు. కానీ ఈసారి మోడీ... ఈడీ ఒకేసారి వచ్చారని వ్యాఖ్యానించారు. చీఫ్ పొలిటికల్ పాలిటిక్స్ చేస్తున్నారని మోడీ,కెసిఆర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం సిఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కామ్ వ్యవహారం టీవీల్లో సీరియల్ ఎపిసోడ్స్‌లా సాగుతోందని, నిరంతరం కొనసాగేలా సీరియల్ డ్రామా చేశారని, అరెస్ట్‌తో ఈ డ్రామా పతాక స్థాయికి వచ్చిందన్నారు. కవిత అరెస్ట్ ఎన్నికల స్టంట్, ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు 24 గంటల ముందు కవితను అరెస్ట్ చేశారన్నారు. సానుభూతి కోసం బిఆర్ఎస్ పాకులాడుతుందని, అరెస్ట్ చర్యలతో బిజెపి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నాయని ఎద్దేవా చేశారు. కవితను అరెస్ట్ చేసే సమయంలో తండ్రిగా కెసిఆర్ అక్కడ రాకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు కవిత అరెస్ట్‌ను ఖండించలేదు,ప్రజలకు వివరణ ఇవ్వలేదన్నారు. కెసిఆర్ మౌనం దేనికి సంకేతం? ఎన్నికల ముందు కవిత అరెస్ట్ రెండు పార్టీల ఎత్తుగడలో భాగమే అని సిఎం రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణకు ఈడీ, మోడీ కలిసే వచ్చారని, రాజకీయంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికే బిఆర్ఎస్,బిజెపి డ్రామాలు ఆడుతున్నాయన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీల గురించి మోడీ ఎందుకు మాట్లడటం లేదన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికి బిజెపి,బిఆర్ఎస్‌లు నాటకం ఆడుతున్నాయన్నారు. కవిత అరెస్ట్ విషయంలో కెసిఆర్,మోడీ మౌనం వెనుక వ్యూహం ఏమిటీ? ఎందుకు మాట్లాడటం లేదని సిఎం రేవంత్ ప్రశ్నించారు. మా ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేయడం మోడీ స్థాయికి తగదన్నారు. తెలంగాణను అవమానించిన మోదీకి తెలంగాణ అనే పదం పలకడానికి కూడా అర్హత లేదన్నారు. పదేళ్ల కెసిఆర్ అవినీతిపై ఎందుకు విచారణ చేయలేదో బిజెపి నాయకులు సమాధానం చెప్పగలరా? కాళేశ్వరంపై మేం జ్యుడీషియల్ విచారణ చేయిస్తున్నామని చెప్పారు. విచారణ నివేదికల ఆధారంగా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామన్నారు. మా ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం లేదన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరినీ వదలమన్నారు. ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తే వాళ్ల నిద్ర లేచేలోగా పక్కన ఎవరూ ఉండన్నారు. మీరు పడగొట్టాలనుకుంటే నిలబెట్టేందుకు మా ప్రయత్నం మేం చేస్తామన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టానుకుంటే టైమ్ చెప్పండీ, బిఆర్ఎస్‌కు ఐదో మనిషి కూడా మిగలడన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కడియం శ్రీహరి, అంతర్గత చర్చల్లో కెసిఆర్ మా ప్రభుత్వాన్ని మనుగడ సాగనీయమన్నారు, పడగొడతామని బిఆర్ఎస్ వాళ్లు అన్నారు. అదే విధంగా బిజెపి నాయకులు లక్ష్మణ్ కూడా పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ ప్రభుత్వం పడిపోతుందని అన్నారు. వీరి దగ్గర ఉన్నది 39,వారి దగ్గర ఉన్నది 8 మంది ఎమ్మెల్యేలు, ఏ లెక్కన కూడినా వీళ్లకు లెక్క కుదరదు, వాళ్లిద్దరు కలిసి మా ప్రభుత్వంపై కుట్రలు చేస్తే తప్ప వాళ్ల అనుకుంటున్న కార్యాచరణ జరగదన్నారు. పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండటం ఖాయమన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న కెసిఆర్... నల్లగొండ సభలో ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలు సమర్థించుకుంటారా? అని ప్రశ్నించారు. గతంలో కెసిఆర్ ఏం మాట్లాడిందో సోషల్ మీడియాలో ప్రజలు పెడుతన్నారని, వాటిని చూసుకోమని చెప్పండీ ఓ ప్రశ్నకు సమాధానంగా అన్నారు. కెసిఆర్ అహంకారం ఇంకా తగ్గలేదన్నారు. నన్ను కలుస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని కాపాడుకుంటామంటున్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కెసిఆర్‌ను ఎప్పుడూ కలిసింది లేదు, టీవీల్లో చూడటం తప్ప, ప్రభుత్వాన్ని పడగొడ్తే వాళ్లు కూడా ఊరుకోరు అని పేర్కొన్నారు.అతి తెలివి పనులు మానేయాలని, నా పని నన్ను చేసుకోనిస్తే మంచిది, పడగొట్టాలను మీరు అనుకుంటే, మీరు నిద్రలో ఉంటే, నీ పక్కన ఎవడు ఉండడు, మీ ఒంటి మీద బట్టలు తప్పా అన్నారు. గతంలో చంద్రబాబు పదేళ్లు పాలించారు. కెసిఆర్ పదేళ్లు పాలించారు. మేము కూడా పదేళ్లు పాలిస్తాం కదా అని పేర్కొన్నారు.

## 23 వరకు పోలీసుల కస్టడీకి ప్రణీత్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ డిఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావు పోలీస్ కస్టడీకి నాంపల్లి కోర్టు అప్పగించింది. ఈనెల 17 నుంచి 23 వరకు ఏడు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఈ కేసులో ఇప్పటికే హైదరాబాద్ పోలీసులు ఈనెల 13న న్యాయస్థానానికి సమర్పించిన రిమాండ్ నివేదికలో పలు కీలక విషయాలు పేర్కొన్నారు. తనకు అప్పగించిన పనినే కాకుండా ప్రణీత్‌రావు ఇతరుల ప్రొఫైళ్లను రహస్యంగా తయారు చేశారు. అత్యంత గోప్యంగా ఉంచాల్సిన నిఘా సమాచారాన్ని తన పెన్‌డ్రైవ్‌లో నిక్షిప్తం చేసుకున్నారు. ఈ అక్రమాలు బహిర్గతం కాకుండా ఏకంగా 42 హార్ట్ డిస్కులను ధ్వంసం చేశారు. ఆ పనిలో అతడికి మరికొందరు సహకరించినట్లు గుర్తించారు.

## ఏడు దశల్లో ఎన్నికల పోలింగ్

### దశలవారీగా రాష్ట్రాల్లో అసెంబ్లీలకు ఎన్నికలు

**న్యూఢిల్లీ, మార్చి 16:** లోక్‌సభకు ఎన్నికలు మొత్తం ఏడుదశల్లో జరుగుతున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ వచ్చేనెల 19వ తేదీ జరుగుతుంది. రెండోదశ పోలింగ్ ఏప్రిల్ 26న, మూడోదశ ఎన్నికలకు మే ఏడవ తేదీ, నాలుగోదశ ఎనినకలకు మే 13, ఐదోదశ ఎన్నికలపోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25, ఏడోదశ ఎన్నికలపోలింగ్ జూన్ ఒకటవ తేదీ జరుగుతాయి. జూన్ నాలుగన లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా వెల్లడిస్తారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలకు ఒకేదశలో ఎన్నికలుంటాయి. ఒడిశా రాష్ట్రానికి రెండుదశల్లో ఎన్నికలు జరుగుతాయి. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలిదశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరుగుతుంది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగోదశ ఎ న్నికలతోపాటు మే 13న ఒకేదశలో పోలింగ్ నిర్వహిస్తారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు ఆరు ఏడుదశ ఎన్నికలతోపాటు నాలుగుదశల్లో అంటే మే13న, మే 20, మే 25న,జూన్‌ఒకటిన పోలింగ్ నిర్వహిస్తారు. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌పరంగాచూస్తే అరుణాచల్‌ప్రదేశ్, అండమాన్ నికోబార్, ఆంధ్రప్రదేశ్; చండీఘర్, డామన్‌దయ్యు ఢిల్లీగోవా, గుజరాత్ హిమాచల్‌నరపదేశ్ హరానయనా, కేరళ, లక్షద్వీప్ లడక్, మిజోరమ్, మేఘాయ, నాగాలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు,పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్‌లలో ఒకేదశలో పోలింగ్ నిర్వహిస్తారు. కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండుదశల్లోను, ఛత్తీస్‌ఘర్, అసోం రాష్ట్రాల్లో మూడుదశల్లోను ఒడిశా, మధ్యప్రదేశ్ జార్ఖండ్‌లలో ఐదుదశల్లోను మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరుదశల్లోను, యుపి, బీహార్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో ఏడుదశల్లో పోలింగ్ నిర్వహిస్తారు. మొత్తం లోక్‌సభలో 543 స్థానాలున్నాయి. వాటిలో 412 స్థానాలు జనరల్‌కేటగిరీ కాగా 84 స్థానాలు ఎస్సీలకు, 47 స్థానాలు ఎస్టీ రిజర్వుడు స్థానాలున్నాయి. మొత్తం 97 కోట్లమంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు.

## ఢిల్లీలోని ఎపి భవన్ విభజన పూర్తి

### టిఎస్‌కు 8 ఎకరాలు, ఎపికి 11 ఎకరాలు కేటాయింపు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పీట ముడిగా మారిన ఢిల్లీలోని ఎపి భవన్ విభజన ఎట్టకేలకు పూర్తి అయింది. దీంతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారికంగా శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 10 ఏళ్లు కావస్తున్నా ఎపి భవన్ విభజనలో మాత్రం సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. తాజాగా దీనికి పుల్‌స్టాప్ పడి రెండు రాష్ట్రాల మధ్య పంచాయితీ వీడింది. ఎపి భవన్ విభజనపై రెండు రాష్ట్రాలు అంగీకార ముద్రను వేశాయి. ఎపి భవన్ విభజన విషయంపై తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకారం తెలపడంతో లైన్ క్లియర్ అయింది. ఎపి భవన్‌లో తెలంగాణకు 8 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు శబరి బ్లాక్ 3 ఎకరాలు, పటౌడి హౌజ్ 5 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తున్నట్లుగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక ఆంధ్రప్రదేశ్ కేటాయింపులకు సంబం ధించి మొత్తం 11 ఎకరాల 53 గుంటల భూ మిని కేటాయిస్తున్నట్లు అందులో వెల్లడించింది. 5 ఎకరాల 78 గుంటల గోదావరి, స్వర్ణ ముఖి బ్లాక్‌లు కేటాయించింది.

## సిఎం రేవంత్‌రెడ్డితో కేంద్ర మాజీమంత్రి చిదంబరం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జాతీయ కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం కలిశారు. రేవంత్‌రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను రేవంత్ సన్మానించారు.



## ఇంకా కొనసాగుతున్న కాంగ్రెస్ అభ్యర్థుల అన్వేషణ

**18న సునీల్‌కనుగోలు ఫ్లాష్ సర్వే నివేదిక**

**19న సిఇసి సమావేశం.. తుదిజాబితా ఖరారు**

**బిఆర్ఎస్ బిజెపి నుంచి బలమైన అభ్యర్థుల రాక**

**అనంతరం జాబితా ప్రకటించే అవకాశం**

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడినా తెలంగాణ కాంగ్రెస్ దిగువసభ ఎన్నికల్లో నిలపబోయే బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ కొనసాగిస్తోంది. తెలంగాణలో గరిష్టంగా 14నుంచి 15సీట్లు గెలుచుకోవాలనే లక్ష్యంగా టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మాకంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికే ప్రధానపార్టీలు బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల ప్రకటనచేసి ప్రచారంలో ముందు దూసుకొని పోతున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలోనే అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం మల్కాజ్‌గిరిలో శుక్రవారం రోడ్‌షో చేసి ఎన్నికల ప్రచారంను ఆరంభించారు. ప్రధానమంత్రి మోడీకి ఇరువైపులా సికిందరాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి,మల్కాజ్‌గిరి అభ్యర్థి ఈటెలరాజేందర్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ కరీంనగర్‌లో బహిరంగసభ నిర్వహించింది. కాంగ్రెస్ మాత్రం ఇప్పటివరకు మహబూబ్‌నగర్, మహబూబాబాద్, జహిరాబాద్, నల్లగొండ లోక్‌సభ బరిలో నిలిపే అభ్యర్థలను మాత్రమే ప్రకటించింది. మిగితా 13 లోక్‌సభ నియోజకవర్గాల అభ్యర్థుల ప్రకటన విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నది. ఈనెల18న సునీల్ కనుగోలు జరుపుతున్న ఫ్లాష్ సర్వేల ఫలితాలు కూడా రానున్నాయి. మరోవైపు 18వ తేదిన బిజెపి బిఆర్ఎస్ నుంచి ప్రజాబలం వున్న నేతలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొనే అవకాశం ఉందని కాంగ్రెస్‌శ్రేణుల్లో చర్చజరుగుతుంది. ఇరత పార్టీల నుంచి వచ్చి చేరే నాయకులతో కొత్తపేర్లుకూడా తెరపైకి వస్తాయని గాంధీభవన్‌లో చర్చకొనసాగుత్నోది. భువనగిరి నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు చామలకిరణ్‌రెడ్డి,కొమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్‌రెడ్డి పేర్లు వినపడేవి కొత్తగా గుత్తా అమిత్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. నాగర్‌కర్నూల్ నుంచి మల్లురవిని దించాలని రాష్ట్రనాయకత్వం భావిస్తున్నది అయితే ఏఐసిసి సంపత్‌కుమార్ అభ్యర్థిత్వంపై సానుకూలంగా ఉంది. ఇక్కడ కూడా పిట్టపోరు పిట్టపోరు పిల్లితీర్చే విధంగా ఇతర పార్టీలనుంచి వచ్చే అభ్యర్థితో వివాదంకు శుభం కార్డు వేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఖమ్మం టికెట్టు కోసం మల్లు నందిని,ప్రసాద్‌రెడ్డి, యుగెందర్,పేర్లు ప్రచారం జరుగగా ఇప్పడు కమ్మసామాజిక వర్గం రాజేందర్‌కు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి సిటింగ్ ఎంపి పసునూరి దయాకర్ పేరు కూడా కొత్తగా తెరపైకి వచ్చింది,ఆయన శనివారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వరంగల్‌లో దొమ్మాటి సాంబయ్య, ఇందిర పేర్లు కూడా వినపడుతున్నాయి. ఆదిలాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన ఆత్రం సుగుణలతో మధ్య పోటీ నెలకొంది.

పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ అభ్యర్థిత్వంపై తీవ్ర వ్యతిరేకత మాదిగ సామాజిక వర్గం నుంచి వ్యక్తం అవుతోన్నది. ఫ్లాష్‌సర్వే నివేదిక వంశీకి అనుకూలంగా ఉండటంతో ఆయనకు టికెట్టు ఇస్తారని ప్రచారం జరుగుతోన్నది. బిజెపి బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో వేగం పెంచగా కాంగ్రెస్ మాత్రం సామాజీక సమీకరణాలతో పాటు గెలుపు ప్రామాణికంగా అభ్యర్థుల ఎంపిక కోసం తీవ్రంగా కసరత్తు చేస్తున్నది. బిఆర్ఎస్ బిజెపి అసంతృప్తులను కాంగ్రెస్‌లోకి తీసుకొని వారికి తగిన ప్రాధన్యత ఇవ్వాలని అదే సయంలో కాంగ్రెస్ పార్టీలో గత పదేళ్ళుగా పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు అన్యాయం చేయకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారు. చేవెళ్ళ నుంచి బరిలో దిగాల్సిన సునీతా మహేందర్‌రెడ్డిని మాల్కాజిగిరి మార్చే అవకాశం ఉందని కాంగ్రెస్ సర్కిల్‌లో ప్రచారం జరుగుతోన్నది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుండటంతో మల్కాజ్‌గిరి పై ఆసక్తి పెరుగుతోన్నది. సికిందరాబాద్ నుంచి మాజీ మేయర్ బొంతురాంమోహన్ పేరు ప్రచారంజరుగగా కొత్తగా కాంగ్రెస్ కండువా కప్పుకోబోయే దానంనాగేందర్ పేరు కూడా తెరపైకి వచ్చింది.

హైదరాబాద్ మస్కతి లేదా మరో మహిళా కాంగ్రెస్ నాయకులుపేరు కూడా వినిపిస్తోంది. కరీంనగర్ నుంచి ముల్కనూర్ సొసైటి అధినేత ప్రవీణ్‌రెడ్డి లేదా జగపతిరావు కుమారుడు వెలిచాలరాజేందర్‌రావు పేరు వినిపిస్తున్నది. నిజామాబాద్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేరు ఖరారు చేయగా ఇరవత్రి అనిల్‌కుమార్‌కు తనకు టికెట్‌కావాలని పట్టుబడుతుంది. బిజెపి నుంచి ఇప్పటికే జితెందర్‌రెడ్డిని కాంగ్రెస్ గూటికి తీసుకొచి ఆయనను ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగానియమించారు. ఇలాంటి సమీకరణాలతో తెలంగాణలో 15ఎంపి సీట్లపై కాంగ్రెస్ పాగావేయాలని ప్రయత్నిస్తున్నది. సునీల్ కనుగోలు ఫ్లాష్ సర్వే, టిపిసిసి తయారించే జాబితాను పరిశీలించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి ఈనెల 19న సమావేశమై జాబితాను ఖరారు చేసే అవకాశం ఉంది.

# 'ఫ్యామిలీస్టార్' షూటింగ్ కంప్లీట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం ఫ్యామిలీస్టార్.. సినిమా షూటింగ్ మొత్తం కంప్లీట్ చేసుకుంది.. మూవీ టీం గుమ్మడికాయ కొట్టేసింది... ఫ్యామిలీస్టార్ షూట్ కంప్లీట్ అని చెబుతూ మేకర్స్ ఒకవీడియోను రిలీజ్ చేశారు.. అందులో మృణాల్, విజయ్, పరశురామ్ పెట్ల ఒకరినొకరు అఫెక్షన్‌తో హగ్ చేసుకుంటున్న క్లిప్ ఉంది.. విజయ్ సరసన మృణా్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మక సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. ఈసినిమాను హోల్‌సమ్ ఎంటర్



టైనర్‌గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు.. ఫ్యామిలీస్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తునాననరు.. ఈసినిమాను ఏప్రిల్ 5న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన లిరికల్ సాంగ్స్,. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం బ్లాక్ బస్టర్ గ్యారెంటీ అనే నమకం ఈ పాజిటివ్ వైబ్స్‌తో ఏర్పడుతోంది..

# 'ప్రేక్షకుల ఆదరణ సంతోషాన్నిస్తోంది'

చైతన్యరావ్, భూమిశెట్టిజంటగా నటించిన సినిమా షరతులు వర్తిస్తాయి.. కుమారస్వామి దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. ఈచిత్రం తాజాగా ప్రేక్షకులముందుకు వచ్చింది.. ఈసినిమా సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో హీరో చైతన్యరావ్ మాట్లాడారు.. మంచిసినిమా చేశామనని మేం ఎంత చెప్పుకున్నా.. మీరు ఇచ్చే చిన్న పాజిటివ్ స్పందన



ఎంతో హెల్ప్ చేస్తుందన్నారు.. అలాంటి మౌత్‌టాక్ మాకు ఇపుడు కావాలన్నారు.. ఈచిత్రం ఒక మంచి సినిమా అని, ఈసినిమా చూసేందుకు ఎలాంటి షరతులు లేవన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు అక్షర కుమార్, నిర్మాత డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడారు. కృష్ణకాంత్ మాట్లాడుతూ, నాతోపాటు ఈసినిమానుప్రొడ్యూస్ చేసి నా మిత్రులు నాగార్జున సామల, శ్రీష్‌కుమార్‌కు థాంక్స్ అనాననరు. ఈసినిమాకు ప్రేక్షకులు ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌తో ఆనందంగా ఉన్నామన్నారు.. ఒక మంచి సినిమా చేశామనే సంతృప్తి కలిగిందని అన్నారు.. కార్యక్రమంలో నటుడుసంతోష్ యాదవ్, తదితరులు మాట్లాడారు.

# 'తులసీవనం' అందరికీ కనెక్ట్ అవుతుంది'

క్రియేటివ్ డైరెక్టర్ తరుణ్‌భాస్కర్ సమర్పణలో అక్షయ్, ఐశ్వర్య, వెంకటేష్ కాకుమాను, విష్ణు ప్రధాన పాత్రల్లో అనిల్‌రెడ్డి దర్శకత్వం వహించిన రొమాంటిక్ చిత్రం తులసీవనం... మార్చి 21న ఈచిత్రం ప్రసారం కానున్న నేపథ్యంలో యూనిక్ గ్రాండ్‌గా ట్రైలర్‌ను లాంచ్ చేశారు.. ఈసందర్భగా దర్శకుడు తరుణ్‌భాస్కర్ మాట్లాడుతూ, అనిల్ తులసి పెళ్లి చూపులు నుంచి నాకు సహాయ దర్శకులుగా ఉన్నారని, మాది విడదీయరాని బంధం అని అన్నారు. ఈ చిత్రం మంచి



విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రేక్షకులుకచ్చితంగా ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. దర్శకుడు అనిల్‌రెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం క్యూట్ రొమాంటిక్ కామెడీ మూవీ అన్నారు. కార్యక్రమంల నితిన్ చక్రవర్తి, అక్షయ్ తదితరులు మాట్లాడారు.

# 'ఆయ్' మూవీ ముచ్చట్లు

ప్రముఖ నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం 9గా రాబోతున్నచిత్రం 'ఆయ్'.. ఎనర్జిటిక్ హీరోనార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడు నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయ్యింది.. పోస్ట్‌ప్రొడక్షన్‌కార్యక్రమాలు జరుగుతున్నాయి..



రీసెంట్‌గా టైటిల్ రివీల్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం నుంచి మార్చి 20న సూఫియానా అనే తొలి లిరికల్‌సాంగ్‌ను విడుదల చేయనున్నారు.. దీనికి సంబంధించిన హిలేరియస్ కాన్సెప్ట్ వీడియోను శనివారం యూనిట్ విడుదల చేసింది. హిలేరియస్‌గా ఆద్యంతం నవ్విస్తోంది.. నార్నే నితిన్, నయన్ సారిక డబ్బింగ్ స్టూడియోలో కలుసుకోవటం, తొలి పాటను విడుదల చేయాలని అనుకోగానే తను పాడుతానంటూ నయన్ సారి ఈపాటను ఆలపించటం విశేషం. తాజాగా మేకర్స్ ప్రమోషనల్ కార్యక్రమాలు సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పుతున్నాయి.. అల్లు అరవింద్ సమర్పణలో రూపొందుతున్న ఈచిత్రానికి కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.



న్యూ ఫోటో లుక్: సమంత రూత్‌ప్రభు

# 'సరిపోదా శనివారం' తదుపరి షెడ్యూల్

నాచురల్ స్టార్ నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్‌లో రాబోతున్న పాన్ ఇండియా మూవీ సరిపోదా శనివారం.. నాని మునుపెన్న డూ లేని విధంగా ఈచిత్రం యాక్షన్ ప్లాన్డ్ అవతార్ ఆశ్చర్యపరచనున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య , 



కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్ తో ఈనిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది... ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రం తదుపరి షెడ్యూల్ మార్చి 18 నుంచి ప్రారంభం కానుంది.. హీరో నానితోపాటు ఇతర తారాగణం పాల్గొనున్నారు. ఈషెడ్యూల్ లో పవర్ ప్యాక్డ్ యాక్షన్ సీన్స్‌తోపాటు కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ యాక్షన్ సీన్స సినిమాలో హైలెట్‌గా ఉంటాయన్నారు. ఈచిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బిజో య్ సంగీతం అందిస్తున్నారు.. ఈపాన్ ఇండియామూవీ ఆగస్టు 29న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల

# ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం'

మోహన్ భత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్ , రవీంద్ర విజయ్ నటిస్తున్న చిత్రం ఆరంభం.. ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అభిషేక్‌వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం నుంచి



శనివారం ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదలచేశారు.. సింజిత్ యెర్రమిల్లి సంగీతం అందించారు. ఈ పాటకు శ్రీకాంత్ లిరిక్స్ రాశారు.. హీరోయిన్ శివాని నాగరం ఈపాటను ఆలపించటం విశేషం... ఆరంభం సినిమా ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది.. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'ఒసేయ్ అరుంధతి'... కామెడీ థ్రిల్లర్

వెన్నెల కిశోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ఒసేయ్ అరుంధతి.. విక్రాంత్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. గూడూరు ప్రణయ్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఈచిత్రం మంచి ఫ్యామిలీ థ్రిల్లర్ మూవీ అని, సినిమాను నిర్మిం చటం చాలా ఆనందంగా ఉంద



న్నారు.. షూటింగ్ పూర్తయిందని, పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో సినిమానురిలీజ్ చేయనున్నట్టు తెలిపారు.. దర్శకుడుమట్లాడుతూ, హైదరాబాద్‌లో మధ్యతరగతి కుటుంబానికి చెదిన ఇల్లాలు అరుంధతి పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుందని, ఓసారి సత్యనారాయణస్వామి వ్రతం చేయాలని అనుకుంటుందని, అయితే అనుకోకుండా అరుంధతికి ఓసమస్య వస్తుందన్నారు.. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకునేందుకు ఇంటి పరువును ఎలా కాపాడుకుంటుందనేదే ఈచిత్రమన్నారు. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తోపటు కామెడీ కూడా ఉంటుందని తెలిపారు.. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని తెలిపారు.



# వైభవంగా 'విక్టరీ' వెంకటేష్ కుమార్తె వివాహ వేడుక

విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి కుమార్తె హవ్యవాహిని, డాక్టర్ నిషాంత్ శుక్రవారం వివాహబంధంతో ఒకటయ్యారు. శ్రీమతి రాజేశ్వరి, దివంగత దగ్గుబాటి రామానాయుడు , శ్రీమతి ఉషాదేవి, దివంగత గంగవరపు వెంకట సుబ్బారెడ్డి ఆశీస్సులతో హవ్య వాహిని, డాక్టర్ నిషాంత్ ల వివాహం



అంగరంగ వైభవంగా జరిగింది.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్‌లోజరిగిన ఈ వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, వధూవరుల స్నేహితులు, తెలుగు సినీ పరిశ్రమకుచెందిన ప్రముఖులు, పలువురురాజకీయనాయకులు పాల్గొన్నారు.ఆనందోత్సాహాల మధ్య సంగీత్, పెళ్లికూతురు వేడుక ప్రారంభమయ్యాయి.. వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. హవ్య వాహిని వెంకటేష్ దగ్గుబాటి నీరజల కుమార్తె. నిషాంత్ డాక్టర్ పాతూరి వెంకట రామారావు, అరుణ దంపతుల కుమారుడు అన్న విషయం తెలిసిందే.

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' రిలీజ్ డేట్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తన వైవిధ్యమైన పాత్రలు, మాస్ పాత్రలతో తెలుగు సినీ ప్రేమికుల్లో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. ఎంతో ప్రతిభగతల ఈ హీరో ఇటీవల గామి సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ఇపుడు ఆయన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనేమరో వైవిధ్యమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. తాజాగా ఎన్నికల షెడూనయల్ ప్రకటించినందున ఈచిత్రాన్ని మే 17న వేసవి సెలవులకుప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నామని యూనిట్ తెలిపింది.. ఈచిత్రంలో నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది..



ప్రతిభగల నటి అంజలి కీలకపాత్రలో నటిస్తున్నారు. 1960ల్లో గోదావరి జిల్లాల్లో చీకటి ప్రపంచంలో సామా న్యుడి నుంచి అసమాన్యుడుగా ఎదిగిన హింసాత్మక పాత్రలో విశ్వక్‌సేన్ కన్పించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.ఇప్పటికే ఆయన స్వరపరిచిన ఆల్బమ్ నుంచి విడుదలైన మెలొడీసాంగ్ ఆకట్టుకుంది..ఈచిత్రం కోసం విశ్వక్‌సేన్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ వెల్లడించారు.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. కృష్ణచైతన్య రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ వేసవిలో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ఈచిత్రం రాబోతోంది..

**చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉంది.. అలాంటి కథను రజాకార్ రూపంలో భావోద్వేగభరితంగా తెరపై చూపంచిన ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. ఈచిత్రంలో నా పాత్రకు వస్తున్న ఆదరణ చాలా సంతోషాన్ని కల్గిస్తోందని నటి అనుశ్రీ పేర్కొన్నారు. బాబీ సింహా, మకరంద్ దేశ్‌పాండే, అనుశ్రీ అనసూయ, ప్రేమ ప్రధానపాత్రల్లోనటిస్తున్నారు. యాట సత్యనారాయణ దర్శకత్వం వహిస్తున్నారు. గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రానికి మంచి స్పందన వస్తోంది.. ఈనేపథ్యంలో ఇందులో కీలకపాత్రలో నటించిన అనుశ్రీ మీడియాతో మాట్లాడారు.. ఆమె మాటల్లోనే...**

# చాలా హ్యాపీగా ఉంది

ఈ చిత్రాన్ని ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు . రజాకార్ ఈనేల కథ. సినిమాకు వస్తున్నస్పందన చాలా బాగుంది... సినిమా చూసిన ప్రేక్షకులు చాలా ఎమోషనల్ అవుతున్నారు. ఇంత మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకుడు యాట సత్యనారాయణ, నిర్మాత నారాయణరెడ్డి గారికి ధన్యవాదాలు.. నేను బెంగళూరులో కాలేజ్ చదివాను.. అక్కడే థియేటర్స్ గ్రూప్‌లో కూడ ఒక సభ్యురాలిగా ఉన్నాను.. అక్కడే నటనపై ఆసక్తి పెరిగింది.. విభిన్న



పాత్రల్లో నటించటం, ఆ పాత్రల్లో లీన మవ్వటం చాలా నచ్చింది.. కాలేజీ పూర్తయిన తర్వాత సివిల్స్‌కు చదవాలని నాన్న కోరుకున్నారు. దాదాపు మూడేళ్లు చదువులోనూ ఉన్నాను.. అయితే నటిని కావాలనే కోరిక బలంగా ఉండేది.. ఆ కలను నెరవేర్చటం కోనసం వచ్చాను.. ఇక్కడ థియేటర్స్ వర్క్‌షాప్ చేశాను ఈసినిమాలోన పాత్ర కోనసం దర్శకుడిని సంప్రదించాను.. అపుడు ఆయన నిజాం భార్యగా నటించే పాత్ర కోసం వెదుకుతున్నారు.. ఆ పాత్రకు నేను సరిపోతానని భావించాను. ఈసినిమాలో నటించటం చాలా గొప్ప అనుభవం...చాలా మంది ప్రముఖ నటీనటులతో కలిసి పనిచేసే అవకాశం లభించింది.. మంచి కథలో ఎలాంటి పాత్ర చేయటానికైనా సిద్ధంగా ఉంటాను. పాత్రలతోపాటు మంచికథ, దర్శకుడు, టీం ముఖ్యం... రణబీర్ కపూర్, రామ్‌చరణ్‌ల నటన చాలాఇష్టం... రామ్‌చరణ్‌గారిలో ఇంటెన్స్ , ఎమోషన్‌ని ఇష్టపడతాను.. హీరోయిన్స్‌లో ప్రియాంక చోప్రా, అనుష్కశెట్టి, కీర్తి సురేష్ ఇష్టం.. భవిష్యత్‌లో మంచి పాత్రల్లో కన్పించాలని కోరుకుంటున్నాను.

# ఊబకాయం తగ్గేదెలా ?



ప్రస్తుత సమాజంలో ఊబకాయం ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఆరోగ్య సమస్యల్లో ఇది ప్రధాన సమస్యగా మారుతోంది. మారుతున్న జీవన విధానంలో ఆహార అలవాట్లు మారుతుండటం ఊబకాయం (ఒబెసిటీ) వ్యాధికి కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం ఇందుకు కారణం. పెద్దలతో పాటు చిన్నారులు ఊబకాయం బారినపడడం ఆందోళన కల్గిస్తుంది.

**సమస్య ఇలా..** పెద్దవారిలో సహా, చిన్నపిల్లలు 20 శాతం ఈ ఊబకాయం వ్యాధి బారినపడుతున్నారు. నెయ్యి, డాల్డా, నూనె అధిక మోతాదులో కలిసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తినటంతో రక్తంలో కొవ్వు శాతం పెరుగుతుంది. దీని కారణంగా ఊబకాయ బాధితుల్లో 40 శాతం మంది గుండెపోటుకు గురవుతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు వీరిని పట్టిపీడిస్తున్నాయి. పక్షవాతం, నరాల సమస్యలు వంటివి దారితీస్తున్నాయి. గత పదేళ్లలో ఆహార అలవాట్లు ఇతరనరతా కారణాల వల్ల చిన్నారుల్లో ఊబకాయ సమస్యలు తీవ్రంగా ఉంది.

**ముందు జాగ్రత్తలు..**

సమతుల్యమైన ఆహారపు అలవాట్లు రోజు తీసుకోవాలి. వ్యాయమాన్ని కొనసాగిస్తే బరువు పెరగకుండా కాపాడు కోగలుగుతాం. ఒబెసిటీకి గురయ్యాక చేసే వర్కవుట్ల కంటే ముందస్తు జాగ్రత్తలు పాటించాలి.

**వ్యాయమాలు చేయాలి...**

చాలామంది ఒబెసిటీకి గురవుతుంటారు. మొదటి నుంచే బరువు పెరుగకుండా సమతుల్యత పాటిస్తే బరాయాన్ని కచ్చితంగా నివారించవచ్చు. మంచి ఆహారపు అలవాట్లు, మానసిక ప్రశాంతత, రోజు వ్యాయమాలు చేయాలి.

**జాగ్రత్తలు ఇవే..**

★. ఊబకాయ సమస్యతో బాధపడేవారు శరీర బరువు తగ్గాలంటే వారంలో రెండు రోజులు ఉపవాసం చేయాలి. ★ 20 ఏళ్ల దాటినవారు ప్రతీరోజు 2,500 కేలరీలు తీసుకోవాలి. ఏ ఆహారం తీసుకున్న ఈ కెలరీలు దాటకుండా చూసుకోవాలి. మిగిలిన రెండు రోజుల్లోకేవలం పావు వంతు అంటే 500 కేలరీలు మాత్రమే తీసుకోవాలి.

★. కార్బోహైడ్రేట్లు తక్కువగా ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. కూరగాయలతోపాటు అన్నానికి బదులు రాగి, జొన్న, చేపలు, చికెన్ తీసుకోవాలి.

★ కాఫీ టీ తీసుకోవచ్చు. తరచూ నీటిని తాగుతూ ఉండాలి. □

# ప్రత్యేకత ఉంటేనే విజయం సాధిస్తాం..



**బెంగళూరుకు చెందిన వీణా అంబరీష బస్సు ప్రమాదంలో కుడి కాలిని కోల్పోయింది. ఆ తరువాత డిప్రెషన్ బారిన పడింది. ఆ చీకటి నుంచి అతి కష్టం మీద బయటపడి అర్ధంతరంగా ఆగిపోయిన చదువును కొనసాగించింది. ఆ తరువాత ఎంబిఎ చేసింది. 'కరీ దోశ' ఫుడ్ స్టాల్ ప్రారంభించి తన కాళ్ల మీద తాను నిలబడుతూ ఎంతో మందికి స్ఫూర్తి ఇస్తోంది వీణా అంబరీష.**

కొన్ని సంవత్సరాల క్రితం..

భరతనాట్యం డ్యాన్సర్ అయిన వీణ తన ఆరంగేట్రం కోసం సన్నాహాలు చేసుకుంటోంది. కాలేజీకి వెళ్లడానికి రోడ్డు దాటుతున్నప్పుడు బస్సు ఢీకొట్టడంతో ప్రమాదానికి గురైకుడికాలు కోల్పోయింది. హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయిన తరువాత వాకింగ్ స్టిక్‌తో నడవడం మొదలుపెట్టింది. చాలా కష్టంగా అనిపించేది. భరతనాట్య కళాకారిణిగా పేరు తెచ్చుకోవాలని ఎన్నో కలలు కన్న వీణ తనకు జరిగిన ప్రమాదాన్ని జీర్ణించుకోలేకపోయింది. కలల రెక్కలు విరిగిన బాధ ఆమె కళ్లలో కన్నీరై కనిపించేది.

నాకు ఇలా జరగిందేమిటి! అని ఒకటికి పదిసార్లు అనుకోవడంవల్ల వీణ పరిస్థితి ఎక్కడి దాకా వెళ్లిందంటే.. ఆత్మ హత్య చేసుకోవడం తప్ప మారోదారి లేదు అని బలంగా అనుకునేంతగా. అయితే వీణ తన నిర్ణయం మార్చుకోవడానికి ఒక దృశ్యం కారణం అయింది. ఆ దృశ్యం తనకు వేకప్-కాల్‌గా పనిచేసింది. ఫిజికల్ డిజేబిలిటీ సర్టిఫికెట్ తీసుకోవడానికి విక్టోరియా హాస్పిటల్‌కు వెళ్లిన వీణ అక్కడ ఒక మహిళను చూసింది. ఆమెకు రెండు కాళ్లు లేవు. ఆమె తన బిడ్డను లాలిస్తూ బువ్వ తినిపిస్తోంది. ఒక క్షణం ఆమె ముఖం వైపు చూసింది వీణ. రవ్వంత బాధ కూడా ఆమె ముఖంలో కనిపించలేదు. జీవనోత్సాహంతో ఆ ముఖం వెలిగిపోతోంది. తాను ఏవైతే పెద్ద సమస్యలు అనుకుంటుందో అవి గాలిలో దూదిపింజల్లా ఎగిరిపోయాయి. ఈ ఒక్క దృశ్యం వీణ ఆలోచనలో పూర్తి మార్పు తీసుకువచ్చింది. 'ఏదో సాధించాలి' అనే ఉత్సాహం మనసులోకి వచ్చింది. ఆగిపోయిన చదువును కొనసాగించింది. మంచి మార్కులతో పరీక్షలు పాసైంది. ఆ తరువాత ఎంబిఎ పూర్తి చేసింది. బ్యాంకులలో సేల్స్ ఆఫీసర్‌గా, ఐటీ పరిశ్రమలో సాఫ్ట్‌వేర్ టెస్టర్‌గా పనిచేసింది. ఒకవైపు గంటల కొద్దీ చేసేత ఉద్యోగం.. మరోవైపు పిల్లల అలనా పాలనా కష్టమనిపించింది. ఒక సౌత్ అమెరికన్ కంపెనీలో పనిచేస్తున్నప్పుడు ఎడతెగకుండా జరిగే మీటింగ్‌లు, పనిభారం వల్ల కాలికి ఇన్‌ఫెక్షన్ వచ్చి హాస్పిటల్‌లో పదిహేను రోజులు ఉండాల్సి వచ్చింది. ఈ సమయంలోనే సొంతంగా ఏదైనా చేయాలని నిర్ణయించుకుంది వీణ. దానికి ఫిట్‌నెస్ ట్రెయినర్ అయిన ఆమె భర్త ప్రోత్సాహం తోడైంది. గత సంవత్సరం బెంగళూరులో 'కరీ దోశ' పేరుతో దోశ



స్టాల్ మొదలు పెట్టినప్పుడు 'ఎంబిఎ చదివి ఇదేమిటీ' అన్నట్లుగా మాట్లాడారు కొద్దిమంది. వారి మాటలేమీ పట్టించుకోలేదు వీణ. ప్రత్యేకత ఉంటేనే ఫుడ్ స్టాల్ అయినా పెద్ద వ్యాపారమైనా విజయం సాధిస్తుంది. మరి 'కరీ దోశ' స్పెషల్ ఏమిటి? కరీదోశే ! తమిళనాడులోని మధురై ప్రాంతంలో 'కరీ దోశగా పిలిచే వేడి వేడి దోశ దానిపై ఆమ్లెట్, మటన్ కీమా చాలా ఫేమస్. కరీ దోశ బెంగళూరులో కూడా హిట్ అయింది. ఈ దోశ కోసం కస్టమర్‌లు పొద్దున్నే లైన్ కడతారు.

స్టాల్ ప్రారంభించడానికి ముందు 'కరీ దోశ' రుచులలో ప్రావీణ్యం సంపాదించడానికి రెండు నెలల పాటు ఇంట్లోనే ఉంది మీణ. వంటగది తన పాఠశాలగా, ప్రయోగశాలగా మారింది. 'కరీ దోశ' స్టాల్ పొద్దున ఏడు నుంచి మధ్యాహ్నం పన్నెండు వరకు అందుబాటులో ఉంటుంది. ఇక మిగిలిన సమయమంతా ఇంట్లోనే పిల్లలతో గడుపుతుంది వీణ.

**చిరునవ్వే సందేశం..** బాధ లేనిది ఎవరికి? బాధ పడుతూ కూర్చోవడం కంటే దాని నుంచి బయట పడడానికి కొత్తబాట వెదకాలి. మనకంటే ఎక్కువ బాధలు పడుతున్న వారు, పెద్ద పెద్ద సమస్యల్లో ఉన్న వారు ఎంతోమంది మన చుట్టుపక్కలే ఉన్నారు. అంత కష్టంలోనూ వారి పెదవి మీద కనిపించే చిరునవ్వు మనకు సందేశాన్ని ఇచ్చి ముందుకు నడిపిస్తుంది. □

# హద్దులు తప్పనిసరి..




**భార్యాభర్తల మధ్య ఎంత ప్రేమైనా ఉండొచ్చు. కానీ కొన్ని హద్దులు మాత్రం తప్పనిసరిగా ఉండాలి. అవే భవిష్యత్తులో మీరు**

★ పెళ్లి నిశ్చయం అవగానే అతనితో ప్రతి చిన్న విషయాన్నీ చర్చించడం మొదలు పెడుతున్నారా? ఈ తీరు సరి కాదు. అప్పటికి అవి సంతోషంగా అనిపించినా తర్వాత అవే సమస్యలుగా మారతాయి. మన ఇష్టాయిష్టాలను పంచుకోవడంలో తప్పులేదు. కానీ మన గతం గురించి పూసగుచ్చినట్లు ప్రతిదీ చెబితే భవిష్యత్తులో వైవాహిక జీవితంలో సమస్యలు తలెత్తవచ్చు.

★. మీ బలహీనతలను అవతలి వారితో విపులంగా పంచుకోవడమూ మంచిది కాదు. భవిషత్తులో అవే వారికి ఆయుధాలుగా మారతాయి.

★ మనమధ్యలో డబ్బు ప్రస్తావన రాకూడదు లాంటి మాటలు పక్కనపెట్టి.. ఆర్థికాంశాల గురించి తప్పనిసరిగా మాట్లాడుకోవాలి. జీతం.. ఖర్చులు వంటివి ముందుగానే ప్రణాళిక వేసుకుంటే మంచిది. ఇద్దరూ ఉద్యోగస్థులైతే ఇంటిపని పంచుకోవడం వంటివి చర్చించు కోవడం తప్పనిసరి. అవతలి వ్యక్తి వీటికి సానుకూలంగానే ఉన్నారా తెలుసుకోండి. లేంటే పెళ్లి తర్వాత చిన్న విషయాలు అనుకున్నవే పెద్దగా మారి ఇబ్బందులు తెచ్చిపెడతాయి. □

# కుంగుబాటుని గుర్తించడం ముఖ్యం..



వెనుకపడుతుంటారు. అలసట, ఇతరత్రా ఆందోళనలు అన్నీ సాధారణమే అని కొట్టిపారేస్తుంటారు. కానీ, దీన్ని నియంత్రించకపోతే మరెన్నో అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు మానసిక నిపుణులు. మరి దీన్నెలా గుర్తించాలో తెలుసా?

♦ ఒక్కోసారి కంటిమీదకు కనుకురాదు. వచ్చినా కలత నిద్రే. మరోసారి ఏడెనిమిది గంటలు నిద్రపోయాక కూడా అలసటగానే అనిపిస్తుంది. ఈ అలసట మనసునే కాదు.. శరీరాన్నీ ప్రభావితం చేస్తుంది. దాంతో ఒళ్లునొప్పులూ, తలనొప్పి వంటివి సహజంగానే ఇబ్బంది పెడతాయి. వీటికి ఒత్తిడీ, కుంగుబాటే కారణం కావొచ్చట. మరి ఇలాంటి లక్షణాలు తరచూ కనిపిస్తుంటే చికిత్స తీసుకోవడానికి వెనుకాడొద్దు!

♦ చిన్నచిన్న విషయాలు గుర్తుండవు. తెలియని దిగులు వెంటాడుతుంది. దేనిమీదా ఏకాగ్రత ఉండదు. అప్పటికప్పుడు భావోద్వేగాల్లో తీవ్ర మార్పులు కనిపిస్తాయి. చిన్న విషయానికే ఏడవడం, తీవ్రమైన కోపం, అపరాధభావం వంటివన్నీ కలగలపి కనిపిస్తుంటాయి.

♦. లైంగిక వాంఛలు తగ్గడం కూడా కుంగుబాటు లక్షణమే. మెదడులోని అనేక విషయాలు అలజడి రేపడమే ఇందుకు కారణం. ఎక్కువ రోజులు భాగస్వామికి దూరంగా ఉండటానికి యత్నిస్తుంటే ఒసారి వైద్యులను సంప్రదించడమే మేలు. □

# వేసవిలో ఫిదా చేసే ఫలూదా !

చిక్కని పాలతో చల్లటి ఐస్‌క్రీమ్ జోడీ.. చలువ చేసే సబ్జా/చియా గింజలు.. తోడుగా సేమ్యా.. తియ్యటి చాక్లెట్, తాజా పండ్లు.. పోషకాల డ్రైఫ్రూట్స్.. ఆకర్షించే టూటీఫ్రూటీలు..చిట్టి చెర్రీలు.. అన్నీ కలసి.. మండే ఎండల్లో నోటికి రుచకరమైన ఫలూదాను అందిస్తున్నాయి. మరెందుకాలస్యం తయారు చేద్దామా మరి.

## చాక్లెట్..

**కావాల్సినవి :** పాలు-నాలుగు కప్పులు, కోకో పొడి, కస్టర్డ్ పొడి, సబ్జా గింజలు, డ్రై ఫ్రైట్స్ తరుగు-రెండు చెంచాల చొప్పున, సేమ్యా-పావు కప్పు, చాక్లెట్ సిరప్ (సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది) అర కప్పు, నచ్చిన ఐస్‌క్రీమ్ రెండు స్కూప్‌లు, పాలు 550 ఎం.ఎల్., చాక్లెట్ ముక్కలు - కొన్ని.

**తయారీ :** పొయ్యి మీద గిన్నె పెట్టి అర లీటరు పాలు పోసి వేడి చేయాలి. పావు కప్పు పాలలో కోకో పొడి, కస్టర్డ్ పొడి వేసి ఉండలు లేకుండా బాగా కలపాలి. నాలుగైదు నిమిషాలు మరిగించాలి. స్టవ్ కట్టేసి చల్లార్చాలి. ఆ తర్వాత గంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. మరో చిన్న గిన్నెలో సబ్జా గింజలు వేసి, నీళ్ల పోసి నానబెట్టాలి. ఆ తర్వాత గంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. మరో చిన్న గిన్నెలో సబ్జా గింజలు వేసి, నీళ్ల పోసి నానబెట్టాలి. వేరొక గిన్నెలో పావు కప్పు సేమ్యా తీసుకోవాలి. దీన్ని ఉడికించి చల్లార్చి పక్కన పెట్టుకోవాలి. కాజూ, పిస్తా, బాదం పలుకులను చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. ఇప్పుడు రెండు గ్లాసులను తీసుకోవాలి. అందులో చాక్లెట్ ఫలుదా కోసం చాక్లెట్ సిరప్‌ను వాడుకోవచ్చు. మొదట చెంచా చొప్పున చాక్లెట్ సిరప్‌ను గ్లాసుల్లో పోయాలి. మరికాస్త సిరప్‌ను గ్లాసు అన్ని వైపులా అతుక్కునేలా పోయాలి. కావాలనుకుంటే మరో చెంచానూ వేసుకోవచ్చు. ఇందులో రెండు చెంచాల చొప్పున సేమ్యా, నానబెట్టిన సబ్జాగింజలు, డ్రై ఫ్రూట్ తరుగు వేయాలి. ఆ తర్వాత తయారుచేసి పెట్టుకుననన పాల మిశ్రమాన్ని పోయాలి. ఆ పైన ఐస్‌క్రీమ్‌ను వేయాలి. నచ్చిన ఐస్‌క్రీమ్ ఫ్లేవర్‌ను వాడుకోవచ్చు. ఐస్‌క్రీమ్ ఎకునకవగా ఇష్టపడేవారు రెండు స్కూప్‌లూ వేసుకోవచ్చు. దీనిపై చాక్లెట్ ముక్కలు, డ్రైఫ్రూట్స్ తరుగుతో గార్నిష్ చేసుకుంటే నోరూరించే చాక్లెట్ ఫలూదా రెడీ.





## పాన్ రబ్డీ ..

**కావల్సినవి :** తమలపాకులు-నాలుగు, జీలకర్ర-చెంచా, యాలకులు-రెడు, గుల్‌ఖండ్-పెద్ద చెంచా, కండెన్స్‌డ్ మిల్క్-70 ఎం.ఎల్. ఆర్గానిక్ ఫుడ్ కలర్-పావు చెంచా, కార్న్‌ఫ్లోర్-పెద్ద చెంచా, టూటీ ఫ్రూటీ, ఫుగర్ కన్‌ఫెట్టి (సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది), కొబ్బరి తురుము-రెండు చెంచాల చొప్పున, చియా గింజలు-చెంచా, పాలు-550 ఎం.ఎల్., సేవ్-పావు కప్పు, గులాబీ రేకలు, కిస్‌మిస్‌న-కొన్ని.

**తయారీ :** గిన్నెలో కార్న్‌ఫ్లోర్ వేసి, 50 ఎం.ఎల్.పాలు పోసి ఉండలు లేకుండా కలిపి పెట్టుకవోఆలి చినన్న గిన్నెలో చియావిత్తనాలు వేసి, నీళ్ల పోసి అరగంట నానబెట్టాలి. ఇంకొక గిన్నెలో తమలపాకులు, జీలకర్ర, యాలకులు, గుల్‌ఖండ్, కండెన్స్‌డ్ మిల్క్, ఫుడ్ కలర్ వేసి మిక్సీ పట్టుకోవాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి పాలు పోసి వేడి చేయాలి. అవి మరుగుతున్నప్పుడు ముందుగా కార్న్‌ఫ్లోర్ ద్రవం. ఆ తర్వాత తమలపాకు మిశ్రమం చేసి బాగా కలపాలి. ఆ తర్వాత పది నిమిషాలు చల్లార్చాలి. ఈ ద్రవాన్ని 40 నిమిషాలు ఫ్రిజ్‌లో పెట్టాలి. ఈ సమయంలోనే చిన్న గిన్నెలో టూటీ ఫ్రూటీ, షుగర్ కన్‌పెట్టి, కొబ్బరి తురుము వేసి కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడొక పాత్రలో కొన్ని నీళ్ల పోసి పొయ్యి మీద పెట్టి మారిగించాలి. ఈ నీళ్లలో సేవ్ వేసి బాగా కలుపుతూ ఉడికించాలి. ఆ తర్వాత ఏడెనిమిది నిమిషాలు చల్లార్చాలి. గాజు గ్లాసులో నానబెట్టుకున్న చియా గింజలు, టూటీఫ్రూటీ మిశ్రమం, ఉడికించిన సేవ్, ఫుడ్ కలర్.. ఇలా ఒకదాని తర్వాత మరొకటి వేసి తమలపాకు మిశ్రమాన్ని పోయాలి. చివరగా ఐస్‌క్రీమ్‌ను వేసుకోవాలి. కిస్‌మిస్, గులాబీ రేకలతో అలంకరించుకోవాలి.

## సేమ్యా కస్టర్డ్..

**కావల్సినవి :** నెయ్యి-అర చెంచా, సేమ్యా-అర కప్పు, చిక్కటి పాలు- నాలుగున్నర కప్పులు, కుంకుమ పువ్వు-పావు చెంచా, చక్కెర-పావుకప్పు, కస్టర్డ్ పౌడర్(వెనిల్లా ఫ్లేవర్)- రెండు పెద్ద చెంచాలు, సబ్జా గింజలు, దానిమ్మ గింజలు, యాపిల్, నట్స్, టూటీఫ్రూట్-రెండు పెద్ద చెంచాల చొప్పున, ద్రాక్ష-అయిదు, చెర్రీ-ఒకటి.




**తయారీ :** పొయ్యి మీద పాన్ పెట్టి నెయ్యి వేయాలి. అది వేడయ్యాక సేమ్యా వేసి చిన్న మంటపై లేత బంగారు రంగులోకి మారే వరకు వేయించి పెట్టుకోవాలి. పెద్ద గిన్నెలో పాటు పోసి, కుంకుమ పువ్వు వేసి గరిటెతో కలుపుతూ ఉండాలి. మరిగే సమయంలో వేయించిన సేమ్యాను జత చేయాలి. కాసేపటి తర్వాత చక్కెర వేసి కరిగించాలి. ఏడెనిమిది నిమిషాలు మరిగించాలి లేదా సేమ్యా మెత్తబడేవరకు ఉడికించాలి. చిన్న గిన్నెలో కస్టర్డ్ పౌడర్ వేసి కప్పు పాలు పోసి ఉండలు లేకుండా కలపాలి. ఇప్పుడీ కస్టర్డ్ ద్రవాన్ని మరిగే పాలలో పోసి బాగా కలపాలి. పాలు బాగా చిక్కబడి క్రీమీగా అయ్యేవరకు కలుపుతూనే ఉండాలి. కస్టర్డ్ సేమ్యాను పెద్ద గిన్నెలోకి మార్చాలి. దీన్ని పూర్తిగా చల్లార్చి రెండు గంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. గిన్నెలో రెండు పెద్ద చెంచాల సబ్జా గింజలు వేసి, నీళ్ల పోసి పావుగంట నానబెట్టాలి లేదా అవి బాగా నానే వరకు చూడాలి.

**సరింగ్ కోసం ...** పొడవాటి గాజు గ్లాసుల్లో నానబెట్టిన సబ్జా గింజలు, ఆ తర్వాత చల్లని వర్మిసెల్లీ కస్టర్డ్‌ను వేసుకోవాలి. పై భాగంలో దానిమ్మ గింజలు, ద్రాక్ష పండ్లు, యాపిల్ ముక్కలను వేసుకోవాలి. వీటిపై నుంచి పావు కప్పు చల్లటి వర్మిసెల్లీ కస్టర్డ్ మరోసారి పోయాలి. చివరగా నట్స్, టూటీఫ్రూటీలు చెర్రీలతో గార్నిష్ చేసుకుంటే సరి.


## పార్సీ

**కావాల్సినవి :** సబ్జా గింజలు చెంచా, నీళ్లు-కప్పు, రోజ్ సిరప్ -పెద్ద చెంచా, పాలు-అర కప్పు, వెనిల్లా ఐస్‌క్రీమ్ స్కూప్.

**తయారీ :** సబ్జా గింజలను నీళ్లలో వేసి అరగంట నానబెట్టాలి. ఇవి పూర్తిగా నీటిని పీల్చుకున్నాక, వీటిలో రోజ్ సిరప్ పోయాలి. అర కప్పు కాచి చల్లార్చిన చిక్కటి పాలను జత చేయిలి. చివరగా ఐస్‌నరకీమ్ వేసుకోవాలి. అంతే సంప్లీ, టేస్టీ పార్సీ ఫలూదా రెడీ. □



# ఆభరణాలు మన్నాలంటే ..



✵ అభరణాలను జాగ్రత్తగా వాడుకుంటే చాలాకాలం వస్తాయి.

నగలను కొనేటప్పుడు వాటి ధరగూర్చి కాక నాణ్యతగూర్చి ఆలోచించడం ముఖ్యం.

✵ అభరణాలకు మురికిపడితే పాలిష్ పెట్టించకూడదు. పాలిష్ పెట్టించకుండా రెండు చెమ్చాల సర్ఫ్‌పౌడర్‌ను అరగ్లాసు నీటిలో కరిగించి ఆ మిశ్రమంలో బంగారు నగలను ఒక రాత్రంతా నాననిచ్చి తెల్లవారాక బ్రష్‌తో శుభ్రపరుచుకోవాలి. ఆ పిదప క్లాత్‌తో తుడిచి పెట్టుకోవాలి. □

అంతర్వాణి

# భయం లేదిక



'నా ఆత్మ మీ మధ్యన ఉన్నది గనుక భయపడకుడి' (హగ్గయి 2:5), 'మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి' (యోహాను 14:27). ఉదయం లేచిన దగ్గరన్నుంచి మనల్ని భయపెట్టేవి, కలవరపరిచేవి అనేకం జరుగుతూనే ఉంటాయి. లేదా ఆలోచనలు మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుంది, మనకు రోగాలొస్తాయేమో, ఆర్థిక పరిస్థితులు ఎప్పుడు మెరుగుపడుతాయి, వెంటాడే కుటుంబ సమస్యలు ఇలా ఒక్కటేమి! అన్నీ కలిపి మనల్ని నెమ్మదిగా ఉండనివ్వవు. ఈ పరిస్థితుల్లో దేవుడు మనకొక మంచి వాగ్దానం ఇస్తున్నాడు, 'భయపడకుడి' అని. మనం భయం లేకుండా జీవించాలంటే ఒక్కటే మార్గం, దేవుడితో పెనవేసుకుని జీవించడం. నిత్యం ప్రార్థన విజ్ఞాపనలతో దేవుడిని వేడుకుంటూ ఉండాలి. ఏ పరిస్థితుల్లోనైనా దేవుడిపై ఆధారపడి జీవించడం అలవర్చుకోవాలి. అనేకులు తమకు ఆస్తిపాస్తులు, బంధువర్గ బలం, కుటుంబసభ్యుల అండ వంటివాటిపై ఆధారపడి, నిర్భయంగా, ధైర్యంగా జీవిస్తుంటారు. అయితే మనకైతే దేవుడే మన బలం, శక్తి. ఆయనే మన సమస్త సమస్యలకు పరిష్కారకర్త. ఆయనే మన జీవితాన్ని నడిపించే నాయకుడు, నావికుడు. దేవుడిపై విశ్వాసంతో జీవించేవారు ధైర్యంగా జీవిస్తారు. అయినా మనం కూడా మనుష్యులమే కాబట్టి, అన్నిసార్లు ఆ ధైర్యం ఉండకపోవచ్చు. మన బలహీనతలను యేరిగిన దేవుడు 'భయపడకుడి' అని మనకు అభయం ఇస్తున్నాడు. కాబట్టి ముందుగా మనం నిత్యం దేవుడితో మన అనుబంధం, అన్యోన్నత ఏవిధంగా ఉందో పరిశీలించుకుంటూ ఉండాలి. పాపపులోకంలో మనం కూడా ఎన్నో తప్పిదాలు, పొరపాట్లను చేస్తుంటాం. అయితే మనస్ఫూర్తిగా దేవుడిని క్షమాపణ వేడుకుని, సరిచేసుకుని, ఆయన రక్తంలో మనల్ని మనం శుద్ధీకరించుకుని, దేవుడి సహవాసంలో ముందుకు సాగిపోవాలి. మనం దేవుడిపై ఆధారపడి జీవిస్తున్నాం అంటే మనమేదో పిరికివారంగా భావించకూడదు. ఆయన సర్వాధికారి, సార్వభౌమాధికారి, సమస్త సృష్టికర్త అయిన దేవాదిదేవుడికి మనల్ని మనం అర్పించుకుని, జీవించడం కంటే ధన్యకరమైనది మరొకటి లేదని గుర్తించాలి. కాబట్టి ధైర్యంగా దేవుడి సన్నిధిలోకి చేరి, మన సమస్యలను, భయాలన్నింటిని ఆయనకు విన్నవించుకుందాం.

-పి.వాణిపుష్ప

# ఐపిఎల్‌లో హై వోల్టేజ్ క్రేజ్

## ఈ జట్ల మధ్య ఉత్కంఠ పోరు



**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) గుర్తింపు తెచ్చుకుంది. ఇవి కేవలం ఆట మాత్రమే కాదు, కాసులు సైతం కురిపిస్తుంది. అందుకే ఈ ఐపీఎల్‌కు ఒక ప్రత్యేక ఉంది. ఈ లీగ్‌లో పాల్గొనేందుకు ప్రతీ క్రికెటర్ కలలు కంటాడు. ఇక ఐపీఎల్ సీజను ప్రారంభమైందంటే చాలు స్టేడియంలో అభిమానులు, ప్రేక్షకుల సందడి మామూలుగా ఉండదు. చప్పట్లు, కేరింతలో మార్మోగుతుంది. అటువంటి ఈ లీగ్‌లో ప్రతీ ఏటా 10 జట్లు ఒకదానిత ఒకటి రెండు సార్లు తలపడతాయి. ఇందులో మొదటి 4 జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. అయితే కొన్ని మ్యాచ్‌లు సరదాగా అనిపించినా, టోర్నీలో మరికొన్ని జట్లు మాత్రం భీకర పోటీని తలపిస్తాయి. అటువంటి వాటిలో ముంబయి ఇండియన్స్-చెన్నై సూపర్ కింగ్స్ జట్లు ఒకటి. ఐపీఎల్‌లో అత్యంత ఎక్కువ ఫ్యాన్స్ బేస్ కలిగిన జట్లుగా ఉన్నాయి. అటు బ్రాండ్‌లో కాని, ఇటు ఆటలో కాని ఈ జట్లకు తిరుగు లేదు. ఇక ఐపీఎల్ హిస్టరీలో రోహిత్, ధోనీ అత్యంత సక్సెస్‌ఫుల్ కెప్టెన్లుగా పేరొందారు.

వీరి మధ్య మ్యాచ్ అంటే ఫ్యాన్స్‌కు పూనకాలే. ఇరు జట్ల కెప్టెన్లు రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ వ్యూహాత్మక గేమ్ ప్లానత్ మ్యాచ్‌ను మరింత ఆసక్తిగా, అత్యంత ఉత్కంఠంగా మారుస్తారు. ఇప్పటి వరకూ ఈ రెండు జట్ల మధ్య జరిగిన అనేక మ్యాచ్‌లు ప్రేక్షకులు, అభిమానులను మునివేళ్లపై నిలబెట్టాయి. బంతికి బంతికి అభిమానుల్లో నరాలు తెగే ఉత్కంఠను రేకెత్తిస్తూ సాగే ముంబాయి-చెన్నై మ్యాచ్‌లకు వ్యూవర్‌షిప్ కూడా ఎక్కువే. ఇంకా కొన్ని సార్లు ఇరు జట్లకు చెందినస్టార్ ప్లేయర్ల మధ్య గొడవులు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి ధోని దెబ్బకు ప్రత్యర్థి జట్టు వణికిపోతుంది. కానీ చెన్నై సూపర్ కింగ్స్‌ను ముంబాయి ఇండియన్స్ ఏకంగా 20 సార్లు చిత్తుగా ఓడించింది. ఐపీఎల్ చరిత్రలో చెన్నైను ఏ జట్టు కూడా ఇన్నిసార్లు ఓడించ లేకపోవడం విశేషం. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ యుద్ధం ఎప్పటికీ తారా స్థాయిలోనే ఉంటుంది.

అలాగే కోల్‌కతా నైట్ రైడర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మధ్య మ్యాచ్‌కు మంచి క్రేజ్ ఉంటుంది. ఈ రెండు జట్లు తలపడుతున్నాయంటేనే స్టేడియంలో వాతావరణం హీటెక్కుతుంది. గతంలో గంభీర్ కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహించిన సమయంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో మ్యాచ్ పవర్ ఫ్యాక్ట్‌గా ఉండేది. స్టార్ ప్లేయర్లు గంభీర్-విరాట్ మధ్య మైదానంలో కూడా పలుమార్లు వివాదం జరిగింది. దీంతో ఈ రెండు జట్లు ఎప్పుడు తలపడ్డా, ఫ్యాన్స్ దీన్ని హై వోల్టేజ్ మ్యాచ్‌లాగానే భావిస్తారు. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుని ఐపీఎల్ చరిత్రలోనే అతి తక్కువ స్కోర్ (49)కే ఆల్ ఔట్ చేసిన ఘనత కూడా కోల్‌కత్తా నైట్ రైడర్స్‌దే. ఇక గంభీర్ మళ్లీ రాయల్ ఛాలెంజర్స్‌తో చేరడం వల్ల ఈసారి కూడా రాయల్ ఛాలెంజర్స్‌తో మ్యాచ్ ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్‌ను ఇస్తుంది.



## ఐపిఎల్‌లో చెత్త రికార్డు చేసిన టాప్ 10 ఆటగాళ్లు

### రెండో స్థానంలో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీ 17వ సీజన్ మరో ఐదు రోజుల్లో ప్రారంభం కాబోతున్న దృష్ట్యా అందరి దృష్టి వీటిపైనే పడింది. టీ 20లో సూపర్ షాట్లు, భారీ స్కోర్లు, సిక్స్‌లు, ఫ్లోర్లు మాత్రమే కాదు వద్దనుకునే రికార్డులు కూడా ఉంటాయి. అందులో ఒకటి డకౌట్. క్రికెట్‌లో డకౌట్ అవ్వడం ఏ ప్లేయర్‌కు ఇష్టం ఉండదు. కానీ కొంత మంది ఆటగాళ్లు మాత్రం సున్నాతో పెవిలియన్ చేరుకుంటారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లో అత్యధిక గోల్డెన్ డక్‌లు చేసి చెత్త రికార్డు చేసిన టాప్ 10 ఆటగాళ్లను గూర్చి తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. ఇక ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ రోహిత్ శర్మ పేరు మీద ఓ పేలవ రికార్డు కూడా ఉంది. ఐపీఎల్‌లో అత్యధిక గోల్డెన్ డక్‌లు చేసిన ఆటగాళ్లలో దినేశ్ కార్తిక్ మొదటి స్థానంలో ఉంటే హిట్ మ్యాన్ రోహిత్ శర్మ రెండో స్థానంలో ఉన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు చందిన దినేశ్ కార్తిక్ 242 మ్యాచ్‌ల్లో 17 సార్లు డకౌట్ అయ్యాడు. కొన్ని సీజన్లలో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఇక ముంబాయి ఇండియన్స్ మాజీ కెప్టెన్ హిట్ మ్యాన్ ఐపీఎల్‌లో 243 మ్యాచ్‌లు ఆడి 16 సార్లు డకౌట్ అయ్యాడు. ముంబాయి ఇండియన్స్ సారథిగా 5 సార్లు టైటిల్ గెలిచిన రికార్డ్ రోహిత్ శర్మ సొంతం. అలాగే ఐపీఎల్‌లో అత్యధిక సార్లు సున్నాలో ఔట్ అయిన రికార్డు వెస్టిండీస్‌కు చెందిన సునీల్ నరైన్ పేరిట ఉంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ అతడు 162 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 15 సార్లు సున్నాలో ఔట్ అయ్యాడు. మన్‌దీప్ సింగ్ విషయానికి వస్తే ఐపీఎల్‌లో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఆటగాడిగా రికార్డుకెక్కాడు. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ 111 మ్యాచుల్లో 15 సార్లు సున్నాకి ఔట్ అయ్యాడు. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ రషీద్ ఖాన్ 109 ఇన్నింగ్స్‌లో 14 సార్లు డకౌట్ అయ్యాడు. 2023లో హ్యాట్రిక్ సాధించిన తొలి బౌలర్‌గా నిలిచాడు. అంబటి రాయుడు ఐపీఎల్‌లో 204 మ్యాచులు ఆడగా, అందులో 14 సార్లు సున్నాలో ఔట్ అయ్యాడు. అతడు ఈ మెగాలీగ్‌లో 14 హాఫ్ వెంచరీలు చేయగా, సెంచరీ కూడా సాధించాడు. స్పిన్ పీయూష్ చావ్లా 181 మ్యాచుల్లో ఆడగా, వీటిలో 14 సార్లు సున్నాతో పెవిలియన్ చేరాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఆల్ రౌండర్‌గ్లెన్ మాక్స్‌వెల్ 124 మ్యాచ్‌ల్లో 14 సార్లు డకౌట్ అయ్యాడు. మనీష్ పాండే ఐపీఎల్‌లో 170 మ్యాచ్‌లు ఆడితే 14 సార్లు సున్నాతో పెవిలియన్ చేరుకున్నాడు. హర్భజన్ సింగ్ 2008 నుండి 2021 వరకూ ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబాయి ఇండియన్స్ తరపున ఆడాడు. ఐపీఎల్లఓ 163 మ్యాచ్‌లు ఆడి 13 సార్లు సున్నాలోనే ఔట్ అయ్యాడు.

## టి 20 వరల్డ్ కప్ నుండి స్టాప్ క్లాక్ కొత్త రూల్

### సమయం ఆదా కోసమేనన్న ఐసిసి




**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** అంతర్జాతీయ క్రికెట్‌లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కొత్త రూల్‌ను తీసుకొచ్చింది. గత ఏడాది డిసెంబరు నెలలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన స్టాప్ క్లాక్ రూల్‌ను తప్పనిసరి చేస్తూ ఐసీసీ బోర్డు వార్షిక సమావేశం నిర్ణయం తీసుకుని, దాన్ని ఆమోదించింది. వన్డే, టీ 20 ఫార్మాట్లలో స్టాప్ క్లాక్ రూల్‌ను అమలు చేయనున్నట్లు ఐసీసీ తెలిపింది. జూన్‌లో ప్రారంభమయ్యే టీ 20 వరల్డ్ కప్ నుండి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని వెల్లడించింది. పరిమిత ఓవర్లలో మ్యాచ్ సమయాన్ని ఆదా చేయడానికి ఐసీసీ స్టాప్ క్లాక్ రూల్‌ను తీసుకొచ్చింది. ఈ నిబంధన ప్రకారం బౌలింగ్ జట్టు ఓవర్ పూర్తయిన తర్వాత 60 సెకన్ల లోపు తర్వాతి ఓవర్ వేయడం ప్రారంభించాల్సి ఉంటుంది. ఓవర్ పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ క్లాక్‌లో 60 నుండి సున్నా వరకూ కౌంట్ డౌన్ మొదలవుతుంది. ఆ లోపు బౌలింగ్ జట్టు ఓవర్ ప్రారంభించాల్సి ఉంది. ఒక వేళ బంతి వేయలేకపోతే రెండు సార్లు అంపైర్ వార్నింగ్ ఇస్తాడు. మూడోసారి కూడా బౌలింగ్ జట్టు ఈ నిబందనను ఉల్లంఘిస్తే ఐదు పరుగుల పెనాల్టీ విధిస్తారు. మ్యాచ్‌లను సకాలంలో ముగించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కొత్త నిబంధనను తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. వన్డేలలోన ఈ రూల్‌తో 20 నిముషాల సమయం ఆదా అవుతుందని పేర్కొంది. అలాగే టీ 20 వరల్డ్ కప్-2024లో సెమీ ఫైనల్స్, ఫైనల్‌కు రిజర్వ్ డేలను ప్రకటించింది. ఫలితాన్ని నిర్ణయించడానికి గ్రూప్ దశ మ్యాచ్‌లోలన రెండో ఇన్నింగ్స్‌లో ఐదు ఓవర్లు, సూపర్-8 మ్యాచ్‌ల్లో రెండో ఇన్నింగ్స్‌లో 10 ఓవర్లు వేయాల్సి ఉంటుందని తెలియచేసింది. అలాగే టీ 20 వరల్డ్ కప్-2026 క్వాలిఫికేషన్ ప్రాసెస్‌లకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ పొట్టి ప్రపంచ కప్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లలో 2024 టీ 20 వరల్డ్ కప్‌లోని టాప్ 8 జట్లు, ఐసీసీ ర్యాంకల ఆధారంగా నాలుగు జట్లు ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. మిగిలిన జట్లను రీజినల్ క్వాలిఫైయర్ మ్యాచ్‌ల ద్వారా ఎంపిక చేస్తారు.

## ఎన్నికల నేపథ్యంలో దుబాయ్‌లో ఐపిఎల్ టోర్నీ?

### నేడో రేపో స్పష్టత ఇవ్వనున్న బిసిసిఐ




**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీ ప్లేస్ మారనుందా అనేది ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. సాధారణ ఎన్నికల నేపథ్యంలో టోర్నీ నిర్వహణ విషయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్-2024 రెండో విడత మ్యాచ్‌లను దుబాయ్‌కు తరలించేందుకు ఆలోచన చేస్తోంది. అయితే 22 మ్యాచ్‌లతో తొలి విడత ఐపీఎల్ షెడ్యూల్‌ను ఇప్పటికే బిసిసిఐ ప్రకటించింది. ఈ క్రమంలో ఈ నెల 22న చెన్నై- బెంగుళూరు మ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజను ప్రారంభం కానుంది. అయితే సార్వత్రిక ఎన్నికల తేదీలు వెలువడిన తర్వాత మిగిలిన మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని బోర్డు ఇది వరకే తెలిపింది. ఈ మ్యాచ్‌లను కూడా భారత్‌లోనే నిర్వహించాలని తొలుత భావించినప్పటికీ, ఎన్నికల వేళ భద్రతా కారణాల దృష్ట్యా టోర్నీని దుబాయ్‌కి మార్పు చేయాలని భావిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం శనివారం సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో ఐపీఎల్ మ్యాచ్‌ల వేదికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనని క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. దీనిపై భారత్ క్రిక్రెట్ కంట్రోల్ బోర్డు నేడో రేపో స్పష్టత ఇవ్వనుంది.

# వాణిజ్యం

## ఆరు నెలల్లో 1700% రాబడి..

**ముంబై, మార్చి 16:** స్మాల్‌క్యాప్ స్టాక్స్‌లో భారీ పెరుగుదల కనిపిస్తుంది. ఈ క్రమంలోగత ఆరు నెలల్లో పెట్టుబడిదారులను ఆశ్చర్యపరుస్తూ 1700 శాతం వరకు లాభాలను అందించాయి. అవి డైమండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర గత ఆరు నెలల్లో 1700 శాతం పెరిగింది. సెప్టెంబర్ 18, 2023న ఈ షేర్ విలువ కేవలం రూ.23.30. అది ఇప్పుడు రూ.420.40గా మారింది. గత నెల్లో ఈ స్టాక్ ఇన్వెస్టర్లకు 45శాతం రాబడిని ఇచ్చింది. టైస్ ఆగ్రో షేర్లలో గత ఆరు నెలల్లో డబ్బు ఇన్వెస్ట్ చేసిన వారికి ఈ మల్టీబ్యాగర్ షేర్ 1000శాతం రాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.34 ఉండగా, ప్రస్తుతం రూ.408.40కి పెరిగింది. గతనెల రోజుల్లో ఈ షేరు ధర 46శాతం పెరిగింది. డాల్ఫిన్ ఆఫ్‌షోర్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కూడా గత ఆరు నెలల్లో పెట్టుబడిదారులకు భారీ లాభాలను అందించాయి. ఈ కాలంలో ఈ మల్టీబ్యాగర్ షేర్ ధర 1100 శాతం పెరిగింది. క్యుపిడ్ లిమిటెడ్ షేర్ రూ.2442 వద్ద ట్రేడవుతోంది. ఆరునెలల క్రితం ఈ షేరు ధర రూ.427 కాగా, తాజా సమాచారం ప్రకారం ఈ షేరు ఆరు నెలల్లో 471 శాతం రాబడిని, గత నెలో 26శాతం లాభాన్ని ఇచ్చింది. న్యూటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర గత ఆరు నెలల్లో ఇన్వెస్టర్ల డబ్బును రెట్టింపు చేసింది. ఈ కాలంలో ఈ మల్టీబ్యాగర్ షేర్ 277 శాతం రాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేర్ ధర దాదాపు రూ.12 ఉండగా, ఇప్పుడు రూ.45గా ఉంది. ఆల్గో క్వాంట్ ఫిన్‌టెక్ లిమిటెడ్ షేర్లు కూడా గత ఆరునెలల్లో పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపు చేశాయి. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.657.



ఇప్పుడు ఈ మల్టీ బ్యాగర్ షేర్ ధర రూ.1500అయింది. 2024 సంవత్సరంలో ఇప్పటి వరకు ఈ స్టాక్ 35 శాతం పెరిగింది. ఐఎల్‌అండ్ ఎఫ్‌ఎస్ అండ్ కన్సల్టెంట్ కంపెనీ లిమిటెడ్ పెట్టుబడిదారులకు 150శాతంరాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.15.70 కాగా ఇప్పుడు ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు రూ.39.40 వద్ద ట్రేడవుతోంది. ఈస్టాక్ కేవలం 2024 సంవత్సరంలో 25శాతం పెరిగింది.

## బ్యాంకులపై ఫిర్యాదుల వెల్లువ

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలో బ్యాంకింగ్ సేవలపై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారతీయ రిజర్వ్‌బ్యాంకు తాజా గణాంకాల ప్రకారం గత రెండు ఆర్థిక సంవత్సరాల కంటే ఫిర్యాలుదు గణనీయంగా పెరిగాయి. గతేడాది ఆర్‌బిఐ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ స్కీమ్‌కింద వచ్చిన ఫిర్యాదులు 68.2 శాతం పెరిగాయి. సంఖ్యాపరంగా 7,03,000కి ఫిర్యాదలు చేరాయి. అంతకుముందు 2020-21లో ఫిర్యాదులు 15.7శాతం పెరగ్గా, 2021-22లో 9.4శాతం పెరుగుదల నమోదైంది. కానీ ఈ సారి ఫిర్యాదులు భారీగా పెరిగాయి. వినియోగదారులకు బ్యాంకింగ్ సమస్యల గురించి తెలిసేందుకు ఆర్‌బిఐ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, అందుకు అవసరమైన ప్రక్రియను మరింత సులభతరం చేయడం వల్లనే ఫిర్యాదులు అత్యధికంగా పెరిగాయి. గతంలోకంటే ఇప్పుడు బ్యాంకింగ్ సమస్యలను, ఫిర్యాదులను ఆర్‌బిఐ అంబుడ్స్‌మన్‌కు సులభంగాచేర్చవచ్చు. మొబైల్/ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్‌కు సంబంధించి మొత్తం బ్యాంకులు, నాన్-బ్యాంక్ పేమెంట్స్ సిస్టమ్‌లపై వచ్చిన ఫిర్యాదుల సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. ఇదే సమయంలో ఎన్‌బిఎఫ్‌సిలపై నిబంధనలకు సంబంధించిన ఫిర్యాదులు మొత్తం జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో గణనీయమైన భాగం అంటే 57.48 శాతం పరస్పర సహకారం, రాజీ, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించబడ్డాయి. మిగిలిన ఫిర్యాదులు రిజెక్ట్ చేయడం, ఉపసంహరణ, పరిష్కరించబడ్డాయి. ఛండీగఢ్, ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో అంబుడ్స్‌మన్ ఫిర్యాదులు అధికంగావచ్చాయి. మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో చాలా తక్కువ ఫిర్యాదులు నమోదయ్యాయి. అంబుడ్స్‌మన్ స్కీమ్ చొరవ కారణంగా పట్టణ, సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో 83.78 శాతం బ్యాంకులపైనే ఉన్నాయి. సాధారణ ఫిర్యాదుల్లో మోసపూరిత డిజిటల్ లావాదేవీలు, లావాదేవీలు తిరిగి పొందడంలో ఆలస్యం, రుణాల నిబంధనలకు సంబంధించి స్పష్టమైన కమ్యూనికేషన్ లేకపోవడం, పెన్షన్ రిజల్యూషన్ సమస్యలు, మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలు, నకిలీ ఉత్పత్తుల అమ్మకాలు వంటివి ఉన్నాయి. అలాగే క్రెడిట్ సమాచారాన్ని అందించడంలో ఆలస్యం, రికవరీ ఏజెంట్లు నియంత్రణ మార్గదర్శకాలను పాటించకపోవడం వంటి ఫిర్యాదులు ఉన్నాయి.



## ఎలక్ట్రిక్ వాహనాలకు ఫేమ్-2

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆధునిక కాలానికి అనుగుణంగా అనేక ఫీచర్లు, ప్రత్యేకతలతో వీటిని వివిధ కంపెనీలు ప్రతిష్టాత్మకంగా తయారు చేస్తున్నాయి. వివిధ పథకాలు ప్రవేశపెట్టి కొనుగోలుదారులకు ప్రోత్సాహం అందుచేస్తుంది. ఆ పథకాలకు రూ.కోట్లలో నిధులు కేటాయించి, వాటిని సబ్సిడీలుగా ఇస్తుంది. దానిలో భాగంగానే ప్రస్తుతం ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024ను ప్రారంభించింది. దీని ద్వారా సుమారు రూ.500 కోట్లను ఖర్చు చేయనుంది. అయితే ఈ పథకం ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి వచ్చి, దాదాపు నాలుగు నెలల పాటు కొనసాగుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, తద్వారా వినియోగాన్ని పెంచడానికి రూపొందించిన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్‌ల్లో అనేక రకాల సబ్సిడీలు ప్రకటించారు. దాని ప్రకారం, పథకం అమల్లోకి వచ్చిన నాటి నుంచి నాలుగు నెలల్లో 3,33,387 ద్విచక్ర వాహనాలకు రూ.10 వేలు చొప్పున సబ్సిడీ ఇస్తారు. ఇలా రూ.33,339 కోట్లు ఖర్చు చేయనున్నారు. అలాగే ఎలక్ట్రిక్ త్రీ వీలర్లకు సంబంధించి ఒక్కో వాహనానికి రూ.25వేల సబ్సిడీ ఉంటుంది. ఇలా 13,590 ఇ-రిక్షాల కోసం రూ.33,97 కోట్లు కేటాయించారు. అలాగే పెద్ద త్రిచక్ర వాహనాలు అంటే ఎలక్ట్రిక్ ఆటోలకు ప్రోత్సాహకంగా గరిష్టంగా రూ.50వేల అందచేస్తారు. దీనికి రూ.126.19 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. 2024 ఏప్రిల్ నుంచి నాలుగు నెలల పాటు సబ్సిడీగా రూ.500 కోట్లు ఖర్చు చేయాలని ప్రణాళిక రూపొందించారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గతం నుంచి అనేక పథకాలను అమలు చేస్తోంది. దానిలో భాగంగా ప్రవేశపెట్టిన ఫాస్టర్ అడాప్షన్ అండ్ మానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ స్కీమ్ సెకండ్ ఫేజ్ (ఫేమ్-2) ఈ నెల చివరి వరకూ అమల్లో ఉంటుంది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీలు అందించింది. దాని గడువు ముగియనుండడంతో కొత్త పథకానికి రూపకల్పన చేసింది. ఫేమ్-2 పథకం పూర్తవగానే, కొత్త ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024 ప్రారంభమవుతుంది. భారత్‌లోఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచడానికి ప్రభుత్వం మొదటగా 2015లో ఫేమ్-1 పథకాన్ని అమలు చేసింది. ఆ పథకం రెండో దశను 2019 నుంచి మూడేళ్లపాటు అమల్లోకి వచ్చింది.



## క్రెడిట్ కార్డుల జారీ నిలిపివేయాలి: ఆర్‌బిఐ

**ముంబై, మార్చి 16:** భారతీయ రిజర్వ్‌బ్యాంకు మరోసారి బ్యాంకులపై విరుచుకు పడింది. దేశంలోని రెండు ప్రముఖ బ్యాంకులకు షాక్ ఇచ్చింది. వారి బిజినెస్‌లో చెప్పుకోదగిన స్థానం ఆక్రమించిన ఓ సెగ్మెంట్‌పై నిషేధం విధించింది. దీంతో లోపాలను సరి చేసుకునే పనిలో ప్రస్తుతం రెండు బ్యాంకులు నిమగ్నం అయ్యాయి. త్వరలోనే తమ సేవలను తిరిగి ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. ఫెడరల్ బ్యాంకు సహా సౌత్‌ఇండియన్ బ్యాంకుకు ఆర్‌బిఐ కీలక ఆదేశాలు జారీచేసింది. వాటిప్రకారం కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డులజారీని తాము నిలిపివేస్తున్నట్లు ఆయా బ్యాంకులు ప్రకటించాయి. క్రెడిట్, డెబిట్ కార్డుల ప్రవర్తన నియమావళిలో ఆర్‌బిఐ చేసిన మార్పులకు అనుగుణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వన్ కార్డ్ స్కాపియా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఫెడరల్ బ్యాంకు కో బ్రాండెడ్ కార్డులు రిలీజ్ చేస్తోంది. తద్వారా కొత్త తరం వినియోగదారులను టార్గెట్ చేసింది. అయితే తాజాగా నియంత్రణ సంస్థ ఉత్తర్వులతో తాత్కాలికంగా వాటిని నిలిపివేశామని పేర్కొంది. లోపాలను సరిదిద్దుకొని తిరిగి కొత్త కస్టమర్లను ఆన్ బోర్డ్ చేస్తామని ప్రకటించింది. గత యేడాది చివరి నాటికి క్రెడిట్ కార్డ్స్ గ్రాస్ అడ్వాన్సులు 2,778 కోట్లకు చేరుకోగా, వాటిలో పావు వంతు కోబ్రాండెడ్ క్రెడిట్‌కార్డుల నుంచి వచ్చినదే కావడం విశేషం. 'ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కొత్త వినియోగదారుల ఆన్‌బోర్డింగ్ నిలిపివేశాం. రెగ్యులేటరీ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ త్వరలోనే కొత్త కార్డుల జారీని తిరిగి ప్రారంభిస్తాం' అని సౌత్ ఇండియన్ బ్యాంకు ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే ఉన్న వినియోగదారులకు మాత్రం తమ సేవలను కొనసాగిస్తామని రెండు బ్యాంకులూ స్పష్టం చేశాయి.





## ఏఐ ఇండస్ట్రీకి నిపుణుల కొరత..

**ముంబై, మార్చి 16:** ఓపెన్ ఏఐ రూపొందించిన చాట్‌జిపిటి అందుబాటులోకి రావడంతో ఈ టెక్నాలజీ హాట్‌టాపిక్‌గా మారింది. భవిష్యత్తులో మానవ ప్రమేయం లేకుండా ఉద్యోగాలను ఇది భర్తీ చేస్తుందని పలువురు నిపుణులు ఇప్పటికీ హెచ్చరిస్తున్నారు. తద్వారా కంపెనీలకు ఖర్చులు తగ్గుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏఐ టెక్నాలజీపై అనుభవం ఉన్న నిపుణులను నియమించుకోవడం చాలా కష్టం అంటూ 'పెర్‌ప్లెక్సిటీ' అనే ఏఐ స్టార్టప్ సిఇఒ చెప్పుకొచ్చారు. తనకు ఎదురైన ఏ చేదు సంఘటనను గుర్తు చేసుకున్నారు. తాను మెటాలో పనిచేస్తున్న ఓ సీనియర్ రీసెర్చర్‌ని నియమించుకోవాలని ప్రయత్నించినట్లు చెప్పారు. అయితే ఆ వ్యక్తి ఇచ్చిన సమాధానికి తనకు మైండ్ బ్లాక్ అయిందన్నాడు. ఎందుకంటే మీ దగ్గర 10వేల హెచ్100 జిపియు ప్రాసెసర్లు ఉన్నప్పుడు నాకు చెప్పండి, అప్పుడు ఆలోచిస్తాను అని చెప్పినట్లు పేర్కొన్నారు. దీంతో ఆ టెక్నాలజీకి సంబంధించిన నిపుణులను వెతికి పెట్టుకోవడం ఇప్పుడు పెద్ద సవాలుగా మారినట్లు పేర్కొన్నారు. మెటా, గూగుల్ దగ్గర సంస్థలు తమ మోడళ్లకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ఈ ప్రాసెసర్లను వినియోగిస్తుంటాయి. వీటిధరలు అందుబాటులో ఉండవు. బిలియన్ల కొద్దీ ఖర్చు చేసినా వీటిని ఆర్డర చేసిన తర్వాత సప్లై చేసేందుకు ఎన్వీడియాకు 5 నుంచి 10యేళ్ల సమయం పడుతుంది. పరిమితి నిధులు కలిగే స్టార్టప్స్‌ను నిపుణుల కొరత వేధిస్తోందని ఆయన పేర్కొన్నారు. దీంతో చాట్‌జిపిటి-4 సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. తమ క్యూఅండ్ఎ ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలిగే శక్తినిచ్చే భాష నమూనాను రూపొందించగలిగిన వ్యక్తులను ఎన్నుకోవడం అత్యంత కష్టంతో కూడుకున్న పని. ఏదో ఒక విధంగా ప్రాసెసర్లను పొందగలిగినప్పటికీ, ఏఐ వేగవంతమైన వృద్ధి కారణంగా అవి కాస్త వెనకబడిపోతాయి అని అభిప్రాయపడ్డారు.

## 170% పెరిగిన లగ్జరీ ప్రాపర్టీ లీజింగ్

**ముంబై, మార్చి 16:** భారత్‌లో లగ్జరీ బ్రాండ్ల కంపెనీలు పెద్దఎత్తున ప్రాపర్టీలను లీజుకు తీసుకుంటున్నాయి. గత కొన్నేళ్ల నుంచి దేశీయంగా బ్రాండ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు కారణమని ఓ నివేదిక తెలిపింది. స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ సిబిఆర్ఇ సౌత్ ఏసియా, పిహెచ్‌డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (పిహెచ్‌డిసిసిఐ) సంయుక్తంగా బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, గతేడాది లగ్జరీ కంపెనీలు లీజుకు తీసుకున్న స్థిరాస్తి 6 లక్షల చదరపు అడుగులుగా నమోదైంది. ఇది 2022లో ఉన్న దానికంటే 170 శాతం అధికం కావడం విశేషం. మధ్యతరగతి, ఉన్నత తరగతి కారణంగా దేశంలో ప్రీమియం, లగ్జరీ వస్తువులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. వినియోగదారుల ఇష్టాలకు అనుగుణంగా బ్రాండ్ల కంపెనీలు సైతం వారికి అనుగుణంగా రిటైల్ స్టోర్లను విస్తరిస్తున్నాయి. దీనివల్ల భారత్ క్రమంగా గ్లోబల్ లగ్జరీ బ్రాండ్లకు కీలకమైన కేంద్రంగా మారుతోందని నివేదికతెలిపింది. లగ్జరీ బ్రాండ్ల కంపెనీలు ఎక్కువగా హైస్ట్రీట్ స్టోర్లకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నాయి. వీటి వాటా మొత్తం లీజులో 45శాతం ఉన్నాయి. ఇది 2022 కంటే రెట్టింపు. ఆ తర్వాత మాల్స్‌ను కంపెనీలు లీజుకు తీసుకుంటున్నాయి. ఇది 2022 కంటే 300శాతం పెరిగాయి. మొత్తంలగ్జరీ లీజింగ్‌లో మాల్స్ 40శాతం వాటా కలిగి ఉన్నాయి. మిగిలిన 15శాతం వాటాను సొంత స్టోర్ల విస్తరణ జరుగుతోందని నివేదిక పేర్కొంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.